

epaper.prajakalam.in
www.prajakalam.in

ప్రజా కలం

PRGI No: APTEL/26/A6182

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

ఆదివారం | 02-08- 2026 | సంపుటి: 01, సంచిక: 08, గుంటూరు. పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

ఉత్తరాంధ్ర కొత్త చరిత్రకు నాంది

-కష్టాల్లో రాష్ట్రానికి ఆక్సిజన్ ఇచ్చిన వ్యక్తి.. మోదీ

విజయనగరం జూలై 26 (ప్రజా కలం ప్రతినిధి)

ఉత్తరాంధ్రలో కొత్త చరిత్రకు నాంది పలికిందని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. భూములిచ్చిన రైతులకు చంద్రబాబు పాదాభివందనం చేశారు. ఉత్తరాంధ్రకు గూగుల్, స్టీల్ కంపెనీతో పాటు చాలా సంస్థలు వచ్చాయని తెలిపారు. రెండేళ్ల క్రితం విధ్వంసమైన రాష్ట్రాన్ని చూశామని తెలిపారు. అనేక ఆటంకాలు అధిగమించి విమానాశ్రయం నిర్మించుకున్నామన్నారు. అల్లూరి పేరు తలచుకుంటేనే గుండె ఉప్పొంగుతుందని చంద్రబాబు పేర్కొన్నారు.

ఉత్తరాంధ్రకు చెందిన వ్యక్తే ఈ విమానాశ్రయాన్ని నిర్మించారని చెప్పారు. విమానాశ్రయ నిర్మాణానికి అశోక్ గజపతిరాజు , రామ్మోహన్ నాయుడు ఎంతో కష్టపడ్డారని తెలిపారు. కష్టాల్లో ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ ఇచ్చిన వ్యక్తి.. మోదీ అన్నారు. పోలవరం, రైల్వేజోన్ , విశాఖ ఉక్కును మోదీ కాపాడానని కొనియాడారు. రాజధానికి అమరావతికి నిధులు ఇచ్చి అండగా నిలబడ్డారని తెలిపారు. 2028కి అమరావతి మొదటి దశ పనులన్నీ పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు వచ్చాయని చెప్పారు. ఎర్రబస్సు రాదన్నారు.. ఎయిర్ బస్సు వచ్చిందని తెలిపారు.

అవహేళన చేసిన వాల్లు అడ్రస్ లేకుండా పోయారు

అవహేళన చేసిన వాల్లు అడ్రస్ లేకుండా పోయారని స్పష్టం చేశారు. ఈ విమానాశ్రయంలో అడుగడుగునా తెలుగు సంస్కృతి కనిపిస్తోందన్నారు. బీచ్ కారిడార్.. ప్రకృతి అందాలతో అలరిస్తోందని సీఎం తెలిపారు. ఈ విమానాశ్రయంతో ఉత్తరాంధ్ర దశ, దిశ మారతాయని వ్యాఖ్యానించారు. ఈ విమానాశ్రయానికి కొబ్బరికాయ కొట్టిందీ మేమే.. గుమ్మడికాయ కట్టిందీ మేమే అన్నారు. ఉత్తరాంధ్రలో అన్ని రకాల వనరులు ఉన్నాయన్న చంద్రబాబు ఉత్తరాంధ్ర నుంచి వలసలు తగ్గుతాయని సూచించారు. ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికే వలస వచ్చేలా చేస్తామని హామీ ఇచ్చారు. ప్రధాని సహకారంతో ఉత్తరాంధ్రలో 189 ప్రాజెక్టులకు పెట్టుబడులు

రాబోతున్నాయని చెప్పారు. రూ. 2,784 కోట్లతో 8 ప్రధాన సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తామన్నారు. ఈ నెల 14న గోదావరి నీటిని అనకాపల్లికి తీసుకొచ్చామని ప్రకటించారు. కీలక సమయంలో అండగా నిలబడాలని చంద్రబాబు కేంద్రాన్ని కోరారు.

మోదీ లాంటి నేతను నా రాజకీయ జీవితంలో చూడలేదు

ప్రధాని మోదీ . 12 ఏళ్లుగా దేశాన్ని సమర్థంగా నడిపిస్తున్నారని కొనియాడారు. ఈ దేశాన్ని డిజిటల్ ఇండియాగా మార్చిన ఘనత మోదీకి దక్కుతుందన్నారు. పరిపాలనలో అవినీతి ఆరోపణలు లేకుండా ముందుకెళ్తున్నారని చంద్రబాబు సూచించారు. రోడ్లు,రైల్వేలు, విమానాశ్రయాలు నిర్మిస్తున్నారని తెలిపారు. సౌరశక్తి, గ్రీన్ హైడ్రోజన్ ద్వారా కాలుష్యం తగ్గిస్తున్నారని చెప్పారు. దేశంలో తీవ్రవాదం, నక్సలిజం లేకుండా అరికట్టారని కొనియాడారు. మోదీ లాంటి నేతను నా రాజకీయ జీవితంలో చూడలేదని ఏపీ సీఎం తెలిపారు. ప్రతి విషయంలో నేషన్ ఫస్ట్.. అనే ప్రధానిని తొలి తొలిసారి చూస్తున్నా అన్నారు. భారత్.. 2047 లోగా ప్రపంచంలోనే నెంబర్ వన్ గా మారుతోందని చంద్రబాబు స్పష్టంచేశారు. మోదీ సారథ్యంలో అభివృద్ధి దిశగా దూసుకెళ్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. మోదీ వల్ల మనకు ప్రపంచవ్యాప్తంగా గౌరవం వచ్చిందన్నారు.

స్వర్ణాంధ్ర విజన్‌కు శుభదినం

- డబుల్ స్పీడ్ తో ఏపీ అభివృద్ధి
- వికసిత్ భారత్ కు గ్రోత్ ఇంజిగ్ గా ఆంధ్రప్రదేశ్
- దేశంలో బ్లూ ఎకానమీని అభివృద్ధి చేస్తున్నాం

విజయనగరం జూలై 26 (ప్రజా కలం ప్రతినిధి)

స్వర్ణాంధ్రప్రదేశ్‌కు ఇదొక శుభదినమని ప్రధాని మోదీ అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవంలో అన్నారు. అందరికీ నమస్కారం అంటూ ప్రధాని తెలుగులో ప్రసంగం ప్రారంభించారు. ఏపీ అభివృద్ధిలో కీలకమైన రోజు అన్నారు. పవిత్రమైన ఉత్తరాంధ్రకు వచ్చే అదృష్టం తనకు దక్కిందని మోదీ ఆనందం వ్యక్తం చేశారు. సింహాచలం అప్పన్నకు, పైడతల్లి అమ్మవారికి మోదీ ప్రణామాలు చేశారు. రూ. 18 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టామన్నారు. ఈ ప్రాజెక్టులు ఏపీని శరవేగంగా, అభివృద్ధి దిశగా తీసుకెళ్తాయని సూచించారు. గిరిజన సంప్రదాయ నృత్యం థింసాను చూసి మధురానుభూతికి లోనయ్యా అన్నారు. గిరిజన మహిళల థింసా నృత్యం ప్రంపచ రికార్డు సాధించిందని పేర్కొన్నారు. ఒకేసారి 13 వేల మంది గిరిజన మహిళల నృత్యం నిజంగా అద్భుతమని కొనియాడారు. థింసా నృత్యంలో మన తరతరాల వారసత్వం కనిపించిందని పేర్కొన్నారు. ఆదివాసీల హక్కుల కోసం అల్లూరి సీతారామారాజు పోరాటం చేశారని గుర్తుచేశారు. ఈ ఎయిర్ పోర్టుకు గిరిజనుల కోసం పోరాడిన అల్లూరి పేరు పెట్టుకున్నామని తెలిపారు.

తరువాయి 2వ పేజీలో...

భారత్ బంగారు పంట

కామన్‌వెల్త్ గేమ్స్‌లో పదో రోజు భారత క్రీడాకారులు చెలరేగిపోయారు. అంచనాలకు తగ్గట్టే పతకాల పంట పండించారు. ముఖ్యంగా బాక్సింగ్‌లో భారత్ పంచ్ పవర్ మరోసారి రుచి చూపించారు. 10 మంది బాక్సర్లు ఫైనల్‌కు చేరగా ఏడుగురు పసిడి పంచ్ విసిరారు. దీనిలో ఐదుగురు మహిళా బాక్సర్లుండడం హైలెట్‌గా చెప్పొచ్చు. మహిళల బాక్సింగ్‌లో ప్రీతి పవార్, జాస్మిన్ లంబోరియా, ప్రియా గంఘాస్, సాక్షి చౌదరి, అరుంధతి చౌదరి స్వర్ణాలు కైవసం చేసుకున్నారు. అలాగే పురుషుల బాక్సింగ్‌లో సచిన్ సివాచ్, అంకుశ్ పంగల్ బంగారు పతకాలు సాధించగా.. పారా అథ్లెటిక్స్ షాట్‌పుట్‌లో సోమన్‌కు స్వర్ణం దక్కింది. ట్రిపుల్ జంప్‌లో భారత్ డబుల్ పోడియంతో సత్తా చాటింది. ఈ ప్రదర్శనతోనే పతకాల పట్టికలో భారత్ నాలుగో స్థానానికి దూసుకొచ్చింది.

- ఏడుగురు బాక్సర్లకు గోల్డ్ మెడల్
- అథ్లెటిక్స్‌లోనూ అదుర్స్
- షాట్‌పుట్‌లో స్వర్ణం, రజతం
-ట్రిపుల్ జంప్‌లో రజతం, కాంస్యం

కామన్ వెల్త్ గేమ్స్‌లో పదో రోజు భారత క్రీడాకారులు అదరగొట్టారు. అంచనాలకు తగ్గట్టే బాక్సింగ్‌లో పతకాల పంట పండింది. ఫైనల్స్‌కు చేరడం ద్వారా 10 పతకాలు ఖాయం చేసిన భారత బాక్సర్లు పసిడి వేటలోనూ ఆధిపత్యం కనబరిచారు. మహిళల బాక్సింగ్‌లో ప్రీతి పవార్, జాస్మిన్ లంబోరియా స్వర్ణాలు కైవసం చేసుకున్నారు. పారా అథ్లెటిక్స్ షాట్‌పుట్‌లో సోమన్‌కు స్వర్ణం దక్కింది. ట్రిపుల్ జంప్‌లో భారత్ డబుల్ పోడియంతో సత్తా చాటింది.

ప్రీతి గోల్డెన్ పంచ్

మహిళల 54 కేజీల విభాగంలో ప్రీతి పవార్ తన సూపర్ ఫామ్ కొనసాగిస్తూ తుదిపోరులోనూ దుమ్మురేపింది. కెనడాకు చెందిన స్కార్లెట్ సవన్నా డెల్గాడోపై గెలిచి బంగారు పతకాన్ని ముద్దాడింది. ఆమెకు ఇదే తొలి కామన్ వెల్త్ గేమ్స్ మెడల్.2024 పారిస్ ఒలింపిక్స్‌లో ప్రీతి 54 కేజీల విభాగంలో రౌండ్ ఆఫ్ 16కు చేరుకుంది.

తరువాయి 2వ పేజీలో...

ఆంధ్రాలో సువర్ణాధ్యాయం

- ఉత్తరాంధ్ర గేమ్‌చేంజర్.. భోగాపురం ఎయిర్‌పోర్ట్ - ప్రధాని నరేంద్ర మోదీ
- సీఎం చంద్రబాబుతో కలిసి విమానాశ్రయం జాతికి అంకితం - 18 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శ్రీకారం

అమరావతి ఆగస్టు 1 (ప్రజా కలం ప్రతినిధి)

'ఆంధ్రప్రదేశ్ సువర్ణాధ్యాయం మొదలైందని, స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యానికి మరో ముందడుగు పడిందని ప్ర ధాని నరేంద్రమోదీ అభివర్ణించారు. ఏపీలోని విజయనగరం జిల్లా భోగాపురంలో ని ర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్ర యాన్ని శనివారం సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌తో కలిసి జాతికి అంకితం చేశారు.

ఈ సందర్భంగా రూ.18వేల కోట్ల విలువైన ప్రాజెక్టులు, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

ఇప్పటికే పనులు పూర్తయిన వాటిని ప్రారంభించారు. సింహాచలం అప్పన్న, పైడితల్లి అమ్మవారి కృపతో ఉత్తరాంధ్రకు మహ ర్దశ వచ్చిందని పేర్కొన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టుతో ఈ ప్రాంతం ప్రగతి బాట పట్టనుందని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో విశాఖపట్నం నుంచి కృష్ణపట్నం వరకు పాత పోర్టులను అభివృద్ధిచేస్తున్నామని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో రూ.లక్ష కోట్ల విలువైన పనులు జరుగతున్నాయని స్పష్టం చేశా రు. క్రమ క్రమంగా రాష్ట్రం మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా ఏపీ మారుతున్నదని అంచనా వేశారు. గతంలో ఎక్కడ విమానాశ్రయం నిర్మించినా ఒక కుటుంబం పేర్లే ఉండేవని, యూపీఏ ప్రభుత్వాన్ని ఉద్దేశించి విమర్శలు గుప్పించారు. కానీ, తమ ప్రభుత్వం అలా కాదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం వ చ్చాక అయోధ్య ఎయిర్‌పోర్టుకు వాల్మీకి పేరు, పంజాబ్‌లో నిర్మించిన ఎయిర్‌పోర్ట్‌కు సంత్ రవిదాస్ పేరు పెట్టామని గుర్తుచేశారు.

2014కు ముందు భారత్‌లో 74 వి మానాశ్రయాలే ఉండేవని, తాము అధికారం వచ్చాక 12 ఏళ్లలో 166 పెరిగాయన్నా రు. తద్వారా సామాన్యులకు విమాన ప్ర యాణాన్ని చేరువ చేశామని వెల్లడించారు.

కార్యక్రమంలో గవర్నర్ జస్టిస్ నజీర్ పలువురు కేంద్రమంత్రులు, రాష్ట్రమంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర దశ మారనుంది: సీఎం చంద్రబాబు

అల్లూరి సీ తారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుతో ఉ త్తరాంధ్ర దశ పూర్తిగా మారనుందని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఎయి ర్‌పోర్టుకు భూములిచ్చిన రైతులకు పాదాభివందనం చేస్తున్నానని భావోద్వేగానికి గుర య్యారు. ప్రధాని సహకారంతో ఉ త్తరాంధ్రలో 189 ప్రాజెక్టులకు పెట్టుబడులు రాబో తున్నాయని తెలిపారు.

ప్రజల ఆకాంక్షలు సాకారం: డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్

ప్రధాని మోదీ సారథ్యంలో 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలు నెరవేరుతున్నాయని డి ప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కొని యాడారు. దేశ ప్రగతికి మౌలిక వసతుల కల్పనే కీలకమని ప్రధానికి తెలుసు కాబట్టే అభివృద్ధి సాధ్యమవుతున్నదని కీర్తించారు. తనను దూషించే వారిని కూడా క్షమించే గు ణం మోదీదని శ్లాఘించారు. మోదీ లాంటి ప్రధాని దేశానికి ఉండటం దేశ ప్రజల అదృష్టమని పేర్కొన్నారు.

థింసా నృత్యం.. అదుర్స్

ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవానికి విచ్చేసి న ప్రధాని మోదీకి ఏపీ ప్రభుత్వం ఘనస్వాగతం పలికింది.ప్రధానికి ఏకంగా 13 వేల మంది గిరిజన కళాకారులు థింసా నృత్యం చేస్తూ స్వాగతం పలికారు. ఈప్రదర్శన సరికొత్త రికార్డులు సృష్టించింది. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సాధించింది. ప్రదర్శనకు ప్రధాని మంత్రముగ్ధులయ్యారు.

న్యూ బోయిన్ పల్లి యూనియన్ బ్యాంక్ లో

అక్రమ వసూళ్లు

- రూ.150 చెల్లిస్తేనే ఆధార్ ఈ కేవైసీ అప్డేట్
- ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కున్న సిబ్బంది..
- రేషన్ ఈ-కేవైసీకి ఆధార్ అప్డేట్ లో తప్పని తిప్పలు..

హైదరాబాద్, జూలై 31 (ప్రజా కలం ప్రతినిధి)

ప్రభుత్వ సేవల పేరుతో జరిగే ఈ చిన్న చిన్న దోపిడీలే,సామాన్యుడికి పెద్ద భారంగా మారుతున్నాయి.రేషన్ కార్డు ఈ-కేవైసీ గడువు ముగుస్తుండటంతో శుక్రవారం ఆధార్ నమోదు కేంద్రాలు కిటకిటలాడాయి.ఏ ఆధార్ కేంద్రంలో చూసినా 40 నుంచి 80 మంది దర్శనమిచ్చారు. ఓ వైపు వర్షం జల్లులు పడుతున్నప్పటికీ పలువురు తల్లిదండ్రులు తమ పిల్లలతో పాటు ఆధార్ కేంద్రాల వద్ద నిరీక్షించి ఆధార్ అప్డేట్ క్యూలైన్లో నుంచుంటున్నారు.మరి కొన్ని చోట్ల ఉదయం నుంచి టోకెన్లు ఇవ్వడంతో మరుసటి రోజుకు వాయిదా వేసుకోవడం గమనార్హం.ఈ క్రమంలో అప్డేట్ పేరుతో న్యూ బోయిన్పల్లి యూనియన్ బ్యాంక్ లో ఆధార్ అప్డేట్ సెంటర్ పై అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు అన్ని అప్డేట్ కు వచ్చే ప్రజల ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో ఆధార అప్డేట్ ఆపరేటర్ రేణుశ్రీ ను రూ.150 ఎందుకు వసూలు చేస్తున్నారు అని ప్రశ్నిస్తే ఇష్టముంటే చేయించుకో,లేకపోతే వెళ్ళు అని దురుసుగా మాట్లాడుతున్నారు. దీంతో ఆధార్ సెంటర్ ఇంచార్జ్ నరేష్ ను ఫోన్లో సంప్రదించగా ఆధార్ అప్డేట్ సెంటర్ లో రూ.150 వసూళ్లు చేస్తున్నారని తెలియజేసిన నరేష్ సైతం అదే వివరణ ఇవ్వడంతో షాక్ గురయ్యారు. రూ.150 ఇస్తేనే పని అవుతుంది,సర్వర్ ఛార్జీలు,పేపర్ ఛార్జీలు అని సమాధానం చెప్పారు. చెల్లిస్తే సరే లేకపోతే వెనక్కి వెళ్లు! సమాధానం ఇచ్చారు. దీంతో ఆధార్ అప్డేట్ కోసం వచ్చిన పిల్లలు తల్లిదండ్రులు అవాక్కయ్యారు.కొందరు చేసేదేమీ లేక రూ. 150 చెల్లించి అప్డేట్ చేసుకున్నారు.కానీ న్యూ బోయిన్ పల్లి యూనియన్ బ్యాంక్ లో ఉన్న బయోమెట్రిక్ అప్డేట్ రూ.150 వసూలు చేయడం వంద శాతం అక్రమంమం అని స్థానికులు ఆరోపించారు..

రూ.150 ఇస్తేనే పని అవుతుంది..నీకు కావాలా వద్దా?

ప్రభుత్వం నిబంధనలు పాటించాలి..

5-7 ఏళ్ల మధ్య మొదటి బయోమెట్రిక్, 15-17 ఏళ్ల మధ్య మొదటి, రెండో బయోమెట్రిక్, 7-15 ఏళ్ల పిల్లలకు 30 సెప్టెంబర్ 2026 వరకు బయోమెట్రిక్ అప్డేట్ ఉచితం,ఆధార్ నమోదు పూర్తిగా ఉచితం. మరి ఎలాంటి అప్డేట్ కైనా గరిష్టంగా రూ.125 కంటే ఒక్క రూపాయి కూడా ఎక్కువ వసూలు చేయకూడదు, ఈ సెంటర్ లో ప్రభుత్వ నిబంధనలు గాలికి వదిలేసారు.

నిబంధన ఏం చెబుతున్నాయి..

ప్రతి ఆధార్ సెంటర్ లో ఫీజు చెల్లించే లిస్ట్ బోర్డు కనిపించేలా పెట్టాలి.ఇచ్చిన ఫీజుకి కచ్చితంగా రశీదు ఇవ్వాలి. అక్నాలెడ్జ్‌మెంట్ స్లిప్ పైన కూడా ఎంత వసూలు చేశారో ప్రింట్ అయి ఉంటుంది. దానికి మించి అడిగితే అది చట్ట రీత్యా నేరం.

ఆధార్ సెంటర్ ను రద్దు చేయాలి..

ఆధార్ సెంటర్ నడపడానికి ప్రభుత్వం మీకు అనుమతి ఇచ్చింది సేవలందించడానికి, అమాయక ప్రజలను దోచుకోవడానికి కాదు! అధిక ఫీజులు వసూలు చేస్తే ఆధార్ సెంటర్ లైసెన్స్ రద్దవ్వడమే కాకుండా చట్టపరంగా జైలు శిక్ష కూడా అమలు చేయాలి. దీనిపై న్యూ బోయిన్పల్లి యూనియన్ బ్యాంక్ లో ఆధార్ అప్డేట్ సెంటర్ పై యుఐడిఏఐ అధికారులు ఏం చర్యలు తీసుకుంటారా లేక ఇదే దోపిడీ కొనసాగు తుందా వేచి చూడాలి...

కల్మషం లేనిది స్నేహ బంధం

ప్రజా కలం ప్రత్యేకం..

- తల్లిదండ్రుల తర్వాత స్నేహితులకే ప్రాధాన్యం.
- మధురమైన జీవితంలో స్నేహబంధం మరుపురానిదని కితాబు.
- మంచి స్నేహితులు ఒక్కరు చాలంటున్న యువత..
- మారుతున్న పరిస్థితుల్లో విలువలు దిగజారుతున్నాయని ఆవేదన..
- నేడు స్నేహితుల దినోత్సవం సందర్భంగా "ప్రజాకలం" ప్రత్యేక కథనం...

అమరావతి ఆగస్టు 1 (ప్రజా కలం ప్రతినిధి)

తల్లిదండ్రులు, ఇతర బంధువులను భగవంతుడే ఇస్తాడు.మంచి స్నేహితులను మాత్రం మనమే ఎంచుకోవాలి.కష్టాల్లో సైతం ముందుండి నడిపించేవారే, నిజమైన స్నేహితులనే సామెత మైత్రీ బంధానికి అద్భుతమైన నిర్వచనం.ఆ భావనకు ఎంతోమంది సజీవ సాక్ష్యంగా నిలుస్తున్నారు.నిష్కల్మషమైన స్నేహబంధాన్ని ఆస్వాదిస్తున్నారు.టెక్నాలజీ పెరిగిపోతున్న తరుణంలో వాట్సాప్,ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్,గ్రూపులతో గతానికి భిన్నమైన దగ్గరితనాన్ని చవిచూస్తున్నారు.మాటల్లో చెప్పలేని స్నేహం విలువను తెలియజేయడానికి చరిత్రలో ఓ రోజును కేటాయించారు. ఆగస్టులో వచ్చే తొలి ఆదివా రాన్ని స్నేహితుల దినోత్సవంగా జరుపుకుంటున్నాము..ప్రతి ఒక్కరి జీవితంలో జరిగే పరిచయాలు ఎందరినో స్నేహితులుగా మారుస్తాయి. చెడ్డీ తొడిగి గల్లీలో ఆడుకున్నప్పటి నుంచి స్కూల్కు వెళ్లి చదువు నేర్చుకున్న రోజులు,కాలేజీ చదువులు,ఉద్యోగాలు, ఉద్యమాలు,వ్యాపారాలు.. వివిధ స్థాయిల్లో కలిగే పరిచయా లతో ఎంతో మంది స్నేహితులు అవుతుంటారు. బంధువులు ఎందరున్నా బాధలు,ఆవేదన,సంతోషం స్నేహితులతోనే పంచుకోవడానికి ఇష్టపడు తుంటాం. వారి ఓదార్పు కొండంత బలాన్ని ఇస్తుంది. కొందరు స్నేహితులు జీవితకాలం తోడుంటారు. ఆపదలో మేమున్నామంటూ ముందుకో స్తారు.అయితే చదువుకునే రోజుల్లో దొరికే స్నేహి తులు ఎప్పటికీ నిలుస్తారు.ఎందుకంటే ఎలాంటి వ్యాపార సంబంధాలు లేని స్నేహం అది.అందుకే అది కలకాలం నిలుస్తుంది. స్నేహితుడికి గానీ,వారి కుటుంబ సభ్యులకు గానీ ఏమైనా సమస్య ఎదురైం దంటే చాలు ముందుగా వచ్చేది స్నేహితులే.మేమున్నామనే భరోసా ఇస్తారు.సమస్య నుంచి గట్టెక్కించే ప్రయత్నం చేస్తారు.ఏదేని పరిస్థితుల్లో స్నేహితుడు మరణిస్తే ఆ కుటుంబానికి అండగా నిలిచేది కూడా స్నేహితులే.

స్నేహమేరా జీవితం.. స్నేహమేరా శాశ్వతం అన్నారు.ఓ సినీ గేయ రచయిత.స్నేహం వేదాలు తెలపని సత్యం..శాస్త్రాలు పలకని ఆచారం..కాలాలు చూడని కావ్యం..గ్రహాలు సైతం తిరగని గమ్యం.. పండితులు సైతం చదవని శాస్త్రం..కవులు రాయలేని గ్రంథం..అదో మధురా తిమధురమైన భావం..స్నేహం అనిర్వచనీయమైనది.. వెలకట్టలేనిది..దేనికీ సరితూగని నిధి..మంచి స్నేహితులు ఉండటం మరింత అదృష్టం..మన వద్ద ఏమీ లేక పోయినా..ఎంతమందికైనా పంచగల వస్తువు స్నేహ మొక్కటే..దాన్ని కాపాడుకోవడం ఎంతో అవసరం..నేడు ఫ్రెండ్షిప్ డే సందర్భంగా

మిత్రులు లేని జీవితం వెలితే

నవ్య మెడికల్ విద్యార్థి,సూర్యాపేట

స్నేహబంధం ఎంతో విలువైంది. ఇది కుల,మతాలకు అతీతం. హృదయాంత రాల్లోంచి ' పుట్టకొచ్చేదే నిజమైన స్నేహం. పాఠశాలలో కలిసి చదువుకున్న స్నేహితుల మంతా ఇప్పటికీ తరచూ కలుసుకుంటాం.

ధనుంజయ్

ఎంపీ వద్దిరాజు రవిచంద్ర వ్యక్తిగత సహాయకులు

స్నేహం గొప్పవరం

ఎవరికైనా స్నేహం అనేది గొప్ప వరం లాంటిది.మంచి స్నేహితులు దొరకడం మరింత అదృష్టమే..ఈ ప్రపంచంలో ధనిక,పేద అనే తేడా చూడనది స్నేహం ఒక్కటే. దాన్ని దేనితో పోల్చలేము.వెలకట్టలేము.. ఎలాంటి రక్త సంబంధం లేకపోయినా ఫ్రెండ్ షిప్ కోసం ఏమైనా చేయాలనిపిస్తుంది. స్నేహం చేయడం ముఖ్యం కాదు..దాన్ని కాపాడుకోవడమే ముఖ్యం..ఆ ధ్యాస,తపన ఇద్దరిలోనూ ఉండాలి..అప్పుడే అది కలకాలం పదిలంగా ఉంటుంది.ఏ ఒక్కరు నిర్లక్ష్యం చేసినా అది నిలబడదు.. సమయం దొరికినప్పుడల్లా స్నేహితులతో కలిసి మాట్లాడుతాను...

స్వర్ణాంధ్ర విజన్‌కు శుభదినం

మొదటి పేజీ తరువాయి...

ఉత్తరాంధ్ర అభివృద్ధికి రన్ వేగా, లాంచ్ ప్యాడ్ గా ఇది పనిచేస్తోందన్నారు. గతంలో ఎక్కడ ఎయిర్ పోర్టు కట్టినా ఒక కుటుంబం పేర్లే ఉండేవని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చాక విమానాశ్రయాలకు మహనీయుల పేర్లు పెడుతున్నామని సూచించారు. సామాన్యులకు కూడా విమాన ప్రయాణాన్ని చేరువ చేశామని వ్యాఖ్యానించారు. ఉడాన్ ద్వారా దేశ విమానయానరంగంలో పెను మార్పులు వచ్చాయన్న ప్రధాని మోదీ విమానం ఎక్కాలన్న పేద, మధ్యతరగతి వర్గాల కలలు సాకారం చేశామని వెల్లడించారు. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్ల డబుల్ స్పీడ్ తో ఏపీ అభివృద్ధి చెందుతోందన్నారు. వికసిత్ భారత్(ఎఐఎంఇ డీమ్షుతీఫ్)కు గ్రోత్ ఇంజిన్ గా ఆంధ్రప్రదేశ్ నిలుస్తోందని తెలిపారు. దేశంలో బ్లూ ఎకానమీని అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. విశాఖపట్నం నుంచి కృష్ణపట్నం వరకు పాత పోర్టులు అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. మూలపేట, రామాయపట్నంలో కొత్త పోర్టులు నిర్మిస్తున్నామని చెప్పారు. ఏపీలో రూ. లక్ష కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. దేశంలోని అన్ని పారిశ్రామిక ప్రాంతాలతో విశాఖ అనుసంధానం చేస్తామన్నారు. సాఫ్ట్ వేర్, ఐటీ, టెక్ సెక్టార్ లో తెలుగువాళ్లకు మంచి పేరు ఉందని ప్రధాని కొనియాడారు. దేశ, విదేశాల్లో తెలుగువాళ్లు తమ సత్తా చాటుతున్నారని తెలిపారు. ప్రతిభావంతులైన యువత సామర్థ్యం దేశానికి ఉపయోగపడుతోందని సూచించారు. చంద్రబాబు సారథ్యంతో మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ గా ఏపీ మారుతోందన్నారు. అనేక దేశాల పెట్టుబడులు ఏపీకి వస్తున్నాయని పీఎం మోదీ తెలిపారు. ఈ రాష్ట్రంలో గ్రోత్ ఈకో సిస్టం నిర్మిస్తున్నారని మోదీ ప్రశంసించారు. ప్రపంచంలోని ప్రముఖ కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్నాయన్నారు. సెమీ కండక్టర్, డేటా సెంటర్ రంగాల్లో వేగంగా పనులు జరుగుతున్నాయని నరేంద్ర మోదీ వెల్లడించారు. కేంద్రం..నక్కపల్లిలో భారీ ఫార్మా కంపెనీ నిర్మిస్తోందని ప్రధాని స్పష్టం చేశారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో రాయలసీమకు రూ. 5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని లెక్క చెప్పారు. రూ .2 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులు ఏపీలోనే ప్రారంభించినట్లు సూచించారు. రాష్ట్రంలో ప్రతిరంగం వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. అనేక పరిశ్రమల రాకతో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారుతున్నాయన్నారు.

భారత్ బంగారు పంట

మొదటి పేజీ తరువాయి...

అనారోగ్య కారణాలతో రెండేళ్ల పాటు బాక్సింగ్ రింగ్‌కు దూరమైన ప్రీతి గత ఏడాది బాక్సింగ్ ప్రపంచకప్‌లో బంగారు పతకాన్ని గెలుచుకుంది. అదే ఫామ్ కొనసాగిస్తూ ఇప్పుడు కామన్‌వెల్త్ గేమ్స్‌లో పసిడి పంచ్ విసిరింది.

జాస్మిన్ తగ్గేదే లే

57 కేజీల విభాగంలో జాస్మిన్ ఛాంపియన్‌గా నిలిచింది. ఫైనల్ లో నార్తర్న్ ఐర్లాండ్‌కు చెందిన మైఖేలా వాల్ష్‌పై అద్భుత విజయాన్ని అందుకుని స్వర్ణాన్ని కైవసం చేసుకుంది.జాస్మిన్ కెరీర్ లో ఇది రెండో కామన్ వెల్త్ గేమ్స్ మెడల్. 2022 బర్మింగ్ హామ్ గేమ్స్‌లో ఆమె లైట్ వెయిట్ కేటగిరీలో కాంస్యం సాధించింది. గత ఏడాది కాలంగా మంచి ఫామ్ కనబరుస్తూ ప్రస్తుత గ్లాస్గో గేమ్స్‌లోనూ అదరగొట్టింది.

సాక్షికి స్వర్ణం

మహిళల 51 కేజీల విభాగంలో సాక్షి చౌదరి స్వర్ణం గెలుచుకుంది. ఫైనల్లో రూబీ వైట్(ఇంగ్లాండ్)ను సాక్షి 5 తేడాతో మట్టికరిపించి విజేతగా నిలిచింది. 54 కేజీల విభాగం నుంచి 51 కేజీలకు మారడం ఆమెకు కలిసొచ్చింది. హర్యానాలోని భివానీకి చెందిన సాక్షి భారత ఆర్మీలో హవల్దార్‌గా సేవలందిస్తున్నారు.

ప్రియా పంచ్ అదుర్స్

మహిళల 60 కేజీల విభాగంలో ప్రియా ఘంఘాస్ కూడా బంగారు పతకం సాధించింది. ఫైనల్లో కెనడాకు చెందిన మేరీ అల్-అహ్మదీహ్ 4- తేడాతో ఓడించి స్వర్ణం ఎగరేసుకుపోయింది. కొంతకాలంగా అద్భుతమైన విజయాలతో ప్రియా అదరగొడుతోంది. ఆసియా ఎలీట్ బాక్సింగ్ పోటీల్లో స్వర్ణం సాధించిన ఆమెపై అంచనాలు పెరిగాయి. వాటిని నిలబెట్టుకుంటూ కామన్‌వెల్త్ వేదికపై పసిడితో మెరిసింది.

అదరగొట్టిన అరుంధతి

మహిళల 70 కేజీల విభాగం ఫైనల్లో అరుంధతి చౌదరి స్వర్ణం గెల్చుకుంది. ఇంగ్లాండ్‌కు చెందిన చాంటెల్‌పై అరుంధతి 5- తేడాతో విజయం సాధించింది. బాస్కెట్‌బాల్‌తో కెరీర్ ప్రారంభించిన ఆమె తర్వాత బాక్సింగ్‌లో అడుగుపెట్టింది. గాయంతో ఏడా దిన్నర దూరమైన తర్వాత రీఎంట్రీలో అదరగొడుతున్న అరుంధతి వరల్డ్ బాక్సింగ్ కప్‌లోనూ, ఇప్పుడు కామన్‌వెల్త్‌లోనూ మెరిసింది.

సచిన్, అంకుశ్‌లకు గోల్డ్ :పురుషుల విభాగంలో సచిన్ సివాచ్, అంకుశ్ ఫంగల్ బంగారు పతకాలు సాధించారు. పురుషుల 60 కేజీల విభాగంలో సచిన్ , 80 కేజీల విభాగంలో అంకుశ్ పూర్తి ఆధిపత్యం కనబరిచి స్వర్ణాలు ముద్దాడారు. ఇక మహిళల 75 కేజీల విభాగంలో లవ్లీనా బొర్గో హెయిన్ రజతంతో సరిపెట్టుకుంది. ఫైనల్లో ఎమ్మా సూ గ్రీన్ట్రీ (ఆ స్ట్రేలియా) చేతిలో లవ్లీనా ఓడింది.అలాగేనరేంద్ర బెర్వాల్ కూడా రజతంతోనే సరిపెట్టుకున్నాడు.

జాదూమణికి రజతం : పురుషుల బాక్సింగ్‌లో జాదూమనిసింగ్ రజతం సా ధించాడు. 55 కేజీల విభాగంలో స్వర్ణం గెలుస్తాడనుకున్న జాదూమణి సింగ్ ఫైనల్స్ లో ఆస్ట్రేలియాకు చెందిన జై డిక్సర్ చేతిలో ఓడిపోయాడు. ఎత్తు తక్కువగా ఉన్నప్పటికీ రిస్క్ చేసి 55 కేజీల విభాగంలో బరిలోకి దిగాడు.

భారీగా తగ్గిన గ్యాస్ ధరలు.. లీటరుకు రూ. 5 పెంపు

న్యూఢిల్లీ: గ్యాస్ వినియోగదారులకు(గ్యాస్ వినియోగ దారులకు) కేంద్రం బిగ్ రిలీఫ్ ఇచ్చింది. హోటళ్లు, రెస్టారెంట్ల వంటి వాణిజ్య సంస్థల్లో వినియోగించే కమర్షియల్ ఎల్‌పీజీ (19 కిలోల సిలిండర్) ధరను శనివారం భారీగా రూ. 192 మేర తగ్గించారు. అదే సమయంలో, అంతర్జాతీయ ధరల పోకడలకు అనుగుణంగా విమాన ఇంధనం ధరను లీటరుకు రూ. 5 చొప్పున పెంచారు. ప్రభుత్వ రంగ చమురు సంస్థల సమాచారం ప్రకారం, ఢిల్లీలో 19 కిలోల వాణిజ్య ఎల్‌పీజీ (సిలిండర్ ధర గతంలో ఉన్న రూ. 2,930 నుండి రూ. 2,738కి తగ్గగా, ఏటీఎఫ్ ధర లీటరుకు రూ. 110 నుండి రూ. 115కి పెంచబడింది. జూలై 1న వాణిజ్య ఎల్‌పీజీ ధరలను రూ. 183.5 మేర తగ్గించిన తర్వాత, వరుసగా రెండో నెల కూడా ధరలు తగ్గాయి. ఏటీఎఫ్ విషయానికొస్తే, తాజా సవరణ ద్వారా జూలై 1న అమలు చేసిన తగ్గింపును అదే స్థాయిలో వెనక్కి తీసుకున్నారు. జూన్ నెలలో పశ్చిమ ఆసియా సంక్షోభం వల్ల వాణిజ్య ఎల్‌పీజీ ధరలు రికార్డు స్థాయికి పెరిగా యి. ఆ తర్వాత జూలై 1, ఆగస్టు 1 తేదీలలో ధరలను రెండుసార్లు తగ్గించారు. ఫిబ్రవరి చివరలో సంఘర్షణ మొదలైన తర్వాత, 19 కిలోల సిలిండర్ ధర ఫిబ్రవరిలో ఉన్న రూ. 1,740.50 నుండి జూన్ నాటికి రూ. 3,113.50కి పెరిగి, భారీగా రూ. 1,373 మేర అధికమైన విషయం తెలిసిందే. దీంతో పాటు, మార్కెట్ ధర కలిగిన 5 కిలోల ఎల్‌పీజీ సిలిండర్ ధరను రూ. 808.50 నుండి రూ. 762కి తగ్గించారు. ప్రతి నెలా మొదటి తేదీన సవరించబడే ఈ ధరలు, అంతర్జాతీయ ప్రామాణిక ధరలు, విదేశీ మారకం రేట్లపై ఆధారపడి ఉంటాయి. అలాగే, వ్యాట్ వంటి స్థానిక పన్నులను బట్టి ఇవి రాష్ట్రాల వారీగా మారుతుంటాయి.

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

చిలకలూరిపేట, ఆగస్టు 1



మండలంలోని మురికిపూడి, రామచంద్రపురం గ్రామాల్లో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. మండల టీడీపీ అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, స్పెషల్ ఆఫీసర్ సూర్యతేజ తదితరులు లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు అందజేసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన "రెండేళ్ల పాలన - - నమ్మకం, సంక్షేమం, అభివృద్ధి" కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చెన్నుపాటి నాగరాజు, యంపరల కృష్ణయ్య, కమ్మ సాంబయ్య, గుత్తికొండ శేషయ్యలతో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సత్తెనపల్లి లో న్యాయ సేవల పై అవగాహన

వినుకొండ, ఆగస్టు 1

మండల న్యాయ సేవాధికార కమిటీ చైర్మన్ విజయకుమార్ రెడ్డి పర్యవేక్షణ లో ఆగస్టు 1నుంచి 7 వ తేది వరకు వారం రోజుల పాటు జరిగే అవగాహన కార్యక్రమం లో భాగంగా సత్తెనపల్లి లో న్యాయ అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ముందుగా స్థానిక ప్రజలకు మధ్యవర్తిత్వం ప్రాముఖ్యతపై కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్యానెల్ అడ్వకేట్ పాటిబండ్ల రవి , గుజ్జర్లపూడి సురేష్ లు మాట్లాడుతూ సివిల్ తగాదాలు, బ్యాంకు కేసులు, రాజీపడదగిన క్రిమినల్ కేసులు, మనోవర్తి కేసులు, చెక్ బౌన్స్ కేసులు, రెవెన్యూ కేసులు, ప్రీ-లిటిగేషన్ కేసులు తదితర కేసులను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవచ్చనన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ,తమ కేసులను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలని కోరారు. పారా లీగల్ వాలంటీర్లు అట్లూరి జ్యోతి, గోపయ్య లు ప్రజలకు మధ్యవర్తిత్వ విధానం, ఉచిత న్యాయ సేవలు మరియు న్యాయ సేవాధికార సంస్థ అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది ,పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

గోళ్ళపాడు లో ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం

వినుకొండ, ఆగస్టు 1

పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం లోనీ ముప్పాళ్ల మండలం లో గోళ్ళపాడు గ్రామం నందు నూతనంగా నిర్మించిన బాలాజీ ఫిల్లింగ్ స్టేషన్ ను సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ, నరసరావుపేట శాసన సభ్యులు చదలవాడ అరవింద్ బాబు, జీడిసిసి బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు లు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ నియోజకవర్గ మండల, గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



నూజెండ్ల, ఆగస్టు 1

మండలంలో ని తెల్లబాడు గ్రామం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లను పంపిణీ కార్యక్రమంలో గురప్ప నాయుడుపాలెం సొసైటీ డైరెక్టర్ రాయల్ శ్రీకాంత్ శనివారం పాల్గొన్నారు . గ్రామంలో సచివాలయం సిబ్బంది పెన్షన్ లు పంపిణీ చేశారు.కార్యక్రమం లో రాయల సుబ్బారావు , రాయల శ్రీను , రాయల గంగాధర్ , రావుల సత్యనారాయణ , కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

పెన్షన్ల పంపిణీలో యార్డ్ చైర్మన్ మురళీకృష్ణ యాదవ్



వినుకొండ, ఆగస్టు 1

పట్టణంలోని 19 వార్డు నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమాన్ని మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళీ కృష్ణ యాదవ్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మార్కెట్ యార్డ్ చైర్మన్ మాట్లాడుతూ వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మరియు ఇతర లబ్ధిదారులకు పింఛన్ అందే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్ వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు నాయకత్వంలో సంక్షేమం మరియు అభివృద్ధి రెండు కళ్లుగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు ఇంటి వద్దకే చేరేలా వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. అదేవిధంగా వ్యవసాయానికి పెద్దపీట వేయటంలో ముందుండి నడిపిస్తున్నారని తెలియజేశారు గిరి ప్రదర్శన ఘాట్ రోడ్డుకు నిధులు కేటాయించడమే కాకుండా వేగవంతంగా జరగాలన్న ఆలోచనతో కృషి చేస్తున్నారని నియోజకవర్గపు అభివృద్ధి బాటలో నడపడమే ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ధ్యేయమని మురళీకృష్ణ యాదవ్ కొనియాడారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కళింగ శ్రీనివాసరావు కో క్లస్టర్ యూనిట్ ఇంచార్జ్ జానీ బీసీ నాయకులు వెంకట్రావు వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఏలేరు సాగునీరు పంపిణీని

కట్టుదిట్టంగా అమలు చేయాలి: కలెక్టర్

కాకినాడ, ఆగస్టు 1

ఏలేరు ఆయకట్టు కింద సాగు నీరు పంపిణీని వంతులు వారి విధానాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శనివారం కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ రెవెన్యూ, వ్యవసాయం, ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఏలేరు ఆయకట్టు కింద సాగునీరు పంపిణీని వంతులు వారి విధానం అమలు, అధికారుల బృందం నిత్యం పర్యవేక్షణ, రైతులకు ఎల్నినో ప్రభావం, సాగునీరు ఎద్దడి, పంటల భీమా నమోదుపై అవగాహన కల్పించడం వంటి అంశాలపై సిబ్బందికి జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ ఎల్నినో ప్రభావం, ప్రస్తుత జిల్లాలో సాగునీటి వనరుల లభ్యత వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ఏలేరు జలాశయం కింద ఉన్న ఆయకట్టుకు అలాంటి సమస్యలు తలెత్తకుండా పంతులు వారి విధానాన్ని అత్యంత కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారు.

సాగునీరు పంపిణీ వంతుల వారి విధానం

పటిష్టంగా అమలయ్యేలా రెవెన్యూ వ్యవసాయం ఇరిగేషన్ అధికారులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ బృందంలోని అధికారులు నీటి విడుదల సమయంలో అనధికారికంగా సాగునీరు వినియోగించ కుండా నిత్యం పర్యవేక్షణ చేసి, చివరి పంట భూములకు సజావుగా సాగునీరు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ఇందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసామని చెప్పారు. రైతులు సాగునీరుపై కంట్రోల్ రూమ్ నెంబర్ 9849903879కు ఫోన్ చేసి తమ సమస్యను తెలియపరచవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ప్రధానంగా రైతులందరూ ఖరీఫ్ సీజన్ కుసంబంధించి పంటల బీమా నమోదు చేసుకునేలాచూడాలన్నారు. ఏలేరు ఆయకట్టు కింద సాగవుతున్న 53 వేల ఎకరాలు పంటల బీమా కింద నమోదయ్యేలా చూడాలన్నారు.ఆగస్టు 15 నాటికి రైతులందరూ తప్పనిసరిగా పంటల బీమా పథకం కింద నమోదు అయ్యేలా అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎల్నినో ప్రభావం, పంటల భీమా నమోదు,రైతులను ఆరుతడి పంటలవైపు ప్రోత్సహించడం వంటి అంశాలపై రైతు సేవా కేంద్రం స్థాయిలో సాగునీటి సంఘాలు, రైతు సంఘాల నాయకులతో సమావేశాలు నిర్వహించి రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్లో కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లిబాబు, వ్యవసాయ శాఖ అధికారి కె రాబర్ట్ పాల్, ఇరిగేషన్ ఈఈ శేషగిరిరావు, డీఈ రవి కుమార్, ఎల్డీఎం సీహెచ్ఎస్వీ ప్రసాద్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చెరువులో చనిపోయిన చేపలు కాలువలో వేయడంతో దుర్గంధం

సీతానగరం, ఆగస్టు 1

మండలంలోని మిర్తిపాడు, జాలిమూడి గ్రామాల మధ్యలో ఉన్న కాజ్వే సమీప కాలువలో మిర్తిపాడు గ్రామ దుర్గమ్మ తల్లి రజిక చేపల చెరువులో చనిపోయిన వేలాది చేపలను ఈ కాలువ సమీపంలో పాడవేయడంతో అధికంగా దుర్గంధం వెదజల్లడం వలన బాటసారులు సమీప వ్యవసాయ రైతులు ఇబ్బందులు పడక తప్పడం లేదని స్థానికులు ఆరోపించారు. పట్టించుకోవలసిన అధికారులు చూసీ చూస్తున్నట్లు వ్యవహరించడం పై స్థానికులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. కలరా వంటి వ్యాధులు వెదజల్లే అవకాశాలు ఉన్నాయని ఈ గ్రామాలను పర్యవేక్షించవలసిన మండల వైద్యాధికారి ఎక్కడ ఉన్నారో అర్థం కావడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మరి కొన్ని చేపలను ఈ కాలువ సమీపంలోనే పెద్ద గొయ్యి తీసి ఓపెన్ గానే వదిలేసారని తద్వారా దుర్వాసన వస్తుందని పలువురు అంటున్నారు. మిర్తిపాడు మరియు జాలిమూడి గ్రామాల వైద్య సిబ్బంది సేవలు,వైద్యాధికారి పర్యవేక్షణ అంతంత మాత్రంగానే ఉందని స్థానికులు వాపోతున్నారు. అసలే వర్షాకాలం సీజనల్ వ్యాధులు అధికంగా

ప్రబలే సమయంలో ఈ గ్రామాల్లో పర్యవేక్షించవలసిన వైద్యాధికారులు వైద్య సిబ్బంది తూ..తూ.. మంత్రంగా తమ విధులను నిర్వహిస్తూ కాలయాపన చేస్తున్నట్లుగా ఆ నోటా ..ఆ నోటా.. విమర్శలు బలంగానే వినిపిస్తున్నాయి. గతంలో ఇంటింటికీ వెళ్లి వైద్యాధికారుల పరిరక్షణతో పాటు ఏఎన్ఎంలు మరియు ఆశా వర్కర్లు కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకుని అవసరమైన వైద్య సేవలతో పాటు మందులు ఉచితంగా అందించేవారు. నేటి కూటమి ప్రభుత్వంలో అలాంటి వైద్య సేవలు వైద్యాధికారుల నుండి లేదా వైద్య సిబ్బంది నుండి గాని ఇంటింటికి వచ్చి సీజనల్ వ్యాధుల పట్ల పర్యవేక్షణ జరిపి పరిసరాల పరిశుభ్రత పట్ల తగిన అవగాహన కల్పిస్తూ అవసరమైన మందులు ఇచ్చిన దాఖలాలు కనిపించడం లేదని మండల ప్రజలు బహిరంగం గానే చెప్తున్నారు. ఏది ఏమైనా వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా జిల్లా కలెక్టర్,జిల్లా వైద్యాధికారులు,మండల అధికారులు తగిన చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

పేద కుటుంబాలకు అండగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్: ఎమ్మెల్యే గిడ్డి

అయినవిల్లి, ఆగస్టు 1

ఎన్టీఆర్ భరోసా పెన్షన్తో కూటమి ప్రభుత్వం

పేద కుటుంబాలకు అండగా నిలుస్తోందని పి. గన్నవరం ఎమ్మెల్యే ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. శనివారం అయినవిల్లి మండలం వీరవల్లిపాలెం గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లామ డుతూ పెన్షన్ ద్వారా వృద్ధులు, వితంతువులు, వికలాంగులు తదితర లబ్ధిదారు లకు ఆర్థిక భరోసా లభించి, వారి జీవనోపాధికి తోడ్పాటుగా నిలుస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో వేగంగా ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన సీనియర్ నేత పోలిశెట్టి రాజేష్, మండల టిడిపి అధ్యక్షుడు వస్కా శ్యామ్, ఎంపీడీఓ జివి

సరోవర్, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం సమ ప్రాధాన్యత: ఎమ్మెల్యే దివ్య

తుని, ఆగస్టు 1

ఓవైపు అభివృద్ధి మరో వైపు సంక్షేమం రెండింటికీ సమప్రాధాన్యత ఇస్తూ కూటమి ప్రభుత్వం ప్రజా విశ్వాసాన్ని పెంచుకుందని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య అన్నారు. శనివారం తుని నియోజకవర్గంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జాతరను తలపించింది. తుని మండల టీడీపీ అధ్యక్షుడు చింతనీడి అబ్బాయి అధ్యక్షతన చామవరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పార్టీ సీనియర్ నేత యనమల రాజేష్ తో కలిసి ఎమ్మెల్యే యనమల దివ్య ముఖ్య అతిథిగా విచ్చేసారు. లోవ దేవస్థానం చైర్మన్ కరపా అప్పారావు ఎంపీపీ బొప్పన రాము జనసేన యువ నాయకుడు బొప్పన రాంబాబు లతో కలిసి ఇంటింటికీ వెళ్ళిన యనమల దివ్య పెన్షన్లు పంపిణీ చేసారు.వృద్ధులు, వికలాంగులు వితంతువుల ఆత్మీయ పలకరింపులతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అర్హత ఉన్నవారందరికీ సంక్షేమ

పథకాలను వర్తింప చేస్తున్నామని ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను నిరాటంకంగా కొనసాగిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పరవాడ తాతబాబు,కుర్రా వెంకట రమణ,తమరాన వరలక్ష్మీ రామకృష్ణ,తమరాన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ముంపునకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి: కలెక్టర్

అమలాపురం, ఆగస్టు 1

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ముంపుగురయ్యే ప్రాంతాలను ముందుగా గుర్తించి ప్రజలను సురక్షితమైన ప్రాంతాలకు తరలించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. వరద పరిస్థితులపై జిల్లా స్థాయి అధికారులు, ఆర్డీవోలు, తహశీల్దార్లు, మండల స్థాయి అధికారులతో శనివారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితిని సమీక్షించిన ఆయన, ప్రాణనష్టం జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుతం ధవళేశ్వరం వద్ద గోదావరి నీటిమట్టం 11.4 అడుగులకు చేరగా, 9.38 లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహం కొనసాగుతోందని అధికారులు తెలిపారు. రానున్న అరగంట నుంచి గంట వ్యవధిలో తొలి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందన్నారు. భద్రాచలం వద్ద 55.9 అడుగుల నీటిమట్టంతో 15.84 లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహం నమోదవుతోందని, ఎగువ ప్రాంతాల నుంచి వరద కొనసాగుతున్న నేపథ్యంలో ఈరోజు రాత్రి రెండో ప్రమాద హెచ్చరిక వచ్చే అవకాశముందని వివరించారు. అయితే తుమ్మగూడెం వద్ద వరద ప్రవాహం తగ్గుముఖం పట్టడంతో అనంతరం పరిస్థితి క్రమంగా మెరుగుపడే అవకాశం ఉందని తెలిపారు వరద ప్రభావిత గ్రామాలు, లంక ప్రాంతాలు, కాలువలు, ఏరులు, క్రాసింగ్ పాయింట్ల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ముంపు ముప్పు ఉన్న ప్రాంతాల్లో సహాయక శిబిరాలు, అవసరమైన సామగ్రి, సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని సూచించారు. విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ నీటి ప్రవాహం ఉన్న ప్రాంతాల్లో స్థానిక యంత్రాంగం, విద్యాశాఖ

అధికారులు సమన్వయంతో సురక్షిత రవాణా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. వరద పరిస్థితులు ఉన్నప్పటికీ సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీకి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించిన కలెక్టర్, జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. మామిడికుదురు మండలంలోని అప్పనపల్లి బాలయోగి ఆలయం సహా నదీ స్నాన ఘట్టాల వద్ద భక్తులు, ప్రజలు నీటిలోకి దిగకుండా రెవెన్యూ, పోలీసు శాఖలు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా అధికారుల సూచనలు, హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

తుడా టవర్స్ పనుల పరిశీలన

తిరుపతి బ్యూరో, ఆగస్టు 1

తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తుడా టవర్స్ నిర్మాణ పనులను తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా డాలర్స్ దివాకర్ రెడ్డి వైస్ చైర్మన్ ఆర్. గోవిందరావు శనివారం క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించారు. టవర్స్ ప్రాంగణంలో జరుగుతున్న వివిధ భాగాల నిర్మాణ పురోగతిని, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ పరిశీలనలో భాగంగా తుడా చైర్మన్, వైస్ చైర్మన్లు భవనం మొత్తాన్ని కలియ తిరిగి చూశారు. ప్రతీ ఫ్లోర్లో జరుగుతున్న పనుల పురోగతిని, సివిల్, ఇంజనీరింగ్ పనుల తీరును స్వయంగా తనిఖీ చేశారు. భవన డిజైన్, మౌలిక వసతుల కల్పన, పార్కింగ్ మరియు అంతర్గత నిర్మాణ పనులపై అధికారులతో, ప్రాజెక్టును నిర్మిస్తున్న 'కేపీసీ' నిర్మాణ సంస్థ ప్రతినిధులతో చర్చించారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతి నగరంలో అత్యుత్తమ ప్రమాణాలతో ఈ టవర్స్ నిర్మాణం జరుగుతోందని తెలిపారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, నాణ్యత విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కాకూడదని కెపిసి నిర్మాణ సంస్థ ప్రతినిధులకు స్పష్టమైన సూచనలు చేశారు. సాంకేతిక నిపుణుల సలహాలను పాటిస్తూ, అత్యాధునిక ప్రమాణాలతో ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. వైస్ చైర్మన్ ఆర్. గోవిందరావు మాట్లాడుతూ పనుల పురోగతిని క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తున్నామని, నిర్మాణ సంస్థకు అవసరమైన అన్ని రకాల సాంకేతిక, పరిపాలనా సహకారాన్ని అందిస్తున్నామని తెలిపారు. కేటాయించిన గడువులోగా పనులు పూర్తి చేసి, భవనాన్ని వినియోగంలోకి తీసుకురావడానికి సమిష్టిగా కృషి చేయాలని కె పి సి సంస్థను, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తుడా సెక్రటరీ డా యన్ వి శ్రీకాంత్ బాబు ఎస్ ఈ రవీంద్రయ్య భూసేకరణ అధికారి సుజన ప్లానింగ్ అధికారులు, తుడా అధికారులు, కేపీసీ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

హోంగార్డుపై కేసు నేపథ్యంలో తక్షణ సస్పెన్షన్

తిరుపతి బ్యూరో, ఆగస్టు 1

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు తిరుమల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు హెచ్.జీ.-1212 ఈ. నరేష్ పై ఓ మహిళ చేసిన ఫిర్యాదు ఆధారంగా తిరుమల-2, టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు కావడంతో, సంబంధిత నివేదికలను పరిశీలించిన జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించి, సంబంధిత నిబంధనల ప్రకారం అతనిపై తక్షణమే శాఖాపరమైన చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా, శాఖాపరమైన విచారణ పూర్తయ్యే వరకు హోంగార్డు హెచ్.జీ.-1212 ఈ. నరేష్ ను తక్షణ ప్రభావంతో సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కేసు దర్యాప్తుతో పాటు శాఖాపరమైన విచారణ కూడా నిబంధనల మేరకు కొనసాగుతోంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్ మాట్లాడుతూ, తిరుపతి జిల్లా పోలీసు శాఖలో మహిళల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. మహిళలకు సంబంధించిన ప్రతి ఫిర్యాదును అత్యంత బాధ్యతాయుతంగా స్వీకరించి, నిష్పక్షపాతంగా విచారించి, చట్టం మరియు నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పోలీసు శాఖలో విధులు నిర్వహించే ప్రతి పోలీసు అధికారి, పోలీసు సిబ్బంది, హోంగార్డులు అత్యున్నత క్రమశిక్షణ, వృత్తి నైతికత, ప్రజల పట్ల మర్యాదపూర్వక వైఖరిని పాటించాల్సిన బాధ్యత ఉందన్నారు. పోలీసు శాఖ ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా ఎవరైనా ప్రవర్తించినట్లయితే, వారి హోదాతో సంబంధం లేకుండా చట్టపరంగానూ, శాఖాపరంగానూ ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజల నుంచి అందే ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారించి, బాధ్యులపై చట్టం మరియు నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం తిరుపతి జిల్లా పోలీసు శాఖ విధానమని జిల్లా ఎస్పీ గారు తెలిపారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం: కార్యకర్త విజయలక్ష్మి

పొన్నూరు, ఆగస్టు 1

గుంటూరు జిల్లా పొన్నూరు మండలం దండమూడి గ్రామం ఓసి అంగన్వాడీ కేంద్రంలో శనివారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్రం కార్యకర్త పిడి విజయలక్ష్మి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు శ్రేష్టమని పుట్టిన వెంటనే ముర్రు పాలు తాగించటం వలన బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు తల్లులు పౌష్టిక ఆహారం పాలు గుడ్డు ఆకుకూరలు పోషకాలు కలిగిన ఆహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని వివరించారు. తల్లి బిడ్డకు ఆరోగ్య సమస్యలు తలెత్తితే స్థానిక వైద్య సిబ్బందిని సంప్రదించి ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలన్నారు. తల్లిపాల వారోత్సవాల ప్రాధాన్యతను వివరించారు.

5వ డివిజన్లో 'రెండేళ్ల నమ్మకం -అభివృద్ధి సంక్షేమం' ఇంటింటికీ కార్యక్రమం

విజయవాడ, ఆగస్టు 1

రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు విజయవాడ తూర్పు నియోజకవర్గంలోని 5వ డివిజన్లో "రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి సంక్షేమం" ఇంటింటికీ కార్యక్రమాన్ని క్లస్టర్ ఇన్చార్జి దోమకొండ రవికుమార్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజల నుంచి సానుకూల స్పందన లభించిందని నిర్వాహకులు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, తమ కుటుంబాల భవిష్యత్తుపై విశ్వాసం పెరిగిందని పలువురు స్థానికులు అభిప్రాయపడినట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో 5వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బచ్చలకూరి అజయ్ కుమార్, సీనియర్ నాయకుడు నందిపాటి దేవానంద్ కుమార్, యూనిట్ ఇన్చార్జి సీహెచ్ మల్లికార్జున, రాజ్‌మల్ల ఆంజనేయులు, ఆనంద్, శ్యామ్‌తో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బొల్లాపల్లి లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

బొల్లాపల్లి, ఆగస్టు 1

మండలం లోని వివిధ గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లను లబ్ధిదారులకు సచివాలయాల సిబ్బంది శనివారం పంపిణీ చేశారు. గ్రామాల్లో పెన్షన్ పంపిణీ నీ అధికారులు పర్యవేక్షించారు. వెల్లటూరు , మెల్లవాగు, బొల్లాపల్లి తదితర గ్రామాల్లో ఎంపీడీవో గౌస్ మొహిద్దిన్ అలీ, ఎంఈఓ చిన్నపరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో ఆదినారాయణ రావు లు పెన్షన్ పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



ప్రజా కలం
ఆదివారం,ఆగస్టు 02, 2026

సమర్థనీయమేనా?

రాజ్యాంగబద్ధ ప్రజాస్వామిక సమాజంలో వీధి నిరసన న్యాయసమ్మతమేనా? ఎన్నికలలో పోటీచేయడానికే ప్రాధాన్యమివ్వడం కాకుండా శాంతియుత, ప్రజాస్వామిక ప్రతిఘటనే ప్రతిపక్షాల పురోగతికి సరైన మార్గమని నేను ఇదే కాలమ్‌లో చేసిన వాదనకు ప్రతిస్పందనగా పలువురు నాకు ఆ ప్రశ్న వేశారు. భారతీయ జనతా పార్టీ ఐటీ సెల్ చీఫ్, దర్బారీ మీడియా యాంకర్-ఇన్-చీఫ్, అధికార పార్టీని సమర్థించే విద్యావేత్తలు నా వాదనపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. ఆ వాదన ప్రజాస్వామ్య వ్యతిరేకమని, రాజ్యాంగ విరుద్ధమని, జాతి-వ్యతిరేకమని తప్పుపట్టారు. అసాధారణంగా జరిగిన యువజనుల నిరసన పాలక పార్టీ వర్గాలకు కలిగించిన నిరుత్సాహం నుంచే ఆ విమర్శలు వచ్చాయనేది స్పష్టం. ప్రజల్లో ప్రగాఢంగా ఉన్న భయసంకోచాలకు తెరదించిన అపూర్వ ప్రజా నిరసన అది. నా వాదనపై వచ్చిన విమర్శల్లో నిజాయితీ లోపించింది. విమర్శకులు చాలా తెలివిగా, తమకు అనుకూలంగా నా వాదనలోని 'శాంతియుత, ప్రజాస్వామిక' అనే పదబంధాన్ని విస్మరించారు. ప్రజల్లో విభేదాలు సృష్టించి, మత సామరస్యాన్ని దెబ్బతీసిన రథయాత్రతో అధికారానికి వచ్చినవారు, న్యాయ, రాజ్యాంగ నియమాలను ఉల్లంఘించినవారు వ్యవస్థలను గౌరవించడం గురించి ఉపన్యాసాలు ఇవ్వడం ప్రారంభించారు. రిజర్వేషన్లను వ్యతిరేకించినవారు, సామాజిక న్యాయ భావననే అంగీకరించనివారు స్వతంత్ర భారతదేశంలో పౌర శాసనోల్లంఘనకు వ్యతిరేకంగా అంబేద్కర్ చేసిన వాదనలను ఉటంకిస్తున్నారు. వాళ్ల విమర్శలు ఇలా ఉన్నాయి: ఒక ప్రజాస్వామిక వ్యవస్థలో ఒక సమస్యను, ఎన్నికైన ప్రజాప్రతినిధులను విస్మరించి, రాజ్యాంగ సంస్థలను ఉపేక్షించి, వీధి నిరసన ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లేందుకు ప్రజలను సమీకరించడం సమర్థనీయమేనా? సమస్యలు, వివాదాలను పరిష్కరించుకునేందుకు రాజ్యాంగ సంస్థలను గౌరవించవలసిన అవసరం లేదా? వీధి నిరసనలు అంటే మూకస్వామ్యాన్ని స్వాగతించడం కాదా? మూకస్వామ్యం ప్రబలమయితే నిర్ణయాలు సహేతుకంగా తీసుకోవడం ఎలా సాధ్యమవుతుంది? మూకస్వామ్యం అరాచకానికి దారితీసి రాజ్యాంగబద్ధ పాలనను అసాధ్యం చేయదా? ఇది సమాజంలోని అణగారిన వర్గాల శ్రేయస్సుకు ఎలా దోహదం చేస్తుంది? ఈ ప్రశ్నలు నిరపాయకరమైనవిగా కనిపిస్తున్నాయి. అయితే వాటిలో లోపాలు ఉన్నాయి. రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్యంలో సంస్థలు సక్రమంగా పనిచేస్తాయనే సునిశ్చిత విశ్వాసంతోనే ఆ ప్రశ్నలు వేయడం జరిగింది. రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్యంలో సంస్థలు, వ్యవస్థలు సక్రమంగా ఉంటాయనేది ఒక మిథ్య. సమీకృతమైన ప్రజలు ఉన్మాద హంతక మూకలు కారు. ఒక ఉమ్మడి లక్ష్యంతో అనియతంగా సమావేశమైన జన బాహుళ్యమది. అలిఖిత నైతిక నియమావళి వారి ప్రవర్తనను నిర్దేశిస్తుంది. దీనిని మరింత వివరంగా చూద్దాం. ఆధునిక ప్రజాస్వామ్యాలు ప్రారంభంకాక ముందు లేదా వాటి తొలిదశలో ప్రజా సమూహాలు అందరికీ ఆమోదయోగ్యమైన, అప్పటికే సంప్రదాయపరంగా ఉన్న హక్కులను, పద్ధతులను అనుసరించేవని చరిత్రకారులు వివరించారు. 18వ శతాబ్దిలో ఇంగ్లాండ్‌లోని పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా అప్పటి ప్రజలు లాభాపేక్షలేని 'నైతిక ఆర్థిక వ్యవస్థ'ను (మోరల్ ఎకానమీ) కోరుకున్నారని ఈపీ థాంప్సన్ వివరించారు. సమష్టి శ్రేయస్సుకు భంగం కలగని రీతిలో ప్రజలు తమ ఆర్థిక, సామాజిక జీవితంలో వ్యవహరించేవారని ఆయన పేర్కొన్నారు. కాబట్టి, పాలనలో ప్రజల భాగస్వామ్యం అన్న భావనను ఉదారవాద ప్రజాస్వామ్యం కొత్తగా ఆవిష్కరించలేదు. సుదీర్ఘకాలంగా ఆచరణలో ఉన్న అసెంబ్లీలు, పిటిషన్లు, ప్రజాసమూహాల ఉమ్మడి నిరసన మొదలైన పద్ధతులను ఆధునిక ప్రజాస్వామ్యాలే వ్యవస్థీకృతం చేశాయి. అందువల్ల, ప్రజాప్రతిఘటన లేదా 'కలహశీల రాజకీయాల'ను ఆధునిక ప్రజాస్వామ్యాలు రూపుమాపలేవు. ప్రజాస్వామ్యం పనిచేసే తీరుతెన్నులలో అవి అంతర్భాగాలు. జవాబుదారీతనంతో కూడిన క్రమబద్ధమైన ప్రజాస్వామిక ఆచరణతో పాటు క్రమపద్ధతిలో లేని సామాన్య ప్రజల ఉమ్మడి కార్యాచరణ కూడా పనిచేసే ప్రజాస్వామ్య సజీవ లక్షణం. నిరసన ప్రదర్శనలు, సమ్మెలు, ధర్నాలు, బాయ్‌కాట్‌లు, శాసనోల్లంఘన మొదలైన అనియత పద్ధతుల రూపేణా తమ డిమాండ్లను ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లేందుకు సామాన్య పౌరులు ప్రయత్నిస్తుంటారు. ప్రజా ఉద్యమాలు ప్రజాస్వామిక వైఫల్యానికి చిహ్నాలు కావని పశ్చిమ యూరోప్‌లో గత అయిదు శతాబ్దాల కాలంలో సామాన్య ప్రజల ఉమ్మడి కార్యాచరణను నిశితంగా అధ్యయనం చేసిన చార్లెస్ టిల్లీ అనే చరిత్రకారుడు అభిప్రాయపడ్డారు. ప్రజాఉద్యమాలు వాస్తవానికి ప్రజాస్వామిక పాలన పరిణామ క్రమంలో ఉద్భవించినవేనని ఆయన అన్నారు. అవి వ్యవస్థ పట్ల శత్రుపూర్వకమైనవి కావు. ప్రజా నిరసనలు తరచూ వ్యవస్థాగత సంస్కరణలకు దారితీస్తాయి. వ్యవస్థల సానుకూల ప్రతిస్పందన ప్రజలు మరింతగా సంఘటితమయ్యేందుకు ఉద్దీపన అవుతుందని చార్లెస్ టిల్లీ నిర్ధారించారు. గ్లోబల్ సౌత్ (ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా) ప్రజాస్వామిక వ్యవస్థల్లో ప్రజాసమీకరణల ప్రత్యేక పాత్రను గుర్తించడం చాలా ముఖ్యం. 20వ శతాబ్దంలో వలసపాలన నుంచి విముక్తమైన చాలా దేశాలు ఉదారవాద ప్రజాస్వామ్యాన్ని అనుసరించాయి. అయితే చాలా దేశాలలో ఆ పాలనా పద్ధతులు ప్రభావశీలంగా అమలయ్యేందుకు అవసరమైన సంస్థాగత ప్రాతిపదికలు బలహీనమైనవి. భారత్ లాంటి ప్రజాస్వామిక సమాజంలో ప్రజా ఉద్యమాలు, నిరసనలు సంస్థాగత లోపాలు, లొసుగులను అధిగమించేందుకు దోహదం చేస్తున్నాయి. భారత్‌లో పెద్ద ఎత్తున ప్రజ్వరిల్లే ప్రజా నిరసనలు సంస్థాగత వైఫల్యాలకు అత్యవసర ప్రతిస్పందనలు కావని, భారత ప్రజాస్వామ్య తార్కికతలో అవి అంతర్భాగాలని దీపేశ్ చక్రవర్తి అన్నారు. సమస్యల పరిష్కారానికి రాజ్య వ్యవస్థపై ఒత్తిడి తెచ్చేందుకు మూకుమ్మడి నిరసనలు అనేవి ప్రభావశీలంగా పనిచేస్తున్నాయి, సందేహం లేదు. అసమానతల సమాజంలో ప్రజా నిరసనలు ప్రజాస్వామ్య పరిపుష్టికి తోడ్పడతాయని, అవి ప్రజాస్వామ్యానికి ప్రతికూలతలు కావని భారత్, బ్రెజిల్, దక్షిణాఫ్రికాలలో ప్రజా ఉద్యమాలను తులనాత్మకంగా అధ్యయనం చేసిన పాట్రిక్ హెల్లర్ అభిప్రాయపడ్డారు. న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద పోటెత్తిన యువజనుల నిరసన అసాధారణ నేపథ్యాన్ని మనం అంగీకరించాలి. వర్తమాన భారతదేశం సాధారణంగా పనిచేస్తున్న ప్రజాస్వామ్యం కాదు. ప్రజాస్వామిక జవాబుదారీతనం, ప్రతిస్పందనాత్మక స్వభావం కనిపించని కాలమిది. అవధులు లేని సంపూర్ణ అధికారాలకు పాలకులు ఆరాటపడుతున్నారు. తమ విధానాలపై ప్రజల అభిప్రాయాలను అలక్ష్యం చేస్తున్నారు. ప్రధాన స్రవంతి మీడియా ప్రభుత్వానికి పూర్తి విధేయత చూపుతోంది. పాలనపై విమర్శలకు ప్రాధాన్యమివ్వడం లేదు. అలాగే రాజ్యాంగబద్ధ సంస్థలూ అధికారపక్షం రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యమిస్తున్నాయి. అవి అంతకంతకూ స్వతంత్ర ప్రతిపత్తిని కోల్పోతున్నాయి. భిన్నాభిప్రాయాల వ్యక్తీకరణకు స్వేచ్ఛ కొరవడుతోంది. ప్రతిపక్షాలను రూపు మాపేందుకు రాజ్యాధికారాలు దుర్వినియోగమవుతున్నాయి. ఎన్నికలు జరుగుతున్నాయి కానీ, అవి ఇంకెంత మాత్రం ప్రజల సంకల్పానికి తార్కాణాలుగా లేవు. ఎన్నికల బరిలోకి దిగిన అన్ని పక్షాలకు సమానావకాశాలు లభించడం లేదు. న్యాయవ్యవస్థ రాజ్యాంగ నిబంధనలను అమలు పరచలేకపోతోంది. అధికారపక్షం ప్రయోజనాలకు అనుకూలంగా వ్యవహరిస్తూ రాజ్యాంగ ప్రమాణాలను పాటించడం లేదు. ఇటువంటి పరిస్థితులలో వీధులలో ప్రజలను సమీకరించి, నిరసన తెలపడమే ప్రజా ఆకాంక్షలను వ్యక్తం చేసేందుకు లభ్యమవుతున్న ఏకైక మార్గం. వీధి నిరసనలు న్యాయబద్ధమైనవి, ప్రజాస్వామ్యయుతమైనవి, సమర్థనీయమైనవి. జంతర్ మంతర్ వద్ద యువజనుల ధర్నా అందుకొక పరిపూర్ణ దృష్టాంతం. తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకు శాంతియుత నిరసన మార్గాన్ని ఎంచుకున్నందుకు ఆ యువజనులకు మనం కృతజ్ఞతలు చెప్పాలి. వారి నిరసన వ్యవస్థపై తిరుగుబాటు కాదు. ప్రజాస్వామిక రాజకీయాలలో విశ్వాసాన్ని అది పునరుజ్జీవింపజేసింది. ఆ యువ ఉద్యమకారులు ప్రజాస్వామ్యానికి హాని చేయలేదు. ప్రజాస్వామ్యాన్ని వారు పునరుద్ధరించారు.

అరుతడి పంటల లో తీసుకోవలసిన సస్యరక్షణ నివారణ చర్యలు

ఎండపల్లి, ఆగస్టు 01 : (ప్రజా కలం ప్రతినిధి) మండలంలోని కొత్తపేట రైతు వేదిక పరిధిలో పలు గ్రామాల రైతులకు వివిధ పంటలలో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలు ఇప్పుడు వేయ వలసిన ఆరుతడి పంటలు ఈ శనివారం రోజున ఎండపల్లి మండలం లో కొత్తపేట, రాజారాంపల్లి, పాతగుడుర్, సూరారం మొదలగు గ్రామల లో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్ర, కో-ఆర్డినేటర్, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎ విజయ్ భాస్కర్ వరి, ప్రత్తి, పసుపు, అనుములూ, కూర గాయలు, మొక్కజొన్న విత్తిన పొలాల లో క్షేత్ర సందర్శనలు నిర్వ హించారు. ఈ సందర్భంగా రైతులకు ఆయా పంటలలో అనుసరించాల్సిన సాగు యాజమాన్య పద్ధతులు మరియు పొలం లో నిలి చిన నీటిని తీసివేయాలని చెప్పారు. వరి నాట్లు వేసే టప్పుడు కాలిబాటలు నిర్వహణ తో పాటు, ముదిరిన మొక్కల పై భాగాన్ని కత్తిరించడం ద్వారా మంచి పెరుగుదల మరియు చీడపీడల నియంత్రణ సాధ్యమవు తుందని వివరించారు. పత్తి పంటలో రసం పీల్చే పురుగుల ఉధృతి గమనించగ, వాటి నివారణ కు ఏసిఫేట్ 1.5 గ్రాముల క్లోరోపైరిఫాస్ 2.0 మీ. లీ. మందులను వేపనూనె 5 మి.లీ. తో 1 లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు ఎమోమెక్టిన్ బెంజోట్ 0.4 గ్రాము మందును 1 లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి మరియు లింగాకర్షక బుట్టల ను ఒక ఎకరాకు10 బుట్టలను పెట్టాలని రైతులకు చెప్పారు. వర్షాల వలన పడినవి కావున రైతులు ఆరుతడి, చిరుధాన్యాలు, కంది, ఆయిల్ పామ్ మరియు కూరగాయ పంటలు కూడా విత్తాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి కమల్ల మహేశ్, వ్యవసాయ విస్తరణ అధికారినీ కళ్యాడపు మౌనిక, లావణ్య, గ్రామ సర్పంచ్ జీ రెడ్డి మహేందర్ రెడ్డి, గోపాల్, రామారావు, మల్లా రెడ్డి, శంకరయ్య, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

మృతురాలి కుమారుడికి ప్రమాద భీమా చెక్కును అందించిన తహసీల్దార్

గొల్లపల్లి ఆగస్టు 01 ప్రజాకలం ప్రతినిధి : గొల్లపల్లి మండల కేంద్రంలోని గాయత్రి బ్యాంక్ లో ఖాతా దారురాలలైనా రెడపాక లచ్చవ్వ ఇటీవల ప్రమాదశవత్తు మరణించగా వారికి సేవింగ్ ఖాతాలో ప్రమాద భీమా కలిగి ఉన్నందున వారి కుమారుడు రెడపాక రాజేందర్ కు శనివారం 2 లక్షల ప్రమాద భీమా చెక్కును బ్యాంకు అధికారులు తహసీల్దార్ మజీద్ చేతుల మీదుగా లబ్ధిదారునికి అందించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ నేరెళ్ళ మునీందర్ మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ రుణాలను సంవత్సరానికి 10.50/□అందిస్తున్నామని బ్యాంక్ ఏటీఎంలో 24 గంటలు నగదును ఉంచి ప్రజల అవసరాలు తీరుస్తున్నామని తక్కువ వడ్డీకే బంగారు ఆభరణాల పై గ్రాముకు అత్యధికంగా 8600 రూపాయలతో రుణాలను అందిస్తున్నామని అన్నారు. వినియోగదారుల సేవ కేంద్రాల ద్వారా బ్యాంకు సేవలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చినట్లుహౌ తెలిపారు. సేవింగ్ తెరిచే వారికి జిరాక్స్, ఫోటోలను బ్యాంకులో ఉచితంగా అందించి సేవింగ్ ఖాతాలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

వ్యాపారస్తులకు వ్యాపార వృద్ధి రుణాలను, కిసాన్ వికాస్ పత్రాలను, పోస్టాఫీస్ డిపాజిట్ల పై కేవలం 0.83 పైసలకు 10/ పి ఏహౌ రేటుకు రుణాసౌకర్యాలను అందిస్తున్నామని వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ కోరారు. ఈ కార్యక్రమంలోహౌ జూనియర్ ఆఫీసర్ బిల్లకూరి విజయ్ కుమార్,ముండ్ల చంద్రశేఖర్, క్లర్క్ చెవినేని మహేష్ తదితరులు పాల్గొన్నారు

కొరుట్ల-మధాపూర్ ఎక్స్ రోడ్డుపై హై లెవల్ బ్రిడ్జికి ప్రతిపాదనలు

ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కృషితో రూ.17 కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వానికి నివేదిక

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఆగస్టు 01 (ప్రజాకలం) నియోజకవర్గంలో వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న రవాణా ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కీలక చర్యలు చేపట్టారు. కొరుట్ల-మధాపూర్ (కల్లూరు-సర్పరాజ్ పూర్) ఎక్స్ రోడ్డులో కిలోమీటర్ 6/4-6 వద్ద ఉన్న వెంటెడ్ కాజ్‌వేపై వరద నీరు ప్రవహించడం వల్ల ప్రతి ఏటా ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో అక్కడ హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

ఎమ్మెల్యే విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న జిల్లా కలెక్టర్, రోడ్లు-భవనాల శాఖ ప్రధాన కార్యదర్శికి అధికారికంగా లేఖ రాసి, సుమారు రూ.17 కోట్ల అంచనా వ్యయంతో హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి పరిపాలనా అనుమతులు మంజూరు చేయాలని ప్రతిపాదన లు పంపారు. ఈ లేఖలో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ చేసిన విజ్ఞప్తిని ప్రత్యేకంగా ప్రస్తావించారు.

ఈ మార్గం జాతీయ రహదారి-63ను కొరుట్ల-రాయికల్ (కల్లూరు-సర్పారాజ్ పూర్) రహదారితో అనుసంధానించే కీలక రహదారి కావడంతో, హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే వర్షాకాలంలో కూడా రాకపోకలు అంతరాయం లేకుండా కొనసాగడంతో పాటు రైతులు,విద్యార్థులు,ఉద్యోగులు, అత్యవసర సేవలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. కొరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, ఈ హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి త్వరలోనే పరిపాలనా అనుమతులు లభించి పనులు ప్రారంభమవు తాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

జఫర్‌గడ్ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

- రెండోసారి అధ్యక్షుడిగా మామిడాల పూర్ణచందర్‌కు బాధ్యతలు

- సేవా కార్యక్రమాలే లక్ష్యమని ప్రతినిధుల ప్రతిజ్ఞ

ఆగస్టు 01 ప్రజా కలం ప్రతినిధి: (జనగాం /జఫర్ ఘడ్) జనగాం జిల్లా జఫర్ ఘడ్ లయన్స్ క్లబ్ 2026-27 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని శుక్రవారం సాయంత్రం ఆర్యవైశ్య భవన్‌లో జరిగిన రెండో ఇన్‌స్టాలేషన్ కార్యక్రమంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గవర్నర్ నరహరి సుధాకర్ రెడ్డి ఆదేశానుసారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ ఇన్‌స్టాలేషన్ ఆఫీసర్ పీడీజీ జాన్ బన్నీ మాట్లాడుతూ, "మానవసేవే మాధవసేవ" అనే స్ఫూర్తితో సభ్యులంతా సమిష్టిగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. 2026-27 కార్యవర్గం సమన్వయంతో ప్రజా సేవలో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యవర్గంలో అధ్యక్షుడిగా మామిడాల పూర్ణచందర్, కార్యదర్శిగా అంచూరి యుగంధర్, ఖజానాదారుగా మెరుగు బాలరాజు, ప్రథమ ఉపాధ్యక్షుడిగా రేవూరి రమేష్, ద్వితీయ ఉపాధ్యక్షుడిగా మంచాల ఎల్లయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తనకు వరుసగా రెండోసారి అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగించిన క్లబ్ సభ్యులందరికీ మామిడాల పూర్ణచందర్ కృతజ్ఞతలు తెలిపారు. సేవా కార్యక్రమాలనే ధ్యేయంగా పెట్టుకొని ఈ ఏడాది మరింత సమర్థవంతంగా ముందుకు సాగుతానని తెలిపారు. ఇన్‌స్టాలేషన్ చైర్మన్‌గా దాంశెట్టి సోమేశ్వర్, కో-చైర్మన్‌గా కర్క నరసింహారెడ్డి, మాస్టర్ చైర్మన్‌గా అదిలాపురం మదన్‌మోహన్ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో లయన్ చొప్పరి సోమయ్య (డీసీటీ), లయన్ డ్యూటీ వెంకటసుబ్బయ్య (ఆర్‌సీ), లయన్ గాజుల రఘు (జెడ్‌సీ), డాక్టర్ మల్లికార్జున్‌తో పాటు క్లబ్ సభ్యులు, ప్రతినిధులు పాల్గొని రెండో ఇన్‌స్టాలేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పెద్ది కుటుంబానికి కాంగ్రెస్ నేతల పరామర్శ

-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి నివాళి

-కుటుంబ సభ్యులకు ఎర్రబెల్లి స్వర్ణ, ఎంపీ డా. కడియం కావ్య ఓదార్పు

ఆగస్టు 1 ప్రజాకలం ప్రతినిధి: (నర్సంపేట)

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతిపట్ల తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

శనివారం నల్లబెల్లిలోని పెద్ది సుదర్శన్ రెడ్డి నివాసానికి చేరుకున్న వారు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే సతీమణి పెద్ది స్వప్నతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు.

పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రజాసేవలో అందించిన సేవలను స్మరించుకుంటూ, ఆయన లేని లోటు తీరనిదని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా దుస్తుల పంపిణీ

వెల్గటూర్, ఆగస్టు 1, ప్రజాకలం ప్రతినిధి :

వెల్గటూర్ మండలంలోని, జగదేవ్ పేట గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న పలువురు విద్యార్థులకు కానిస్టేబుల్ బచ్చల రాజేష్ శనివారం క్రీడా దుస్తులను పంపిని చెశారు. కాగా వాటి విలువ రూ. 10వేలు ఉంటుంది. రాజేష్ గతంలో కూడా ఇక్కడ గల పాఠశాలకు ఎన్నో విధాలుగా ఆర్థిక సహాయం అందజేసినట్లు పాఠశాల సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్ల తిరుపతి, ప్రధానోపాధ్యాయురాలు వనజ, ఉప సర్పంచ్ కొర్రి గంగయ్య, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ , అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బచ్చల స్వామి, సుమన్, ఉపాధ్యాయులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాల్లో తల్లులకు అవగాహన కార్యక్రమం

ఇబ్రహీంపట్నం ఆగస్టు 01(ప్రజా కలం ప్రతినిధి)

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం.అమ్మక్కపేట అంగన్వాడి సెంటర్ లో తల్లిపాల ప్రాముఖ్యత గురించి తల్లులకు సూపర్వైజర్ శోభారాణి. మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టాలి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు పట్టించాలి తల్లిపాల వల్ల కలిగే ఉపయోగాలు గురించి తల్లులకు అవగాహన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామ సర్పంచ్ కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి గ్రామ పంచాయితీ సెక్రెటరీ సరిత ఏఎన్ఎం రాజమణి అనిలా. ఆశ వర్కర్లు వనిత రేణుక అంగన్వాడి టీచర్ నవనీత రామలక్ష్మి పాటు గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నారులు తల్లులు పాల్గొన్నారు.

సమ్మె కు దూరం..విధుల్లో ఫీల్డ్ అసిస్టెంట్ లు

మల్లాపూర్ ఆగస్టు 01 (ప్రజా కలం ప్రతినిధి)

మల్లాపూర్ మండలంలో ఏపీఓలు, టీఏలు, ఈసీలు చేపడుతున్న నిరసన కార్యక్రమాలకు ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎలాంటి సంబంధం లేదని వారు స్పష్టం చేశారు. మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు అందరూ విధుల్లోనే కొనసాగుతూ, తమకు అప్పగించిన పనులను యథావిధిగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఇటీవల వి.బి.జి. రామ్‌జీ సైట్‌లో తమ లాగిన్‌లను మార్చడంతో విధుల నిర్వహణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. వెంటనే సంబంధిత లాగిన్‌లను పునరుద్ధరించి తమకే కేటాయించాలని కోరుతూ ఎంపీవో మహేశ్వర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆందోళన కార్యక్రమాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు భాగస్వాములు కారని, తమ సేవలను నిరంతరం కొనసాగిస్తున్నామని వారు తెలిపారు.

వినతిపత్రం అందజేసిన వారిలో ఫీల్డ్ అసిస్టెంట్లు శ్రీనివాస్, దినేష్, రాకేష్, రాజన్న, సురేష్, కార్తీక్, ప్రవీణ్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి కోనేరులో ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి ఆగస్టు 01(ప్రజా కలం):

పట్టణంలోని ఇందిరానగర్‌కు చెందిన కాంపల్లి పోశయ్య (57) అనే వ్యక్తి, శనివారం ప్రమాదవశాత్తు కోనేరులో పడి మృతిచెందాడు. పోలీసుల వివరాల ప్రకారం, పోశయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నడవలేని స్థితిలో ఉన్నాడు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం సుమారు 11:30 గంటల సమయంలో మెట్‌పల్లిలోని కాశీబాగ్ కోనేరు వద్ద కాలుజారి నీటిలో పడటంతో మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనపై మృతుడి కుమారుడు కాంపల్లి రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మెట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మెట్‌పల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెల్లడించారు.

గంగనాల ప్రాజెక్టుకు ప్రత్యేక తూము ఏర్పాటు చేయాలని వినతి..

మల్లాపూర్, ఆగస్టు 1 (ప్రజా కలం ప్రతినిధి):టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఆదేశాల మేరకు కిసాన్ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి ఆధ్వర్యం లో పోచంపాడు సందర్శనకు వచ్చిన రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబులను కలిసి గంగనాల ప్రాజెక్టుకు ప్రత్యేక తూము ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. గంగనాల ప్రాజెక్టు పరిధిలోని వేములకుర్తి,యామాపూర్,ఫకీర్ కొండాపూర్, మొగిలిపేట, ఓబులాపూర్, సంగెం, శ్రీరాంపూర్, కొత్త ధాంరాజ్‌పల్లి, పాత ధాంరాజ్‌పల్లి, వాల్గొండ గ్రామాల రైతులకు సాగునీరు అందేలా ప్రత్యేక తూము (పైప్‌లైన్) ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వినతిపై సానుకూలంగా స్పందిస్తూ, రైతుల సమస్యను పరిశీలించి త్వరలోనే ప్రత్యేక పైప్‌లైన్ ఏర్పాటు చేసేందుకు చర్యలుతీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, మొగిలిపేట మాజీ వి.డి.ఏ చైర్మన్ మహబూబ్,యూత్ కాంగ్రెస్‌నాయకులు సాగర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక భద్రతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

అమలాపురం, ఆగస్టు 1

సామాజిక భద్రతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అర్హులందరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని మహేష్ కుమార్ తెలిపారు. శనివారం అమలాపురం మండలం భట్నవిల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్ల జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ మొత్తాలను ఆయన చేతుల మీదుగా అందజేశారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సామాజిక భద్రతా కార్యక్రమాల్లో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు క్రమం తప్పకుండా పెన్షన్లు అందిస్తూ వారి జీవనానికి ఆర్థిక భరోసా కల్పిస్తోందని, అదేవిధంగా జిల్లాలో ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్ మొత్తం 193301 లబ్ధిదారులకు గాను 172318 మంది లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు చేయడం జరిగిందన్నారు.జిల్లాలో ఇప్పటివరకు 89.14 శాతం సామాజిక భద్రత పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు పింఛన్ లబ్ధిదారులైన ఎం. రామకృష్ణ , కె. మాచరమ్మ, బి. వెంకటరావు 4000 పెన్షన్ , పి. అనూషకు రూ.6,000 చొప్పున పెన్షన్ మొత్తాలను జిల్లా కలెక్టర్ ఆప్యాయంగా పలకరించి అందజేశారు. నలుగురు లబ్ధిదారులకు కలిపి మొత్తం రూ.18,000 పెన్షన్ మొత్తాన్ని పంపిణీ చేశారన్నారు.సామాజిక భద్రతా పెన్షన్లు అర్హులైన పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితర వర్గాలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్నాయని, పెన్షన్ల ద్వారా లబ్ధిదారులు తమ నిత్యావసరాలను తీర్చుకోవడంతో పాటు కుటుంబంపై ఆధారపడకుండా కొంతమేర ఆర్థిక స్వావలంబన సాధించేందుకు అవకాశం కలుగుతోందని కలెక్టర్ తెలిపారు.అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. గ్రామస్థాయిలో సంక్షేమ పథకాల అమలు తీరును పరిశీలిస్తూ, అర్హులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ ప్రయోజనాలు చేరేలా యంత్రాంగం కృషి చేస్తోందని తెలియజేశారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీతో లబ్ధిదారుల్లో ఆనందం వ్యక్తమైంది. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని పెన్షన్ లబ్ధిదారులు కలెక్టర్ కు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపిఎం పెన్షన్స్ డివిఎల్ అన్నపూర్ణ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రూ.36 లక్షలతో విలేజ్ హెల్త్ క్లినిక్‌కు ఎమ్మెల్యే నానాజీ శంకుస్థాపన

కాకినాడ రూరల్, ఆగస్టు 1

గ్రామ స్వరాజ్య లక్ష్యంతో గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ అన్నారు. శనివారం సూర్యారావుపేటలో 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.36 లక్షల వ్యయంతో నిర్మించనున్న విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్‌కు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలోని మైనర్‌పేటలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ కాకినాడ రూరల్ నియోజకవర్గంలో ఆహ్లాదకరమైన బీచ్‌ను అభివృద్ధి చేస్తూ, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను వేగంగా కల్పించడంతో పాటు క్రీడల అభివృద్ధికి కూడా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మల్లే భాస్కర్, శెట్టి బాబురావు, న్యాయవాది కోమలి కీర్తనజ్యోతి, తెలుగుదేశం పార్టీ నాయకులు కటకంశెట్టి బాబి, నులుకుర్తి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో సతీష్, డిప్యూటీ ఎంపీడీవో ఆంజనేయులు, సూర్యారావుపేట పంచాయతీ కార్యదర్శి దేవి, రాష్ట్ర మత్స్యకార వికాస విభాగం నాయకులు, జనసేన నాయకులు గరికిన సురేష్, ముసలయ్య, మాదాపూర్ తాతాజీ, రాము, శివ, శాండీ తదితరులు పాల్గొన్నారు.

విజయవాడలో వైభవంగా 'లక్ష్మీ నివాస్' వెబ్ సిరీస్ గ్రాండ్ ప్రీమియర్

విజయవాడ, ఆగస్టు 1

నగరంలో 'లక్ష్మీ నివాస్ ' వెబ్ సిరీస్ గ్రాండ్ ప్రీమియర్ వేడుక ఘనంగా జరిగింది. శైలజ థియేటర్‌లో నిర్వహించిన ఈ ప్రీమియర్‌కు సినీ, కళారంగ ప్రముఖులు, నటీనటులు, ప్రేక్షకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సాయి చరణ్ క్రియేషన్స్ పతాకంపై రూపొందిన లక్ష్మీ నివాస్ వెబ్ సిరీస్ గ్రాండ్ ప్రీమియర్‌ను ఘనంగా నిర్వహించారు. వరద ప్రసాద్ కుమార్ సమర్పణలో రూపొందిన ఈ సిరీస్‌కు సాయి చరణ్ దర్శకత్వం వహించగా, హేతన్య తన్వి నిర్మాతగా వ్యవహరించారు. వెన్నెల కుమార్ సంగీతం అందించారు.ఈ వెబ్ సిరీస్‌లో ప్రశాంత్ కుమార్ హీరోగా నటించగా, ఐరా ప్రహాస్, బబిత హీరోయిన్లుగా నటించారు. తక్షర, రవితేజ, వంశీ, కిరణ్, రాజేష్ ఆనంద్, రమేష్, శ్రీ ప్రేమ్ కుమార్, నాని, ప్రకాష్, నరేష్, కిరణ్ కుమార్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.ప్రతి ఇంట్లో కనిపించే కుటుంబ బంధాలు, అన్నాచెల్లెళ్ల అనుబంధం, జీవితంలో ఎదురయ్యే సంఘర్షణలను హృద్యంగా చూపిస్తూ ఈ వెబ్ సిరీస్‌ను రూపొందించారు. ఇప్పటికే మూడు ఎపిసోడ్‌లు

విడుదల కాగా, నాలుగో ఎపిసోడ్‌ను ప్రత్యేకంగా థియేటర్‌లో ప్రీమియర్‌గా ప్రదర్శించారు.

కార్యక్రమంలో పాల్గొన్న నటీనటులు తమ అనుభవాలను పంచుకుంటూ, ప్రతి కుటుంబం ఈ కథతో అనుసంధానం అవుతుందని తెలిపారు. తెలుగు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్, ఫిలిం చాంబర్ ప్రతినిధులు స్థానిక కళాకారులకు మరిన్ని అవకాశాలు కల్పించాలని కోరారు. ప్రదర్శన అనంతరం ప్రేక్షకులు వెబ్ సిరీస్‌ను ప్రశంసిస్తూ, కథ , నటన, విజువల్స్ ఎంతో ఆకట్టుకున్నాయని, రాబోయే ఎపిసోడ్‌ల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని తెలిపారు.

గోదావరి ముంపు ప్రాంతాల్లో కలెక్టర్ దినేష్ కుమార్ క్షేత్రస్థాయి పర్యటన

కూనవరం, ఆగస్టు 1

గోదావరి నది పరివాహక ప్రాంతాలలో ఎగువ ప్రాంతాల నుంచి వరద ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ శనివారం క్షేత్రస్థాయిలో పర్యటించారు.

కూనవరం మండలం పండ్రాజుపల్లి నుండి కోతులగుట్ట వరకు ఉన్న ముంపు ప్రభావిత ప్రాంతాలను ట్రాక్టర్ పై వెళ్లి పరిశీలించి, అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా అంచనా వేశారు.

ఈ పర్యటనలో చింతూరు సబ్ కలెక్టర్ శుభం నొక్వల్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ముంపు ప్రాంతాల్లో ప్రజల భద్రత,

తాగునీరు, ఆహారం, పునరావాసం వంటి అంశాలపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.

వరదల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ యంత్రాంగం మరియు డిజాస్టర్ మేనేజ్మెంట్ సంస్థలు జారీ చేసే హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. నది పరివాహక ప్రాంతాల ప్రజలు అనవసరంగా ముంపు ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్థానిక అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

యు.ఎల్.సి అర్జీలపై అభ్యంతరాలు స్వీకరణకు నేడు ఆఖరు తేదీ

గుంటూరు, ఆగస్టు 1

సీలింగ్ భూములు క్రమబద్ధీకరణ అర్జీలపై అభ్యంతరాలు ఉంటే ఆగస్టు 2వ తేదీ లోగా లిఖిత పూర్వకంగా సమర్పించాలని అర్బన్ ల్యాండ్ సీలింగ్ అధికృత అధికారి జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ కోరారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పట్టణ భూ పరిమితుల చట్టము, 1970 ప్రకారము ప్రభుత్వ పరిధిలోకి వచ్చిన సీలింగ్ భూములు, మిగులు భూములు క్రమబద్ధీకరణ చేసుకొనుటకు ప్రభుత్వము జారీ చేసిన ఉత్తర్వులు ప్రకారం దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. సీలింగ్ భూములు క్రమబద్ధీకరణ చేసుకొనే అర్జీదారులు వారి ఆధీనములో వున్న సీలింగ్ భూములను క్రమబద్ధీకరణ చేసుకొనుటకు దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. దాఖలు చేసిన అర్జీలను విచారణ చేసి జిల్లా కలెక్టరు మరియు చైర్మన్, జిల్లా స్థాయి పరిశీలనా కమిటీ, అర్బన్ ల్యాండ్ సీలింగ్ ఆమోదముతో ప్రధాన కమీషనరు, భూ పరిపాలన వారికి పంపడం జరుగుతుందన్నారు. 170 మంది అర్జీదారులు దరఖాస్తులు సమర్పించారని చెప్పారు. అర్జీదారులు దాఖలు చేసిన ఆర్జీల వివరాలను ప్రజల పరిశీలనార్థము జిల్లా అధికారిక వెబ్ సైట్ లో పొందుపరచడం జరిగిందన్నారు. అర్జీదారులు దాఖలు చేసిన ఆర్జీల విషయమై ఎవరికైనా ఏదేని అభ్యంతరాలు ఉంటే జాయింట్ కలెక్టరు మరియు అధీకృత అధికారి, అర్బన్ ల్యాండ్ సీలింగ్ కార్యాలయంలో ఆదివారం, ఆగస్టు 2వ తేదీ లోగా లిఖిత పూర్వకంగా సమర్పించాలని కోరారు.

డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై రాజకీయ పార్టీల సహకారం అవసరం: డీఆర్ఓ

గుంటూరు, ఆగస్టు 1

డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో ఉన్న తప్పులు, లోపాలను సరిదిద్దుకునేందుకు రాజకీయ పార్టీలు, ఓటర్లు కు నెలరోజుల పాటు లభించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కె. ఖాజావలి కోరారు. శనివారం కలెక్టరేట్‌లో డ్రాఫ్ట్ ఎలక్ట్రోరల్ జాబితాపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

డ్రాఫ్ట్ ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా, అనర్హుల పేర్లు తొలగించేలా రాజకీయ పార్టీలు ఎన్నికల అధికారులకు సహకరించాలని కోరారు. ఓటరు జాబితాలో పేర్లు చేర్పించడం, తొలగించడం, సవరణలు, చిరునామా మార్పులు వంటి అంశాలకు సంబంధించి దరఖాస్తులను నిర్ణీత గడువులోగా సమర్పించాలని సూచించారు.

ప్రతి నియోజకవర్గానికి త్వరలో 20 మంది అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్లను నియమించనున్నట్లు డీఆర్ఓ తెలిపారు. వారి ద్వారా ప్రత్యేకంగా క్షేత్రస్థాయిలో దరఖాస్తుల పరిశీలన, ఓటరు జాబితా సవరణలు వేగవంతంగా చేపడతామని చెప్పారు. అక్టోబర్ 3 నాటికి పూర్తిస్థాయిలో స్వచ్ఛమైన, పారదర్శకమైన ఓటరు జాబితాను సిద్ధం చేయడమే లక్ష్యమని, ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు నిర్మాణాత్మక సహకారం అందించాలని డీఆర్ఓ విజ్ఞప్తి చేశారు.

సమావేశంలో టీడీపీ తరఫున శివరామయ్య, బీజేపీ తరఫున సుబ్బారావు, ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున సేవాకుమార్, జనసేన పార్టీ నుండి త్రినాథ్, వైఎస్సార్‌సీపీ తరఫున పిచ్చిరెడ్డి, బీఎస్పీ తరఫున వాసు, కాంగ్రెస్ తరఫున బ్రహ్మయ్య పాల్గొని పలు సూచనలు అందచేశారు.

బిజీ పర్యటనలోనూ ప్రజా సంక్షేమానికే ప్రథమ ప్రాధాన్యం

యుద్ధప్రాతిపదికన నిడదవోలు బస్టాండ్‌లో నిలిచిన వరద నీటి తొలగింపు

ప్రజా సమస్యలపై మంత్రి దుర్గేష్ తక్షణ స్పందనపై ప్రయాణికుల హర్షం

నిడదవోలు, ఆగస్టు 1

ఎంతటి బిజీ షెడ్యూల్‌లో ఉన్నా ప్రజా సమస్యల పట్ల తక్షణమే స్పందించి పరిష్కరించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మరోసారి నిరూపించారు.శనివారం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బిజీగా ఉన్నప్పటికీ నిడదవోలు బస్టాండ్‌లో భారీ వర్షాల కారణంగా ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి తెలిసిన వెంటనే ఆయన త్వరితగతిన స్పందించారు. సమస్య తీవ్రతను గ్రహించిన మంత్రి దుర్గేష్ వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, అత్యవసర ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మంత్రి దుర్గేష్ స్పందనతో

అధికారులు తక్షణమే రంగంలోకి దిగి, మోటార్ల సహాయంతో నిలిచిన వర్షపు నీటిని బయటకు పంపించి ప్రయాణికులకు ఉపశమనం కలిగించారు.ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు స్పందించడం నా ప్రాథమిక బాధ్యత. నేను ఎక్కడ ఉన్నా ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటుందని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ వ్యాఖ్యానించారు. గోదావరికి వరదల నేపథ్యంలో ప్రజలు, రైతాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రజా సమస్యలపై మంత్రి కందుల దుర్గేష్ చూపిన తక్షణ స్పందన మరియు సమర్థవంతమైన పనితీరు పట్ల నిడదవోలు నియోజకవర్గ ప్రజలు, ప్రయాణికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

రావిమెట్ల లో రెండేళ్ల నమ్మకం-అభివృద్ధి ఇంటింటి ప్రచారం

నిడదవోలు రూరల్, ఆగస్టు 1

కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ప్రజలందరికీ సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు అన్నారు. శనివారం నిడదవోలు మండలం కోరుమామిడి రావిమెట్ల గ్రామాల్లో కూటమి ప్రభుత్వం 2 ఏళ్ల నమ్మకం–అభివృద్ధి సంక్షేమాన్ని తెలియజేస్తూ డోర్ టూ డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ను ప్రజలకు వివరించి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బూరుగుపల్లి శేషారావు మాట్లాడుతూ గత రెండేళ్లలో రాష్ట్రంలో నియోజకవర్గంలో కోట్ల విలువైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ ప్రతి ఇంటికీ అభివృద్ధి ఫలాలు, ప్రతి కుటుంబానికీ

సంక్షేమం అందేలా కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం లో మండల టిడిపి అధ్యక్షులు వెలగన సూర్యారావు, కోరుమామిడి గ్రామ టిడిపి అధ్యక్షుడు కరుటూరి రామచంద్రం, రాష్ట్ర వ్యవసాయ శాఖ మిషన్ డైరెక్టర్ కోరశిఖ చంద్రమౌళి, నిడదవోలు పట్టణ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు తో సహా పలువురు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

అపూర్వ అభివృద్ధి ఘట్టంలో భాగస్వామినవడం గొప్ప మధురానుభూతి': ప్రత్తిపాటి

నిడదవోలు రూరల్, ఆగస్టు 1

ఉత్తరాంధ్ర అభివృద్ధి చరిత్రలో చిరస్మరణీయ మధుర ఘట్టంగా నిలిచిన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవ వేడుకలు, కార్యక్రమాల నిర్వహణ ఏర్పాట్లలో భాగస్వామిని కావడం మాటలకందని ఒక గొప్ప మధురానుభూతి అని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. భోగాపురంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ ఏర్పాట్లలో భాగంగా గత రెండురోజులు విజయనగరంలో పర్యటించిన ప్రత్తిపాటి, శనివారం ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. టీడీపీ అధిష్టానం తనకు అప్పగించిన బాధ్యతలకు సంపూర్ణ న్యాయం చేసిన ప్రత్తిపాటి.. విజయనగరం నుంచి ప్రారంభోత్సవ వేడుకలకు తరలివచ్చిన వేలమంది ప్రజలకోసం ఏర్పాటు చేసిన భోజన, తాగునీటి సదుపాయాలను, స్థానిక కూటమి నాయకులతో కలిసి స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించారు. విమానాశ్రయ ప్రారంభోత్సవ వేడుకలకు తరలి వచ్చిన మహిళలు, యువకులతో ప్రత్తిపాటి ప్రత్యేకంగా మాట్లాడారు. భోజనం ఎలా ఉందని ప్రశ్నించిన ప్రత్తిపాటి.. వారికి కొసరి కొసరి ఆహార

పదార్థాలు వడ్డించారు. కడుపునిండా తిని, క్షేమంగా ఇళ్లకు చేరుకోవాలని సూచించారు. అనంతరం భోజనం రుచి చూసిన ప్రత్తిపాటి బాగుందని, ఉత్తరాంధ్ర వంటకాలతో తమ మనసులు గెలుచుకున్నారని నిర్వాహకుల్ని అభినందించారు. కార్యక్రమానంతరం ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం సుదీర్ఘకాలం అధికారంలో ఉంటే ప్రజలు భవిష్యత్ లో ఇంతకు రెట్టింపు అభివృద్ధిని చూడవచ్చని, కొందరు అవకాశవాద రాజకీయ నాయకులు, రాష్ట్ర విచ్ఛిన్నం కోసం పనిగట్టుకొని చేసే దుష్ప్రచారాన్ని నమ్మవద్దని ప్రత్తిపాటి హితవుపలికారు. విమానాశ్రయ నిర్మాణాన్ని అడ్డుకుంటాము... కోర్టుల్లో కేసులు వేస్తామని రైతుల్ని రెచ్చగొట్టిన వారు.. ఇప్పుడు నిస్సిగ్గుగా తామే అంతా తమ గొప్పేనని చెప్పుకుంటున్నారని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. ఉత్తరాంధ్ర వాసులు తమ ప్రాంతంలో గొడ్డలిపార్టీకి భవిష్యత్ లేకుండా చేయాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం, ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ వాణిజ్య, పారిశ్రామిక, పర్యాటక రంగాలతో మరింత సమర్థంగా అనుసంధానించే కీలక మౌలిక ప్రాజెక్ట్ గా నిలుపుతుందని ప్రత్తిపాటి ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రజలకు అందుబాటులో నాణ్యమైన బియ్యం: ఎమ్మెల్యే ధూళిపాళ్ల

పొన్నూరు, ఆగస్టు 1

మార్కెట్లో బియ్యం ధరలు పెరిగిన కారణంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు తక్కువ ధరలకు నాణ్యమైన బియ్యాన్ని అందించేందుకు అందించటం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తెలిపారు పొన్నూరు ఏరియా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో స్థానిక రైతు బజార్ నందు తక్కువ ధరలకు నాణ్యమైన బియ్యాన్ని అందించే స్టాల్ ను శనివారం ఆయన ప్రారంభించారు ఈ స్టాల్ నందు మార్కెట్లో 62 రూపాయలుగా ఉన్న స్టీమ్ బి పి టి బియ్యాన్ని 52 రూపాయల కు రా బి పి టి బి పిటి 58 రూపాయలుగా ఉన్న బియ్యాన్ని 50 రూపాయలకు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ బియ్యం కౌంటర్ల ద్వారా మధ్య తరగతి పేద ప్రజలకు అందుబాటులోకి బియ్యాన్ని అందుబాటు ధరలకు అందించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బివి చౌదరి సభ్యులు తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నోటి ఆరోగ్యం బాగుంటే మన శరీర ఆరోగ్యం బాగుంటుంది: డాక్టర్ అడ్డాల

కాకినాడ రూరల్, ఆగస్టు 1

స్థానిక అడబాల ట్రస్ట్ వద్ద డా అడ్డాల ఆధ్వర్యంలో నోటి ఆరోగ్యం పట్ల మహిళల కు అవగాహన కల్పించారు,అనంతరం టూత్ బ్రష్ లు, టూత్ పేష్టు పంపిణీ చేసారు. డా అడ్డాల మాట్లాడుతూ "భారతీయ పీరియోడాంటాలజీ పితామహుడైన డాక్టర్ జి. బి. శంఖవాకర్ జయంతి సందర్భంగా ఈ రోజును 'ఓరల్ హైజీన్ డే'గా జరుపుకుంటారని, నోటి ఆరోగ్యానికి రోజుకు రెండుసార్లు బ్రష్ చేయడం, ఉదయం మరియు రాత్రి నిద్రపోయే ముందు క్రమం తప్పకుండా దంతాలను తప్పకుండా బ్రష్ చేయడం, మంచి పరిశుభ్రత అలవాట్లను పాటించడం ద్వారా నోటిని శుభ్రంగా, వ్యాధులు మరియు ఇతర సమస్యలు (ఉదా. దుర్వాసన) లేకుండా ఉంచుకోవడం. అత్యంత సాధారణ దంత వ్యాధులు దంత క్షయం (కుహరాలు , దంత కావిటీస్) మరియు చిగుళ్ల వ్యాధులు, జింజివైటిస్ మరియు పీరియాడోంటైటిస్ ఉన్నాయని, ఫ్లోరైడ్ కలిగిన టూత్‌పేస్ట్‌తో రోజుకు కనీసం రెండుసార్లు బ్రష్ చేయాలని, దంతాల మధ్య శుభ్రపరచడాన్ని ఇంటర్‌డెంటల్ క్లీనింగ్(ఫ్లాసింగ్) అంటారు మరియు ఇది టూత్ బ్రషింగ్ అంత ముఖ్యమైనదని, ఎందుకంటే టూత్‌బ్రష్ దంతాల మధ్యకు చేరలేదు మరియు అందువల్ల దంతాల ఉపరితలం నుండి సుమారు 50% ఫలకాన్ని మాత్రమే తొలగిస్తుంది.

ఇంటర్‌డెంటల్ క్లీనింగ్ కోసం ఫ్లాస్ , ఇంటర్‌డెంటల్ బ్రష్‌లతో సహా అనేక సాధనాలు అందుబాటులో ఉన్నాయని, పెద్దవారిలో పళ్ళు ఊడిపోవడానికి కనీసం మూడింట ఒక వంతు తీవ్రమైన చిగుళ్ళ వ్యాధే కారణం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వర రావు, మహిళలు పాల్గొన్నారు.

నిమ్మల సుబ్బయ్య కుంట తండా పాఠశాల ను సందర్శించిన ఎంఇఓ

బొల్లాపల్లి, ఆగస్టు 1

మండలం లోని గుమ్మనంపాడు పంచాయతీ పరిధిలో గల నిమ్మల సుబ్బయ్య కుంట తండా పాఠశాల ను మండల విద్యాశాఖాధికారి జి . చిన్నప రెడ్డి శనివారం సందర్శించారు. పాఠశాలలో రికార్డు లను తనిఖీ చేశారు. అలాగే మధ్యాహ్న భోజనంను పరిశీలించి, మెనూ ప్రకారం అమలు చేయాలన్నారు. పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయు డు వినోద్ కు సమయపాలన పాటించాలని సూచించారు.పాఠశాల లో ఉన్న 13 మంది విద్యార్థులకు చక్కగా బోధించాలని చెప్పారు. అంతకు ముందు మేళ్ళవాగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల స్టాఫ్ మీటింగ్ నిర్వహించి విద్యార్థుల తల్లి దండ్రుల పోన్ల లో లీప్ యాప్ డౌన్ లోడ్ చేయించడం నూరు శాతం పూర్తి చేయాలని కోరారు.ఆయన వెంట మేళ్ళవాగు క్లస్టర్ రిజర్వ్ మొబైల్ టీచర్ రామ్మూర్తి నాయక్ ఉన్నారు.

పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఫించన్లు: డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి

నిడదవోలు, ఆగస్టు 1

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం వృద్ధులు, వితంతువులు, వికలాంగులు తదితర అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతోందని నిడదవోలు జనసేన పార్టీ నాయకులు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అన్నారు.ప్రతి నెలా ఒకటో తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ అందించే కార్యక్రమంలో భాగంగా, పార్టీ ఆదేశాలు మరియు రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ సూచనల మేరకు శనివారం నిడదవోలు పట్టణంలోని పలు వార్డుల్లో నిర్వహించిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారులకు పెన్షన్ అందజేసిన డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ, పెన్షన్ అందుకున్న వృద్ధులు, వితంతువులు, వికలాంగుల ముఖాల్లో కనిపించిన ఆనందం ఎంతో సంతృప్తి నిచ్చిందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ వారి నిత్యావసరాలకు అండగా నిలుస్తూ, గౌరవప్రదమైన జీవనానికి తోడ్పడుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తితో పాటు జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, అభిమానులు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అందుబాటులో ప్రత్యామ్నాయ రహదారులు

చింతూరు, ఆగస్టు 1

ఇప్పటివరకు 3 రహదారి అవరోధాలు (రోడ్ బ్లాక్స్) గుర్తించబడ్డాయి. ప్రభావిత గ్రామాలన్నింటికీ రాకపోకలకు ప్రత్యామ్నాయ రహదారులు అందుబాటులో ఉన్నాయి. అయితే ఏజీ కొడేరు వడ్డిగుంపు హాబిటేషన్ నాలుగు వైపులా ముంపులో చిక్కుకుంది. ఆ ప్రాంతంలో 32 కుటుంబాలు ప్రభావితమయ్యాయి; వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు కొనసాగుతున్నాయి. చింతూరు--ముకునూరు రహదారి (సోకులేరు వాగు) రహదారి తెగిపోవడంతో 14 గ్రామాలు ప్రభావితమయ్యాయి. ఆ ప్రాంతంలో 15 గర్భిణులు గుర్తించగా, 14 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. తరలించిన వారిలో 5 మంది ఆస్పత్రి/బర్త్ వెయిటింగ్ హాల్‌కు, 9 మంది బంధువుల ఇళ్లకు పంపించారు; మరో గర్భిణి బీసీఎం ఆస్పత్రికి తరలింపులో ఉంది. చుటూరు రహదారి (చీకటి వాగు): రహదారి మూసుకుపోయి 1 గ్రామం ప్రభావితమైంది. ఆ గ్రామానికి ప్రత్యామ్నాయ రహదారి సౌకర్యం ఉంది; 3 మంది గర్భిణులను ఇంకా తరలించాల్సి ఉంది.

కల్లేరు రహదారి: రహదారి మూసుకుపోయి 5 గ్రామాలు ప్రభావితమయ్యాయి. ఆ ప్రాంతానికి ప్రత్యామ్నాయ రహదారి, పడవల సౌకర్యం ఏర్పాటు చేశారు. గుర్తించిన 2 గర్భిణులను ఇప్పటికే సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మొత్తంగా ప్రభావిత గ్రామాల్లో రాకపోకలు కొనసాగేందుకు, గర్భిణుల సురక్షిత తరలింపుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.

పింఛన్ల పంపిణీలో యార్డు చైర్మన్ కరిముల్లా

చిలకలూరిపేట, ఆగస్టు 1

పట్టణంలోని 34వ వార్డులో శనివారం 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా హాజరై లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అత్యంత పారదర్శకంగా చేరేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. అనంతరం స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన, ప్రజా సంక్షేమానికే ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, క్లస్టర్ ఇంచార్జి మద్దిబోయిన శివ, పట్టణ టీడీపీ నాయకులు షేక్ అజారుద్దీన్, స్థానిక నాయకులు మోతీ బాయి, అంజి నాయక్, సాంబశివ నాయక్, అఖిల, అంజి, జంగా సురేష్, గోవింద్ నాయక్‌లతో పాటు సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

నీట్- యూజీ 2026 కౌన్సెలింగ్‌కు షెడ్యూల్ ఖరారు

ఆగస్టు 4 నుంచి తొలి విడత కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం

డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉప కులపతి పులాల చంద్రశేఖర్

విజయవాడ, ఆగస్టు 1

నీట్-యూజీ 2026 ప్రవేశాలకు సంబంధించి అఖిల భారత కోటా, డీమ్డ్ యూనివర్సిటీలు, కేంద్ర విశ్వవిద్యాలయాలు, రాష్ట్ర కోటా కౌన్సెలింగ్‌కు సంబంధించిన షెడ్యూల్ ఖరారైందని డా. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉప కులపతి పులాల చంద్రశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు కౌన్సెలింగ్ ప్రక్రియకు సంబంధించిన తేదీలను గమనించి, నిర్దేశిత గడువులో అవసరమైన ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. నీట్-యూజీ 2026లో తొలి విడత అఖిల భారత కోటా కౌన్సెలింగ్ ఆగస్టు 4 నుంచి 17వ తేదీ వరకు నిర్వహించనున్నారన్నారు. అఖిల భారత కోటాలో చేరిన అభ్యర్థుల వివరాల ధృవీకరణ ఆగస్టు 23న జరుగుతుందన్నారు. రాష్ట్ర కౌన్సెలింగ్ ప్రక్రియ ఆగస్టు 13 నుంచి 22వ తేదీ వరకు కొనసాగనుండగా, చేరిన అభ్యర్థుల వివరాల రాష్ట్రస్థాయి ధృవీకరణ ఆగస్టు 29న నిర్వహించనున్నారన్నారు. తొలి విడత అఖిల భారత కోటా కౌన్సెలింగ్‌లో చేరేందుకు ఆగస్టు 22, 2026 చివరి తేదీ కాగా, రాష్ట్ర కౌన్సెలింగ్‌కు సంబంధించి చేరికకు ఆగస్టు 28, 2026 చివరి తేదీగా నిర్ణయించారన్నారు. రెండో విడత కౌన్సెలింగ్ అఖిల భారత కోటాలో ఆగస్టు 24 నుంచి సెప్టెంబర్ 2 వరకు, రాష్ట్ర కోటాలో ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 8 వరకు

నిర్వహించనున్నారన్నారు. రెండో విడతలో చేరేందుకు అఖిల భారత కోటాలో సెప్టెంబర్ 8, రాష్ట్ర కోటాలో సెప్టెంబర్ 14 చివరి తేదీలుగా నిర్ణయించారన్నారు. మూడో విడత కౌన్సెలింగ్ అఖిల భారత కోటాలో సెప్టెంబర్ 10 నుంచి 18 వరకు, రాష్ట్ర కోటాలో సెప్టెంబర్ 16 నుంచి 26 వరకు నిర్వహించనున్నారన్నారు. మూడో విడతలో చేరేందుకు అఖిల భారత కోటాలో సెప్టెంబర్ 26, రాష్ట్ర కోటాలో అక్టోబర్ 1 చివరి తేదీలుగా ఉన్నాయన్నారు. స్ట్రే వేకెన్సీ రౌండ్ అఖిల భారత కోటాలో సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 3 వరకు, రాష్ట్ర కోటాలో అక్టోబర్ 3 నుంచి 5 వరకు నిర్వహించనున్నారు. ఈ రౌండ్‌లో కేటాయించిన అభ్యర్థులు అక్టోబర్ 10, 2026లోపు చేరాల్సి ఉంటుంది. నీట్ - యూజీ 2026 ద్వారా యూజీ కోర్సుల్లో విద్యా సంవత్సరం సెప్టెంబర్ 8, 2026 నుంచి ప్రారంభంకానుందన్నారు. కౌన్సెలింగ్ ప్రక్రియకు సమయం పరిమితంగా ఉన్నందున, షెడ్యూల్‌ను సమర్థవంతంగా అమలు చేసేందుకు అన్ని శనివారాలు, ఆదివారాలు, గెజిటెడ్ సెలవు దినాలను కూడా పని దినాలుగా పరిగణించాలని అన్ని సంబంధిత వైద్య కళాశాలలు, సంస్థలకు సూచించినట్లు ఉప కులపతి పి. చంద్రశేఖర్ ఆ ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు కౌన్సెలింగ్‌కు సంబంధించిన ప్రతి దశలోనూ నిర్దేశిత తేదీలను తప్పనిసరిగా పాటించాలని, గడువు ముగిసిన తర్వాత అవకాశాలు పరిమితమయ్యే అవకాశం ఉన్నందున ముందుగానే అవసరమైన ధ్రువపత్రాలు, ఇతర వివరాలను సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

మాచర్ల, ఆగస్టు 1

సమస్యాత్మక గ్రామమైన వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామాన్ని గురజాల డిఎస్పి మహేశ్వర రావు శనివారం రాత్రి సందర్శించి ప్రజలతో మాట్లాడారుడిఎస్పిఉమామహేశ్వరరావుమాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ చర్యలలో భాగంగా సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు సామాన్య ప్రజలకు ఇబ్బందులకు గురి చేసే వారిని గుర్తించి చర్యలు తీసుకొనబోతున్నట్లు హెచ్చరించారు గుండ్లపాడు గ్రామం నందు రౌడీ షీటర్లు,ట్రబుల్ మాంగర్స్,పాత కేసులలోని నిందితులపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసినట్లుతెలిపారు. గ్రామంలో తిరుగుతూ ప్రజలతో సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.గతంలో గ్రామంలో జరిగినటువంటి రాజకీయ హత్యలకు సంబంధించి ప్రజలతో సమావేశమై అడిగి తెలుసుకొన్నారు. గ్రామంలోని యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. రాబోవు స్థానిక ఎన్నికల సందర్భంగా గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా గ్రామాన్ని

సందర్శించడం జరిగినట్లు తెలిపారు. పాత కేసుల నిందితులతో సమావేశమై పాతపంథా కొనసాగించకుండా సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. గ్రామంలో అకారణంగా గొడవలు సృష్టిస్తే సహించేది లేదని గ్రామంలో ఏ చిన్న సమస్య ఉన్న పోలీసులదృష్టికి తీసుకురావాలని, గోడవల సృష్టించే వారి మీద ఉన్నతాధికారుల ఆదేశానుసారం చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో కొత్త వ్యక్తుల సంచారం ఉన్న, అనుమానిత వ్యక్తుల సంచారం ఉన్న ఎడల వెంటనే సంబంధిత పోలీసు అధికారులకుతెలియపరచాలని, గ్రామంలో ప్రశాంత వాతావరణంలోసహకరించాలని ప్రజలను కోరారు.

ఈశ్వర్ చిట్ ఫండ్ ఎదుట బాధితుల ఆందోళన

నరసరావుపేట, ఆగస్టు 1

స్థానిక అరండల్ పేటలోని ఈశ్వర్ చిట్ ఫండ్ లో చిట్టీ పూర్తిగా కట్టినా కూడా, సంస్థ యాజమాన్యం తమకు నగర చెల్లింపులను చెల్లించడం లేదని శనివారం చిట్ ఫండ్ కార్యాలయం ఎదుట బాధితులు ధర్నా చేపట్టారు. రోడ్డుపై బైఠాయించి, తమకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ఫిరంగిపురంకు చెందిన బాధితుడు మాట్లాడుతూ, 2019లో తాను రూ.25 లక్షల చిట్టీ వేశానని తెలిపాడు. చిట్టి పాట పాడిన వెంటనే నగదు చెల్లించడం జరుగుతుందని చిట్ ఫండ్ సంస్థ డైరెక్టర్ సర్తాజ్ అలీ చెప్పడంతో తాను నమ్మి చిట్టి కట్టి పూర్తిగా కట్టి రెండున్నర సంవత్సరాలు అయినా ఇంతవరకు తనకు అమౌంట్ అందించలేదని చెప్పాడు. సర్తాజ్ అలీ ప్రస్తుతం లండన్ లో ఉన్నాడని ఈ విషయమై అతని తండ్రిని అడగగా నువ్వు డబ్బులు నాకు కట్టలేదని, నోటికి వచ్చినట్లు తనను దుర్భాషలాడాడని ఆరోపించాడు. చిట్టి డబ్బులు అడిగి అడిగి ఇటీవల మా నాన్న ఇటీవల చనిపోవడం జరిగిందని తెలిపాడు. ఇటీవల జిల్లా పోలీసు

కార్యాలయంలో జరిగే గ్రీవెన్స్ లో కూడా అర్జీని అందజేయడం జరిగిందన్నాడు. మరో బాధితుడు 47 నెలలు చిట్టి కట్టినా కూడా ఇంతవరకు తనకు రావాల్సిన నగదును చెల్లించడం లేదని, ఇదేమని అడిగితే బౌన్సర్స్ చేత కొట్టిస్తానని బెదిరిస్తున్నాడని వాపోయాడు. ప్రభుత్వం కలగజేసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు.

అభివృద్ధి ప్రాజెక్టులపై రాజకీయాలు సరికావు: ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

నరసరావుపేట, ఆగస్టు 1

భోగాపురం ఎయిర్పోర్ట్ వంటి అభివృద్ధి ప్రాజెక్టులపై రాజకీయాలు సరికాదని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. ప్రతిపక్ష నేత జగన్ పర్యటనలు వ్యవస్థలను దెబ్బతీసేలాగా ఉంటున్నాయని, ఇప్పటికైనా వైసిపి గొడ్డలివేటు రాజకీయాలు మానాలని సూచించారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే అరవిందబాబు పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించి లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు గత రెండేళ్లుగా ప్రతి నెలా ఒకటో తేదీన ఎలాంటి ఆలస్యం లేకుండా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రం ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి పనులను సమాంతరంగా కొనసాగించడం కూటమి ప్రభుత్వ ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది సమన్వయంతో ఈ కార్యక్రమం విజయవంతంగా అమలవుతోందని చెప్పారు. భోగాపురంలో నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం రాష్ట్రానికి చారిత్రాత్మక ఘట్టమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్

కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో సంక్షేమంతో పాటు మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని చెప్పారు. అమరావతి రాజధాని అభివృద్ధి, సీడ్ యాక్సిస్ రోడ్ నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పూర్తి, రాష్ట్రవ్యాప్తంగా రహదారి మౌలిక వసతుల విస్తరణ వంటి అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు. కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

13 మందికి విడో పెన్షన్ల పంపిణీ

పొన్నూరు, ఆగస్టు 1

గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని పొన్నూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మండల పరిధిలోని 13 మంది స్పౌస్ (విడో) పెన్షన్లను పంపిణీ చేశారుఈ సందర్భంగా ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పెన్షన్ తీసుకునే వ్యక్తి చనిపోతే వెంటనే వారి భార్య కు ఆ పెన్షన్ బదిలీ అయ్యేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు.పొన్నూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 13 మంది లబ్ధిదారులకు పట్టణ పరిధిలోని పెన్షన్లు లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది అన్నారుఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా రూ.3 వేలు పెన్షన్ నీ రూ.4 వేలు పెంచి లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం ఇస్తుందన్నారు గత వైకాపా ప్రభుత్వంలో అర్హత వుండి కూడా తీసివేసిన పెన్షన్లు కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళటం జరిగింది త్వరలోనే వారికి కూడా పెన్షన్ అందచేస్తాం అని హామీ ఇచ్చారు కార్యక్రమంలో లబ్ధిదారులతో పాటు కూటమి నేతలు అధికారులు పాల్గొన్నారు.

కూటమి పాలనలో ముస్లింలకు చేసింది శూన్యం

ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుమౌలానా అల్తాఫ్ రెహమాన్ మురాది

పొన్నూరు, ఆగస్టు 1

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచినా ముస్లింలకు చేసింది ఏమీ లేదని ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుమౌలానా అల్తాఫ్ రెహమాన్ మురాది దుయ్యబట్టారు స్థానిక ఆయన పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూతెలుగుదేశం పార్టీ 2024 అసెంబ్లీ ఎన్నికలలో ముస్లింలకు ఇచ్చిన హామీలుదుల్హన్ పథకం, బీసీ ఈ ముస్లింలకు 50 ఏళ్లకే పెన్షన్ మైనార్టీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు అమలు చేసేది ఎప్పుడని ఆయన ప్రశ్నించారు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుని మూడో సంవత్సరంలో అడుగు పెట్టడం జరిగింది. కానీ మా పేద ముస్లింలకు ఇచ్చిన హామీలను ఒకటి కూడా అమలు చేయలేదన్నారుతెలుగుదేశం పార్టీ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈ రెండు పార్టీలు రాజకీయంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముస్లిం మైనారిటీ ల ఓట్లను బాగానే వాడుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు2019లో ఆయన(జగన్) 2024 లో ఈయన (చంద్రబాబు) ముస్లింలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా బాగానే మోసం చేస్తున్నారన్నారు.వైసీపీ టీడీపీ పార్టీలో ఉన్న ముస్లిం నాయకులు కార్యకర్తలు ఒక్కసారి ఆలోచించాలన్నారు మా ముస్లింలకుమీరు జండాలు మోస్తున్న పార్టీలు చేస్తున్న మోసాన్ని గ్రహించండని ఆయన హితవు పలికారుఆయన కాకపోతే ఈయనఈయనా కాకపోతే ఆయనఆ ఆయనకు ఈయనకు మధ్యలో మీమా ముస్లింల స్థానం ఎక్కడో తెలుసుకోండన్నారు పొన్నూరు లో ఉన్న ముస్లింలె కాక ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న ముస్లింలందరూమా ముస్లింలకు మోసం చేస్తున్న పార్టీలకు త్వరలో జరగబోవు పంచాయితీ మరియు మున్సిపాలిటీ ఎన్నికలలో ముస్లింలందరూ ఒక సరైన నిర్ణయం తీసుకొని ఈ పార్టీలకు బుద్ధి చెప్పాలని ఆయన పేర్కొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం

పొన్నూరు, ఆగస్టు 1

గుంటూరు జిల్లా పొన్నూరు మండల పరిధిలోని ములుకుదురు గ్రామం ఎస్టి అంగన్వాడి కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో పొన్నూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపివో ఉమామహేశ్వరి పాల్గొన్నారు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాల ప్రాధాన్యతను తల్లులకు వివరించారు. పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రుపాలు తాగించాలని తెలియజేశారు బిడ్డకు ఆరు నెలలు నిండే వరకు తల్లిపాలు తప్పకుండా ఇవ్వాలని అలానే వేరే పదార్థాలు తినిపించరాదని అన్నారు ప్రతి నెల మొదటి శనివారం శిశు దివాస్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని తల్లులు తమ బిడ్డలను తీసుకొచ్చి అంగన్వాడి కార్యకర్తల సూచనలు మేరకు బిడ్డను సంరక్షించాలని వారికి అవగాహన కల్పించారు తల్లి పాలు తాగించడం వలన బిడ్డ ఆరోగ్యంగా జీవించడమే కాకుండా వ్యాధులు దరిచేరవని వివరించారు కార్యక్రమంలో ఐ.వి.ఆర్.ఎస్ కాల్స్ పై అవగాహన కల్పించారు కార్యక్రమంలో సూపర్వైజర్ ఏ. అరుణకుమారి అంగన్వాడి కార్యకర్త వై నిర్మల పలువురు కార్యకర్తలు హాజరయ్యారు

చిన్న కాజా నిశ్చయ తాంబూలాల వేడుకలో చరణ్ తేజ



చిలకలూరిపేట, ఆగస్టు 1

చిలకలూరిపేట పట్టణంలోని 26వ వార్డుకు చెందిన వీర మహిళ సి.కే అసీనా కుమారుడు సి.కే అఫ్రోజ్ మరియు ఎస్.కే అఖిల నిశ్చయ తాంబూలాల కార్యక్రమం ఇరు కుటుంబాల పెద్దల సమక్షంలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి నియోజకవర్గ యువ నాయకులు, ప్రదాత మండలనేని చరణ్ తేజ ముఖ్య అతిథిగా విచ్చేసి వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వేడుకకు హాజరైన మండలనేని కి ఇరు కుటుంబాల సభ్యులు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం కాబోయే దంపతులు అఫ్రోజ్, అఖిల జంటను మండలనేని చరణ్ తేజ మనస్ఫూర్తిగా ఆశీర్వదించి, వారి భవిష్యత్తు జీవితం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో రాజా రమేష్, మునిహసన్, షర్మిల కోటా సాంబ, జగ్గరోతి స్వామి, వార్డులోని వీర మహిళలు జనసైనికులు అందరూ కాబోయే వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

కబడ్డీ పోటీలకు ముగ్గురు విద్యార్థుల ఎంపిక

వినుకొండ, ఆగస్టు 1

పట్టణంలోని ఎన్ఎస్పీ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కి చెందిన ముగ్గురు విద్యార్థినిలు వినుకొండ నియోజకవర్గం స్థాయి కబడ్డీ జట్టుకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిహెచ్ వీరప్పయ్య చెప్పారు. పట్టణంలోని పీఎం శ్రీ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో అమరావతి ఛాంపియన్షిప్ కబడ్డీ పోటీలు నిర్వహించారు. అండర్ 17 బాలికల విభాగంలో పోటీలలో పాల్గొన్న ముగ్గురు క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారన్నారు. కబడ్డీ జట్టుకు ఎంపికైన ముగ్గురు క్రీడాకారులను ఫిజికల్ డైరెక్టర్ ఆర్ రాధాకృష్ణమూర్తి, ఎస్సీ హాస్టల్ వార్డెన్ రేణుకమ్మ లు అభినందించారు.

నేడు ఎంపీ, ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

రూ 7.49 కోట్ల నిర్మాణాలకు ప్రారంభోత్సవం..!

రూ. 1. 93 కోట్లకు శంకుస్థాపనలు

మాచర్ల, ఆగస్టు 1

నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదివారం సుడిగాలి పర్యటన చేయనున్నట్లు శాసన సభ్యుల వారి కార్యాలయం శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. రెంటచింతల,వెల్దుర్తి,మాచర్ల మండలాల పరిధిలో దాదాపు రూ. 7.49 కోట్ల నిధులతో నిర్మించిన పలు భవనాలకు జరిగేప్రారంభోత్సవాల్లో పాల్గొంటారని పేర్కొంది. అలానే రెంటచింతల మండలం పరిధిలోని గోలి గ్రామంలో రూ. 1.93 కోట్ల నిధులతో నిర్మించబోయే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేసి, అనంతరం రెంటాల గ్రామంలో టిడిపి వ్యవస్థాపకులు అన్న నందమూరి తారక రామారావు నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారని వెల్లడించింది.

పెదనందిపాడు జడ్పీ పాఠశాలను సందర్శించిన డిఇఒ, ఎస్ఎస్ఎ పీడీ

పెదనందిపాడు, ఆగస్టు 1

పెదనందిపాడు మండలంలోని జడ్పీ పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం బాషా , ఎస్ఎస్ఎ పీడీ విజయలక్ష్మి శనివారం ఆకస్మికంగా సందర్శించారు. విద్యాశాఖ అధికారి షేక్ సలీం బాషా తరగతి గదులను, ల్యాబ్‌లను, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి చదువు, క్రీడలు గురించి అడిగి తెలుసుకున్నారు.ఉపాధ్యాయులకు విద్యా ప్రమాణాలు పెంచడం, 100% ఉత్తీర్ణత సాధించడం, ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు చేయడం పై సూచనలు చేశారు. పాఠశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఎవీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాకుమాను ఎంపీడీవోగా జి.వీరస్వామి బాధ్యతల స్వీకరణ

కాకుమాను, ఆగస్టు 1

గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గం, కాకుమాను మండల ఎంపీడీవోగా జి. వీరస్వామి బుధవారం బాధ్యతలుస్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, "ప్రభుత్వ పథకాలు మరియు ప్రభుత్వ లక్ష్యాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో అందేలా ప్రతినిత్యం కృషి చేస్తాను. ప్రజలకు మరింత చేరువగా ఉండి, పారదర్శకంగా సేవలు అందిస్తాను" అని తెలిపారు. కార్యక్రమంలో మండల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

మాచర్ల, ఆగస్టు 1

లయన్స్ క్లబ్ ఆఫ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎరుకల కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో, శనివారం విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాల్ మిల్స్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిపాటి నాగశేషు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేశారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు లయన్ డాక్టర్ గుర్రం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ఎరుకల కాలనీ పేద ప్రాంతమైనప్పటికీ విద్యార్థులు పరిశుభ్రతను పాటించడం అభినందనీయమన్నారు. పిల్లలు తమ ఇళ్లతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచాలని, ఈ విషయాన్ని తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ బాధ్యతను కూడా క్లబ్ తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఎముకల వైద్య నిపుణుడు లయన్ డాక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ, ఎరుకల కాలనీ ప్రజలకు త్వరలో అన్ని రకాల ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తామని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సత్యవతి, ఉపాధ్యాయులు దేవిడ్ రాజు, ఇతర ఉపాధ్యాయులు లయన్స్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ సభ్యులు డాక్టర్ విష్ణు, డాక్టర్ హరీష్, కార్యదర్శి పుల్లారావు, ఎస్.కె. మొహిద్దీన్, సాంబశివరావు, సుబ్బారావు, కుర్రి పవన్ కుమార్ రెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తొలి ఆరు నెలలు తల్లిపాలే

శిశువుకు సంపూర్ణ ఆహారం: ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు

నరసరావుపేట, ఆగస్టు 1

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా శనివారం జిల్లా ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో ఈనెల ఒకటి నుంచి ఏడో తేదీ వరకు జరగనున్న కార్యక్రమాన్ని శనివారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పల్నాడు జిల్లా డీఎంహెచ్‌వో డాక్టర్ చుక్కా రత్న మన్మోహన్, కమిటీ సభ్యులు డాక్టర్ భారతి, డాక్టర్ సుబ్బమ్మ, డాక్టర్ మల్లికార్జున, పల్నాడు జిల్లా మహిళా, శిశు అభివృద్ధి శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ (పీడీ) నాగమల్లేశ్వరి,ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సతీష్, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 100 మంది గర్భిణులు, బాలింతలతో తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రతిజ్ఞ చేయించారు. శిశువు జన్మించిన మొదటి గంటలోనే తల్లిపాలు ఇవ్వడం, తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే అందించడం, ముర్రుపాల ప్రాముఖ్యత, తల్లిపాల ద్వారా శిశువుకు లభించే పోషకాలు, రోగనిరోధక శక్తి, ఆరోగ్య ప్రయోజనాలపై వైద్యులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు మాట్లాడుతూ బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లి--బిడ్డల మధ్య అనుబంధం మరింత బలపడుతుందని చెప్పారు. తొలి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అవే శిశువుకు సంపూర్ణ ఆహారమని పేర్కొన్నారు. తల్లిపాలు జీర్ణక్రియను

మెరుగుపరచడంతో పాటు అనేక వ్యాధుల నుంచి శిశువును రక్షిస్తాయని అన్నారు. ప్రతి జీవి తన సంతానానికి పాలు అందించడం ప్రకృతి ధర్మమని, తల్లిపాలు శిశువుకు అమృతంతో సమానమని తెలిపారు.ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గర్భిణులు, బాలింతలకు మెరుగైన వైద్యసేవలతో పాటు పౌష్టికాహారం అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. వేసవిలో చిన్నారులకు వడదెబ్బ తగలకుండా ఆసుపత్రిలో శీతలీకరణ సదుపాయాలు కల్పించినట్లు పేర్కొన్నారు. జిల్లా మహిళా, శిశు అభివృద్ధి శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ నాగమల్లేశ్వరి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృతం, ఆరోగ్యానికి పునాది అని పేర్కొన్నారు. ప్రతి తల్లి తన బిడ్డకు ముర్రుపాలు, అనంతరం తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని గ్రామీణ స్థాయిలో ప్రతి కుటుంబానికి చేర్చేందుకు అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్వైజర్లు, సీడీపీఓలు విస్తృత ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రముఖ డాక్టర్లు పాల్గొన్నారు.

ఊపిరితిత్తుల క్యాన్సర్ నివారణ పై అవగాహన

నరసరావుపేట, ఆగస్టు 1

ప్రపంచ ఊపిరితిత్తుల క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పెట్లూరివారిపాలెం గ్రామంలోని ఏఎం.రెడ్డి మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఎన్ఎస్ఎస్. యూనిట్, అసోసియేషన్ ఆఫ్ బయోటెక్నాలజీ అండ్ ఫార్మసీ సంయుక్త ఆధ్వర్యంలో ఊపిరితిత్తుల క్యాన్సర్‌పై అవగాహన సదస్సు మరియు గ్రామీణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లంగ్స్ అండ్ క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ సంద్యాల రాంప్రసాద్ రెడ్డి హాజరై మాట్లాడారు. ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రపంచవ్యాప్తంగా మరణాలకు ప్రధాన కారణాలలో ఒకటని, పొగాకు వినియోగం, ధూమపానం, వాయు కాలుష్యం, పరోక్ష ధూమపానం వంటి అంశాలు ఈ వ్యాధికి ప్రధాన కారణాలని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు తెలిపారు. కళాశాల కార్యదర్శి మరియు కరస్పాండెంట్ డాక్టర్ అట్లూరి శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, యువత ఆరోగ్యంపై అవగాహన కలిగి సమాజానికి ఆరోగ్య సందేశాలను చేరవేయడంలో ఎన్ఎస్ఎస్ స్వచ్ఛంద సేవకులు కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలో

ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. భార్గవ భూషణరావు , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ చి. అజయ్ కుమార్, డాక్టర్ జబ్బార్ బాష్, ఫిజికల్ డైరెక్టర్ పి.ఎన్. తిరుపతయ్య, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ఇంటింటికి టిడిపి: యరపతినేని

పిడుగురాళ్ల, ఆగస్టు 1

పిడుగురాళ్ల మండలం పందిటివారిపాలెం గ్రామం నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం లో శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావుపాల్గొన్నారు. పందిటివారిపాలెం గ్రామానికి చెందిన వివిధ రకాల పింఛన్ లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగానిర్వహిస్తున్న రెండేళ్లనమ్మకం,సంక్షేమ, అభివృద్ధి ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోనిప్రతికుటుంబాన్ని సందర్శించి. ఈ రెండు సంవత్సరాల కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, లక్ష్మీ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఇప్పటివరకు గ్రామంలో చేసిన అభివృద్ధి పనులను చేయబోయే పనులను వివరించారు. గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఇంటింటికి వెళుతున్నామని యరపతినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల కంటే ఎక్కువ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేశామని, కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం

చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల ఎంపీడీవో విష్ణు చిరంజీవి, పిడుగురాళ్ల సొసైటీ బ్యాంక్ చైర్మన్ కొండపల్లి సర్వేశ్వరరావు, యడ్లపల్లి శివన్నారాయణ, సచివాలయ సిబ్బంది, పింఛన్ లబ్ధిదారులు, పిడుగురాళ్ల మండలంలోని వివిధ హోదాల్లో వున్న కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

ఎంబిబిఎస్ అడ్మిషన్లలో జీవో 102 నష్టాదాయకం: డాక్టర్ ఆలా

గుంటూరు, ఆగస్టు 1

రాష్ట్ర ప్రభుత్వం జులై 30వ తేదీన విడుదల చేసిన జీవో నెం 102, 2026 నీట్ పరీక్షలో ర్యాంకులు సాధించిన ఎంబిబిఎస్ విద్యార్థులు ఆల్ ఆప్షన్స్ పెట్టుకోవడం కంపల్సరీ చేయకపోవడం వలన విద్యార్థులు నష్టపోతారని గతంలో ఉన్న 151 జీవో ను అమలుపరిచాలని కోరారు. గుంటూరు లోని జన చైతన్య వేదిక హాలులో జరిగిన మీడియా సమావేశంలో డా ॥ ఆలా వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ 102 జివో ను అమలు చేస్తే విద్యార్థులు ఆల్ ఆప్షన్స్ కంపల్సరిగా పెట్టుకునే అవకాశాన్ని కోల్పోతున్నారని తత్ఫలితంగా రిజర్వేషన్లు పొందిన విద్యార్థులు ఓపెన్ క్యాటగిరిలో సీటు వచ్చే అవకాశాన్ని వినియోగించుకోవడాన్ని కోల్పోయి రిజర్వేషన్ కేటగిరీలో సీటు పొందితే తత్ఫలితంగా రిజర్వేషన్ కేటగిరి విద్యార్థులు వారి వారి సీట్లను కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. కనుక 102 జీవోను రద్దు చేసి గతంలో మెడికల్ విద్యార్థులందరికీ ఆమోదయోగ్యంగా ఉన్న 151 జీవోను కొనసాగించాలని కోరారు. ఈ మేరకు విజ్ఞప్తి చేస్తూ రాష్ట్రమెడికల్ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్ లర్ కు విజ్ఞప్తిని అందించినామని తెలిపారు.

గతంలో మెడికల్ అడ్మిషన్స్ లో ఉన్న లోపాలను సవరించడానికి హైకోర్టు 2019లో ఇచ్చిన ఉత్తర్వులు ఆధారంగా ఆరుగురు నిపుణులతో కమిటీ వేశారని, వారి నివేదిక ఆధారంగా 151 జీవో అమల్లోకి వచ్చి ఎలాంటి సమస్యలు లేకుండా కొనసాగుతుండగా 102 జీవోను అమలు చేస్తే అనేక సమస్యలు ఉత్పన్నమౌతాయని, రిజర్వేషన్ కేటగిరి విద్యార్థులు నష్టపోతారన్నారు. విద్యార్థులు అందరూ అన్ని ఆప్షన్లను పెట్టుకోవడం కంపల్సరీ చేయాలని కోరారు. 2వ, 3వ కౌన్సిల్ ఆప్షన్స్ మార్చుకునే అవకాశం కల్పించాలన్నారు.

జీడీసీసీ బ్యాంకు సూపర్వైజర్లకు మూడు రోజుల శిక్షణ ముగింపు

గుంటూరు, ఆగస్టు 1

రాష్ట్ర సహకార బ్యాంకు ఆధ్వర్యంలోని సహకార శిక్షణా కేంద్రం మూడు రోజుల శిక్షణా కార్యక్రమం గుంటూరులోని జీడీసీసీ బ్యాంకు పరిపాలన కార్యాలయంలో శనివారం ముగిసింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 44 శాఖల సూపర్వైజర్లు ఈ శిక్షణలో పాల్గొన్నారు. జీడీసీసీ బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రుణాల మంజూరులో పాటించాల్సిన జాగ్రత్తలు, మొండి బాకీల నియంత్రణ, రైతులు, ఖాతాదారులకు నాణ్యమైన బ్యాంకింగ్ సేవలు అందించే విధానాలపై ఈ శిక్షణ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. బ్యాంకు సిబ్బంది సామర్థ్యాన్ని పెంపొందించడంలో ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అలాగే, విలువైన శిక్షణను అందించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు--సహకార శిక్షణా కేంద్రం, అధికారులకు జీడీసీసీ బ్యాంకు తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు

తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార శిక్షణా కేంద్రం, హైదరాబాద్ ఫ్యాకల్టీ సభ్యులు పి.ఎస్. మణి, బ్రహ్మానంద రాజు, జీడీసీసీ బ్యాంకు సీఈవో వి.వి.ఎస్. ఫణికుమార్, ఏజీఎం కె. బాలాజీ ప్రసాద్‌తో సూపర్వైజర్లు పాల్గొన్నారు.

ఒక్కసారిగా పెరిగిన మిర్చి ధరలు

గుంటూరు, ఆగస్టు 1

ఆసియాలోనే అతిపెద్దదైన గుంటూరు మార్కెట్ యార్డులో ఎండుమిర్చి ధరలు గణనీయంగా పుంజుకున్నాయి. గత 20 రోజుల్లో క్వింటాకు రూ.500 నుండి రూ.3,000 వరకు ధరలు పెరిగాయి. విదేశాల నుంచి డిమాండ్ పెరగడం, నాణ్యమైన సరుకు కొరత, ఎల్నినో ప్రభావం వంటి కారణాలతో ధరలు పెరుగుతున్నాయని మార్కెట్ నిపుణులు తెలిపారు. తేజ, 334, సూపర్-10 రకాల మిర్చికి మంచి డిమాండ్ ఉంది. రానున్న రోజుల్లో వర్షాలు లేకపోతే సాగుపై ప్రభావం పడి, ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

గురజాల నియోజకవర్గంలో పెరిగిన పోలింగ్ కేంద్రాలు

గురజాల, ఆగస్టు 1

గురజాల నియోజకవర్గంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) ప్రక్రియ పూర్తి అయిన తరువాత పోలింగ్ కేంద్రాలు పెరిగాయని గురజాల రెవిన్యూ డివిజనల్ అధికారి వి మురళికృష్ణ అన్నారు. పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం నందు నియోజకవర్గంలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆర్డీఓ మురళికృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటివరకు ఉన్న 304 పోలింగ్ కేంద్రాలు ఓటరు జాబితా ప్రత్యేక సవరణ తర్వాత 24 కేంద్రాలు పెరగడంతో పోలింగ్ కేంద్రాల సంఖ్య 328 కి చేరిందన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఇప్పటివరకు2లక్షల 75వేల 91 మంది ఓటర్లు ఉండగా, ప్రస్తుతం ఓటర్ల సంఖ్య 2లక్షల 41వేల 254 కి తగ్గిందన్నారు. ఈమేరకు ఓటరు జాబితా కాపీలను అన్ని రాజకీయపార్టీల నాయకులకు అందజేశారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, బిఎల్ఓలు, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

కారంపూడి మండలంలో వివిధ కారణాలతో 4926 ఓట్ల తొలగింపు

కారంపూడి, ఆగస్టు 1

కారంపూడి మండలంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం నిర్వహించిన అనంతరం భారత ఎన్నికల సంఘం ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేయగా, కారంపూడి మండలంలో 53 బూతులలొ మొత్తం 45, 896 ఓట్లకు గాను 41, 970 ఓట్లతో ముసాయిదా ఓట్ల జాబితాను విడుదల చేసినట్లుగా కారంపూడి మండల తాసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ శనివారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఇంకా వివరాలు తెలియజేస్తూ మండలంలో మరణించిన వారు, వలస వెళ్లినవారు, రెండు ప్రాంతాలలో ఓట్లను నమోదు చేయించుకున్న వారు మొత్తం 4926 మంది ఓట్లను తొలగించడం జరిగిందని తెలియజేశారు. ప్రస్తుతం ఎలక్షన్ కమిషన్ విడుదల చేసిన ముసాయిదా ఓట్ల జాబితాను బిఎల్ఓ ల ద్వారా ఆయా గ్రామాలలోని ఆయా పార్టీల బిఎల్ఎ లకు అందజేసి, ఈ ముసాయిదా ఓట్ల జాబితాను మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండేలా బి ఎల్ ఓల ద్వారా చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. ముసాయిదా ఓట్ల జాబితాను పరిశీలించుకునిన పిదప తమకు ఏమైనా అభ్యంతరాలు ఉన్నయెడల ఆగస్టు 30వ తేదీ నాటికి సంబంధిత అర్జీల ద్వారా తెలియజేసుకోవటానికి ఎన్నికల కమిషన్ సమయం ఇచ్చిందని చెప్పారు. అలా అభ్యంతరాలు తెలుపుతూ వచ్చిన ఫిర్యాదులపై సెప్టెంబర్ 28వ తేదీ నాటికి పరిష్కరించిన అనంతరం అక్టోబర్ మూడో తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురణకు పంపడం జరుగుతుందని, తొలగించిన ఓట్లపై కూడా అభ్యంతరాలు ఉన్న యెడల ఆయా ఓటర్లు తమ అభ్యంతరాలను కూడా తెలియజేసుకోవచ్చని వెంకటేశ్వర్లు నాయక్ తెలియజేశారు.

3 న వినుకొండలో అర్జీల స్వీకరణ

వినుకొండ, ఆగస్టు 1

ఈ నెల 3 వ తేదీన వినుకొండ వై కన్వెన్షన్ హాల్ లో "ఒక నెల -- ఒక నియోజకవర్గం -- నాలుగు సందర్శనలు"" కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లాకలెక్టర్ కృతిక శుక్లా తెలిపారు. సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరిస్తారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని వినుకొండ నియోజకవర్గ స్థాయిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. నరసరావుపేటలోని కలెక్టరేట్ లో యధావిధిగా ప్రజాసమస్యల ప్రజావేదిక కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా, మండల స్థాయికి చెందిన అన్ని శాఖల అధికారులు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశించారు.

చేనేత కార్మికుల సంక్షేమమే బీజేపీ ధ్యేయం

చీరాల, ఆగస్టు 1

భారతీయ చేనేతకు పూర్వవైభవం తీసుకురావడం, చేనేత కుటుంబాల సంక్షేమం, అభివృద్ధి, ఆత్మగౌరవ పరిరక్షణే భారతీయ జనతా పార్టీ లక్ష్యమని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. ఆగస్టు 5న విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించనున్న "భారతీయ జనతా పార్టీ -- చేనేత సమ్మేళనం" కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన, గోడ పత్రికలను చీరాల రోటరీ క్లబ్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షులు మువ్వల వెంకట రమణారావు, బీజేపీ జిల్లా ఇన్‌చార్జి గాజుల వెంకయ్య నాయుడు, బిజెపి రాష్ట్ర నాయకులు పోతుల సురేష్, బాపట్ల జిల్లా ఓబీసీ మోర్చా నాయకులు కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు చేనేత ప్రతీక అని, చేనేత కార్మికుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఓబీసీ మోర్చా నాయకులు కారంచేటి నగేష్ కుమార్, పామంజి రాంబాబు, డాక్టర్ తాడివలస దేవరాజు మాట్లాడుతూ ఆగస్టు 5న ఉదయం 8 గంటలకు విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి భారీ శోభాయాత్ర ప్రారంభమై, ఉదయం 9.30 గంటలకు తుమ్మలపల్లి కళాక్షేత్రంలో చేనేత సమ్మేళనం జరుగుతుందని తెలిపారు. చేనేత కళాకారులు, చేనేత కార్మికులు, చేనేత సంఘాల నాయకులు, మహిళలు, యువత, విద్యార్థులు, మేధావులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఆగస్టు 6న అశోక్ నగర్ లో సీపీఐ 'పాదయాత్రలు' ప్రారంభం

గుంటూరు, ఆగస్టు 1

సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు ఆగస్టు 6వ తేదీ నుండి 15వ తేదీ వరకు దేశ వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామం, పట్టణంలో సమస్యల పరిష్కారం దిశగా 'పాదయాత్రలు' నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఈ నెల 6న గుంటూరు నగరం అశోక్ నగర్ లో పాదయాత్రలు ప్రారంభం కానుందని, 18న భారీ బహిరంగ సభ జరగనుందని, ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై జయంప్రదం చేయాలని సిపిఐ గుంటూరు నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం గుంటూరు కొత్తపేటలో ఉన్న మల్లయ్యలింగం భవన్ నందు పాదయాత్రల మార్పు అవసరం పోస్టర్ ఆవిష్కరణ గావించారు. ఈ సందర్భంగా ఆకిటి అరుణ్ కుమార్ మాట్లాడుతూ గత 13 సంవత్సరాలకు ముందు నరేంద్ర మోదీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని విమర్శించారు. ఆనాటి నుండి నేటి వరకు దేశ వ్యాప్తంగా ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువతకు సరైన ఉపాధి అవకాశాలు లేకపోవడం వలనే వారు ఉగ్రవాదం, తీవ్రవాదం వైపు వెళ్తున్నారని, దానిని నిర్మూలించేందుకు దేశ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి చేయని నేపథ్యంలో పాదయాత్రలు చేపట్టడం జరుగుతుందన్నారు. మోదీ ప్రధానిగా వచ్చిన నాటి నుండి నేటి వరకు దేశ వ్యాప్తంగా 5 లక్షల పరిశ్రమలు మూతపడ్డాయని, ఉద్యోగాలు ఇవ్వకపోక ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టిన ఘనుడు మోదీ అని ధ్వజమెత్తారు. తాము అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ధరల పెరుగుదలను నియంత్రిస్తామని చెప్పి మోసం చేశారని, రాష్ట్ర, జాతీయ సమస్యలతో పాటు స్థానిక సమస్యలపైన ప్రజలు ఆహారాలు చేస్తున్నారని, గుంటూరు పట్టణంలో అభివృద్ధి పేరుతో ఉన్న రోడ్లను తవ్వి అడ్డదిడ్డంగా రోడ్లు వేసి వదిలేశారని, దీంతో ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గుంటూరు పట్టణంలో క్లాస్ పీపుల్స్ ఉన్న ప్రాంతాలలోనే అభివృద్ధి పేరుతో రోడ్లు వేస్తున్నారు తప్పితే బడుగు, బలహీన వర్గాలు నివసిస్తున్న ప్రాంతాలలో రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులు లేక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని ఆరోపించారు. గుంటూరు వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నగర కమిషనర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. బిజెపి అధికారంలోకి రాకముందు రూ.60 ఉన్న లీటర్ పెట్రోల్ నేడు రూ.120, రూ.55 ఉన్న లీటర్ డీజిల్ నేడు రూ. 110, రూ.350 ఉన్న వంట గ్యాస్ నేడు వెయ్యి రూపాయలకు కొనుగోలు చేయవలసిన దుస్థితి నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు నూతలపాటి చిన్న, జి. సురేష్ బాబు, దేవా నాయక్, మంగ శ్రీనివాసరావు, చల్ల మరియదాసు, జంగాల చైతన్య, బి.వెంకటేశ్వర్ రెడ్డి, నగర సమితి సభ్యులు షేక్.కాసిం వలి తదితరులు పాల్గొన్నారు.

మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాశరావు పుట్టిన రోజు వేడుకలు

బాపట్ల, ఆగస్టు 1

మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాశరావు జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. శనివారం బాపట్ల పట్టణంలోని నరాల శెట్టి వారి పాలెం ఆయన స్వగృహంలో జన్మదిన వేడుకలు అభిమానులు, వివిధ రాజకీయ పార్టీల నాయకుల మధ్య పెద్ద ఎత్తున నిర్వహించారు. నరాలశెట్టి ప్రకాశరావు అభిమానులు ఆనందోత్సాహాల నడుమ బాణాసంచా కాల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రకాశరావు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న అందరికీ ఆయన అల్పాహార విందు ఏర్పాటు చేశారు. పట్టణంలో పెద్ద ఎత్తున నరాల శెట్టి ప్రకాశరావు జన్మదిన వేడుకల శుభాకాంక్షలు తెలియజేసే ఫ్లెక్సీలను ఆయన అభిమానులు ఏర్పాటు చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే బాపట్ల నియోజకవర్గంలోని అభిమానులు పెద్ద ఎత్తున విచ్చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రకాశరావును దుశ్శాలువాలు, పూలమాలలు, జ్ఞాపికలు, పండ్లు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ, భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ మెంబర్ అన్నం సతీష్ ప్రభాకర్, నరాల శెట్టి ప్రకాశరావు తో కలిసి బర్తడే కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేకును అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా నరాల శెట్టి ప్రకాశరావు మాట్లాడుతూ తన జన్మదిన వేడుకల్లో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పూర్వపు ఏజీపీ, సీనియర్ న్యాయవాది విన్నకోట సత్య ప్రసాద్, బాపట్ల కోపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మన్ బండారుపల్లి రవికుమార్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి, ఏకాక్షరి, బందా బాబు,అభిమానులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

పెన్షన్లు నూరు శాతం పంపిణీ చేయాలి

పర్చూరు, ఆగస్టు 1

ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను మండలంలోని లబ్ధిదారులకు ఎలాంటి జాప్యం లేకుండా నూరు శాతం పంపిణీ చేయాలని స్పెషల్ ఆఫీసర్,డిప్యూటీ కలెక్టర్ ఎస్. లవన్న పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన పర్చూరు లోని మూడో వార్డు వికలాంగుల లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్లు పంపిణీ చేసే సిబ్బంది లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయాలని చెప్పారు. ఒకవేళ ఇళ్ల దగ్గర లేని పెన్షనర్లకు మరుసటి రోజు వారికి పెన్షన్లు అందజేయాలని కోరారు. పెన్షన్ల పంపిణీలు అలసత్వం తగదని పేర్కొన్నారు. అలసత్వం వహించే సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండల అధికారులు, పంచాయతీ అధికారులు సమన్వయంతో పనిచేసి పెన్షన్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు. ఈ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఏపీ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ షేక్ సంసుద్దీన్, పట్టణ టిడిపి అధ్యక్షుడు ఆకుల శ్రీనివాసరావు, టిడిపి నాయకులు కే.శివ, గడ్డిపాటి శ్రీనివాసరావు, షేక్ గౌస్ బాషా, వీఆర్వో శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో షేక్ అబ్దుల్ ఖాదర్ జిలాని, లబ్ధిదారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వేడుకగా విజ్ఞాన్స్ యూనివర్సిటీ 14వ స్నాతకోత్సవం

గుంటూరు, ఆగస్టు 1

సత్యం, జ్ఞానం, న్యాయం కోసం నిరంతర అన్వేషణ చేసే వేదికలుగా విశ్వవిద్యాలయాలు నిలవాలని భారత అటార్నీ జనరల్ డాక్టర్ ఆర్. వెంకటరమణి అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో 14వ స్నాతకోత్సవాన్ని శనివారం వర్సిటీ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.

డాక్టర్ వెంకటరమణి మాట్లాడుతూ స్నాతకోత్సవం విద్యార్థుల జీవితంలో కొత్త దశకు నాంది పలికే ప్రత్యేక సందర్భమని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం విద్యార్థులపై చేసిన పెట్టుబడిని కృతజ్ఞతతో గుర్తించి, సమాజానికి ఉపయోగపడే విధంగా జ్ఞానాన్ని వినియోగించాలని సూచించారు. జ్ఞానం కేవలం సమాచార సమాహారం కాదని, సత్యాన్ని అన్వేషించే ప్రక్రియ అని వివరించారు. రాజ్యాంగంలోని మౌలిక కర్తవ్యాల్లో శాస్త్రీయ దృక్పథం, మానవతా భావం, విచారణాస్ఫూర్తికి ఉన్న ప్రాధాన్యాన్ని గుర్తు చేశారు. జీవితానికి అర్థం కనుగొనే స్వేచ్ఛను సద్వినియోగం చేసుకుంటూ, సరైనదానిపై నిలబడే ధైర్యం, పరిపూర్ణత కోసం నిరంతర కృషి, సమాజ పట్ల బాధ్యతాయుత దృక్పథం ప్రతి విద్యార్థి అలవరచుకోవాలని డాక్టర్ వెంకటరమణి పిలుపునిచ్చారు. 14వ స్నాతకోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో కృషి చేసిన హైదరాబాద్‌లోని నాట్కో ఫార్మా సీఈవో రాజీవ్ నన్నపనేని, గ్రీన్‌కో ఫౌండర్, ప్రెసిడెంట్, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ మహేష్ కొల్లి, మ్యూజిక్ డైరెక్టర్ మణిశర్మలకు విజ్ఞాన్స్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌లు ప్రదానం చేసింది. స్నాతకోత్సవం సందర్భంగా మొత్తం 2599 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశామని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్ తెలిపారు. వీటితోపాటు 63 (అకడమిక్ గోల్డ్ మెడల్స్-- 32, బెస్ట్ అవుట్ గోయింగ్ స్టూడెంట్ అవార్డులు--20, చైర్మన్ గోల్డ్ మెడల్--1, లావు వెంకటేశ్వర్లు, బండారుపల్లి వెంకటేశ్వరరావు, ఆలపాటి రవీంద్రనాథ్ ఎండోమెంట్ గోల్డ్ మెడల్స్--3, బెస్ట్ లీడర్--1, బెస్ట్ ఎన్‌సీసీ క్యాడెట్--1, మేజర్ తీగవరపు శ్రీతేజ భరద్వాజ్ మెమోరియల్ అవార్డ్--1, బెస్ట్ ఎన్ఎస్ఎస్ -- సోషల్ ఎంగేజ్‌మెంట్ వాలంటీర్--1, బెస్ట్ అవుట్ గోయింగ్ స్టూడెంట్ ఫ్రమ్ హాస్టల్స్--2, ఎగ్జంప్లరీ స్టూడెంట్ అవార్డ్ మెడల్--1 విద్యార్థులకు బంగారు పతకాలను అందజేసామని వెల్లడించారు.

పరిశోధనలు, ఆవిష్కరణలు కేవలం వ్యాపార కోణంలోనే కాకుండా సమాజానికి మేలు చేసేలా ఉండాలని నాట్కో ఫార్మా సీఈవో రాజీవ్ నన్నపనేని అన్నారు. ఆరోగ్య రక్షణ రంగానికి సాంకేతికత తోడైతే మరిన్ని అద్భుతాలు సాధించవచ్చని, యువత నిరంతర పరిశోధనలపై దృష్టి సారించాలని సుబ్బారావు సూచించారు. తమ తండ్రి గారితో పాటు నాట్కో సంస్థ ప్రస్థానం ఈ ప్రాంతం నుంచే, వ్యవసాయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచే ప్రారంభమైందని గుర్తుచేసుకున్నారు. విద్యార్థులు సాధించిన మార్కులు, రాసిన పరీక్షలు కేవలం ప్రాథమిక జ్ఞానాన్ని అందించే మార్గాలు మాత్రమేనని, అవి మాత్రమే భవిష్యత్తును నిర్ణయించలేవని స్పష్టం చేశారు. గ్లోబల్ ఎనర్జీ ట్రాన్సిషన్ (శక్తి పరివర్తన) ప్రక్రియలో భారతదేశం కేవలం భాగస్వామిగా మాత్రమే కాకుండా, ప్రపంచానికే నాయకత్వం వహించే స్థాయికి చేరుకుందని గ్రీన్‌కో వ్యవస్థాపకులు జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ మహేష్ కొల్లి స్పష్టం చేశారు. పర్యావరణహిత స్వచ్ఛ ఇంధనం మరియు నిరంతర శక్తి నిల్వ దిశగా సాగుతున్న ఈ ప్రయాణంలో స్పష్టమైన విజన్, సరికొత్త సాంకేతికతలతో ముందుకెళుతున్నామని ఆయన తెలిపారు. భారతదేశానికి ఉన్న విస్తారమైన వనరులు, సాంకేతిక నైపుణ్యం దేశాన్ని గ్లోబల్ క్లీన్ ఎనర్జీ లీడర్‌గా నిలబెడతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. విజ్ఞాన్ విశ్వవిద్యాలయ కాన్వొకేషన్ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందాన్నిచ్చిందని ప్రముఖ సంగీత దర్శకుడు మణిశర్మ పేర్కొన్నారు. ఈ వేదికపై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన ఆయన, తాను ఈ భూమిపై ఒక సంగీతకారుడిగా (మ్యూజీషియన్) జన్మించడం ఎంతో అదృష్టంగా, దేవుడు తనకు ఇచ్చిన గొప్ప వరంగా భావిస్తున్నానని తెలిపారు. సంగీతం ద్వారా శ్రోతలను అలరిస్తూ, కళాసేవ చేసే అవకాశం లభించడం తన జీవితంలో అత్యంత సంతృప్తినిచ్చిన విషయమని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే ఆరు నుంచి పది సంవత్సరాల్లో కృత్రిమ మేధస్సు ప్రతి రంగంలో విస్తృతంగా వినియోగంలోకి వచ్చి మన భవిష్యత్తున్న మార్చగల శక్తి ఉందని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య పేర్కొన్నారు. వైద్యులు వ్యాధుల నిర్ధారణలో ఏఐను ఉపయోగిస్తారు. శాస్త్రవేత్తలు కొత్త ఔషధాల ఆవిష్కరణలో ఏఐ సహాయాన్ని పొందుతారు. రైతులకు వ్యవసాయంలో, వ్యాపారవేత్తలకు వ్యాపార నిర్ణయాల్లో ఏఐ తోడ్పడుతుంది. ఏఐ ఆధారిత డ్రైవర్లు, అనువాదకులు, ఉపాధ్యాయులు సేవలను, విద్యను మరింత వ్యక్తిగతీకరిస్తారు. విద్యార్థులుగా మీరు ఏఐను తప్పనిసరిగా నేర్చుకోవాలి. ఈ రోజుల్లో ఏఐ అవకాశాలు అపారమైనవి. క్లిష్టమైన భావనలను సులభంగా అర్థమయ్యేలా చేస్తుంది. బాధ్యతాయుతంగా ఉపయోగిస్తే సమయాన్ని ఆదా చేస్తుంది, అవకాశాలను విస్తరిస్తుంది, సమాజంలోని క్లిష్ట సమస్యలకు పరిష్కార మార్గాలను చూపుతుందన్నారు. ఏఐకు భయపడకండి. దానిని అర్థం చేసుకోండి. ప్రశ్నించండి. సమర్థవంతంగా ఉపయోగించండి. రాబోయే కాలంలో మీ వృత్తి విజయాన్ని నిర్ణయించేది కేవలం జ్ఞానం కాదు. సరైన ప్రశ్నలు అడగగలగడం, సమస్యలను గుర్తించగలగడం, వాటిని సరైన రూపంలో నిర్వచించగలగడం, వివేకంతో నిర్ణయాలు తీసుకోగలగడం, విభిన్న రంగాల వారితో కలిసి పనిచేయగలగడం, నిరంతరం నేర్చుకుంటూ ఉండగలగడమేనని తెలియజేసారు. మార్పును ఎదురుచూడకండి.. మీరే మార్పు తీసుకురండని విజ్ఞాన్స్ విద్యా సంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. ఈ రోజు పొందుతున్న డిగ్రీ కేవలం విద్యార్హత మాత్రమే కాదని, నిరంతరం నేర్చుకుంటూ కాలానుగుణంగా తమను తాము మలుచుకునే సామర్థ్యమే భవిష్యత్తును నిర్ణయిస్తుందని అన్నారు. ప్రస్తుత తరం రెండు ప్రధాన సవాళ్లను ఎదుర్కొంటోందని, అవి అనిశ్చితి మరియు ప్రాసంగికత అని పేర్కొన్నారు. డిగ్రీ పొందడం కంటే, ఆ డిగ్రీకి తగిన ప్రతిఫలం పొందడం ఈ రోజుల్లో పెద్ద సవాలుగా మారిందన్నారు. వేతన అసమానతలు, మారుతున్న ఉద్యోగ పరిస్థితులు, కృత్రిమ మేధస్సు (ఏఐ) ప్రభావం యువతలో ఆందోళన పెంచుతున్నాయని తెలిపారు. అయితే అవకాశాల కోసం ఎదురుచూడకుండా విలువను సృష్టించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. సమస్యలను పరిష్కరించే వ్యక్తులుగా, వ్యవస్థాపకులుగా, ఆవిష్కర్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఏఐను భయపడకుండా, దానిని సమర్థంగా వినియోగించుకోవాలని, కానీ విమర్శనాత్మక ఆలోచన, నిజాయితీ, ధైర్యం, పట్టుదల వంటి మానవీయ విలువలను కోల్పోవద్దని సూచించారు. పట్టభద్రులందరికీ అభినందనలు తెలియజేశారు. ఉద్యోగాలను వెతికే వారిగా కాకుండా, ఉద్యోగాలను సృష్టించే వారిగా ఎదగాలని విజ్ఞాన్స్ వర్సిటీ చాన్స్‌లర్ డాక్టర్ పావులూరి సుబ్బారావు అన్నారు. వెనుకాడకండని పిలుపునిచ్చారు. స్నాతకోత్సవం సందర్భంగా విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఆయా విభాగాల్లో సత్తా చాటిన విద్యార్థులకు బంగారు పతకాలు అందజేసింది. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, చాన్స్‌లర్ డాక్టర్ పావులూరి సుబ్బారావు, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎంవీ రావు, బోర్డు ఆఫ్ మేనేజ్‌మెంట్ సభ్యులు, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, అకడమిక్ కౌన్సిల్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.

మార్పు కోసమే 6 నుంచి సీపీఐ పాదయాత్రలు

మంగళగిరి, ఆగస్టు 1

దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సీపీఐ ఆధ్వర్యంలో ఆగస్టు 6 నుంచి 15 వరకు దేశవ్యాప్తంగా పాదయాత్రలు, ఆగస్టు 17 నుంచి 28 వరకు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రచారాందోళనలు నిర్వహించనున్నట్లు సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య తెలిపారు.మంగళగిరిలోని వేములపల్లి శ్రీకృష్ణ భవన్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో 'మార్పు కోసమే' కార్యక్రమాల గోడప్రతులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరల పెరుగుదల నియంత్రణ, పంటలకు చట్టబద్ధమైన కనీస మద్దతు ధర, సార్వత్రిక విద్య, వైద్యం, యువతకు ఉద్యోగాలు, మహిళా రిజర్వేషన్ల అమలు, కార్మిక హక్కుల పరిరక్షణ, దళితులు, గిరిజనులపై దాడుల నివారణ వంటి డిమాండ్ల సాధన కోసం ఈ ఉద్యమాలు చేపడుతున్నట్లు తెలిపారు.వెస్ట్ బైపాస్‌కు ఆనుకుని ఉన్న గ్రామాలకు అనుసంధానంగా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని చిన్ని తిరుపతయ్య ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించి ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని విమర్శించారు. సెప్టెంబర్ 1న న్యూఢిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహించే 'చలో ఢిల్లీ' మహా ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి

కంచర్ల కాశయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. నీట్ పరీక్షల నేపథ్యంలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.మంగళగిరి నియోజకవర్గంలో జరిగే పాదయాత్రలు, ప్రచార కార్యక్రమాల్లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.సీపీఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ మాట్లాడుతూ స్థానిక సమస్యలను అధ్యయనం చేసి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి సీపీఐ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఎన్నికల హామీలను కేంద్ర బీజేపీ ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని, నిరుద్యోగం, ధరల పెరుగుదల, గ్రామీణ ఆర్థిక సంక్షోభంపై స్పందించడం లేదని విమర్శించారు..సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, సిపిఐ ఇందిరానగర్ శాఖ కార్యదర్శి ఉడత శ్రీనివాసరావు, సిపిఐ పదో వార్డు శాఖ కార్యదర్శి బాపనపల్లి శ్రీనివాసరావు, ఏం వెంకటేశ్వరరావు,బాపనపల్లి వెంకటేశ్వరరావు, గుర్రంకొండ సత్యానందం, పిడికిటి సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు..

ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు పీఆర్సీ అమలు చేయాలి: అమరావతి జేఏసీ చైర్మన్

గుంటూరు, ఆగస్టు 1

రాష్ట్ర సచివాలయంలో ఆదివారం ప్రభుత్వ ఉద్యోగ సంఘాలతో వివిధ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం చర్చలు నిర్వహించనున్నట్లు అమరావతి జేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు తెలిపారు. గుంటూరులో శనివారం ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు తన ఎన్నికల మేనిఫెస్టోలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంక్షేమం, మెరుగైన వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. ఆ హామీలను వెంటనే అమలు చేయాలని, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనాలతో పాటు పీఆర్సీ ప్రయోజనాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై ఆదివారం ఉపమంత్రివర్గ ఉపసంఘంతో చర్చలు జరపనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కూడా కష్టపడి విధులు నిర్వహిస్తున్నారని, వారిని వేరుగా చూడకూడదని ప్రభుత్వానికి సూచించారు. ప్రభుత్వ నియామకాలను నేరుగా

చేపట్టకుండా మళ్లీ ప్రైవేటు ఏజెన్సీల ద్వారా ఉద్యోగులను నియమించడం సరైన విధానం కాదని విమర్శించారు. ఆర్థిక భారం పేరుతో శాశ్వత నియామకాలు చేపట్టకుండా ఔట్సోర్సింగ్ ఉద్యోగులతో తక్కువ వేతనాలకు అధిక పనిభారం మోపుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ సేవలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగికి సమాన గౌరవం, సముచిత వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు పీఆర్సీ అమలు చేయడంతో పాటు ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలని బొప్పరాజు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశం లో సంపత్, మధు, మోహన్ రావు రమణ చంద్రశేఖర్ కేశవ ఉపేంద్ర తదితరులు ప్రసంగించారు.

శక్తి యాప్' వినియోగంపై అవగాహన

చీరాల, ఆగస్టు 1

బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు చీరాల డిఎస్పీ ఎమ్.డి. మోయిన్ సూచనలతో చీరాల రూరల్ సిఐ సుధాకర్, ఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం శనివారం మండలంలోని అక్కాయిపాలెం పంచాయతీ రామాపురం రోడ్డులోని చీరాల ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినులకు 'శక్తి యాప్' వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శక్తి టీం కానిస్టేబుల్ కె. సుబ్బారావు మాట్లాడుతూ కాలేజి విద్యార్థినుల పట్ల ఆకతాయిలు చేసే వేధింపులు వారి విద్యాభ్యాసం, మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసంపై తీవ్ర ప్రభావం చూపుతాయన్నారు. బస్టాప్‌లు, కాలేజి పరిసరాలు, ప్రజా ప్రదేశాలు, మరియు సామాజిక మాధ్యమాల్లో జరిగే ఈవ్‌టీజింగ్, అసభ్యకర వ్యాఖ్యలు, వెంటపడటం, బెదిరింపులు వంటి వేధింపులను సహించకూడదని విద్యార్థినులకు సూచించారు. ఇలాంటి సంఘటనలు ఎదురైనప్పుడు వెంటనే 'శక్తి యాప్' (శోశ్) ద్వారా లేదా 112 నెంబరుకు ఫోన్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ మహిళల గౌరవాన్ని కాపాడే బాధ్యతను గుర్తించాలన్నారు. వేధింపులు లేని విద్యా వాతావరణాన్ని నిర్మించేందుకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా, విద్యార్థినులు చదువుతో పాటు ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సమయపాలన, ఆత్మరక్షణ నైపుణ్యాలను కూడా పెంపొందించుకోవాలని సూచించారు. సమాజంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ, చట్టాలపై అవగాహన పెంచుకుని తమ హక్కులను తెలుసుకోవడం ఎంతో అవసరమని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జగదీష్, సిఐఓ వేణుప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటింటికి టిడిపి వస్తే-బీసీల సమస్యలు చెప్పండి

సాదరంగా ఆహ్వానించి విజ్ఞాపన పత్రాన్ని అందించండి

మంగళగిరి, ఆగస్టు 1

ప్రభుత్వ సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలను వివరించేందుకు ఇంటింటికి వస్తున్న టిడిపి పెద్దలకు, బీసీల ప్రధాన సమస్యలను ప్రతి ఒక్క బీసీ కుటుంబం తెలియజేసేలా విజ్ఞాపన పత్రాన్ని సమర్పించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు అన్నారు. శనివారం మంగళగిరి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఇంటింటికి టిడిపి-ప్రతిబిసి కుటుంబ విన్నపం" అనే అంశంపై జరిగిన మీడియా సమావేశంలో ఆ మేరకు రాష్ట్ర బీసీ కుటుంబాలకు పిలుపునిచ్చారు. ఇంకా వారు రాష్ట్రంలోని అన్ని జిల్లా కమిటీలకు ప్రధాన బీసీ సమస్యల జాబితాలను పంపుతున్నామని, వాటితో రూపొందించిన విజ్ఞాపన పత్రాలను అన్ని గ్రామ,వార్డు, డివిజన్లలోని ప్రతి బీసీ కుటుంబానికి పంపిణీ చేయాలన్నారు. ఇంటింటికి వచ్చే టిడిపి బృందానికి ప్రతి బీసీ కుటుంబం సాదరంగా స్వాగతించి, కుటుంబ సభ్యులందరి సంతకాలతో విజ్ఞాపన పత్రాలు సమర్పించాలన్నారు. రాష్ట్ర కమిటీ ఈరోజు జిల్లా కమిటీలకు పంపే ఆ పత్రంలో బీసీలకు చట్టసభలలో 33 శాతం, స్థానిక సంస్థలలో 34 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చేసిన ఎన్నికల వాగ్దానాన్ని ప్రభుత్వానికి గుర్తు చేశామన్నారు. ఇంకా 33 శాతం మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు ఉప కోటా కేటాయించాలన్నారు. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం,50 ఏళ్లు నిండిన ప్రతి బీసీకి వృద్ధాప్య పెన్షన్, 18-60 మధ్య వయస్కులైన మహిళలకు రూ: 1500 లు స్త్రీ నిధి అమలుపర్చాలన్నారు. జాతీయస్థాయి జనగణనతో పాటే సమగ్ర కుల గణన చేయాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు పరచాలని

1912 ఐవిఆర్ఎస్ ద్వారా

నూతన విద్యుత్ సర్వీస్ కనెక్షన్ దరఖాస్తుల స్వీకరణ సేవ ప్రారంభం

అమరావతి, ఆగస్టు 1

విద్యుత్ వినియోగదారులకు మరింత సులభమైన, పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీసీపీడీసీఎల్) మరో వినూత్న డిజిటల్ సేవను అందుబాటులోకి తీసుకొచ్చింది.

ఏపీసీపీడీసీఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పి. పుల్లారెడ్డి 1912 ఇంటిగ్రేటెడ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్ ద్వారా నూతన విద్యుత్ సర్వీస్ కనెక్షన్ దరఖాస్తుల స్వీకరణ సేవను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ, వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ సేవలను పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్ దిశగా తీసుకెళ్తున్నామని తెలిపారు. ఇప్పటికే ఫిర్యాదుల నమోదు, సేవలకు సంబంధించిన సమాచారం, వినియోగదారుల సమస్యల పరిష్కారంలో 1912 సేవలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని, ఇప్పుడు అదే వేదిక ద్వారా నూతన విద్యుత్ సర్వీస్ కనెక్షన్ దరఖాస్తులను కూడా స్వీకరించే విధానాన్ని ప్రవేశపెట్టడం ద్వారా వినియోగదారులకు మరింత సౌలభ్యం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఇకపై కొత్త విద్యుత్ కనెక్షన్ అవసరమైన వినియోగదారులు లి1912లికు కాల్ చేసి ఐవిఆర్ఎస్ సూచనలు అనుసరించి తమ దరఖాస్తును నమోదు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు నమోదైన వెంటనే సంబంధిత వివరాలు విద్యుత్ శాఖ అధికారులకు చేరుతాయని, అధికారులు వినియోగదారుని సంప్రదించి అవసరమైన పత్రాల పరిశీలన, సాంకేతిక తనిఖీలు, ఇతర ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేసి నిర్ణీత కాలవ్యవధిలో కనెక్షన్ మంజూరు చేసే చర్యలు తీసుకుంటారని వివరించారు. ఈ సేవ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు, వృద్ధులు, దివ్యాంగులు, ఉద్యోగ రీత్యా కార్యాలయాలకు రావడానికి సమయం లేని వినియోగదారులకు ఎంతో ఉపయోగపడుతుందని

సీఎండీ తెలిపారు. కార్యాలయాలకు పలుమార్లు వెళ్లాల్సిన అవసరం తగ్గడంతో పాటు సేవలలో పారదర్శకత, సమర్థత, జవాబుదారీతనం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు.

సాంకేతికత ఆధారిత సేవల ద్వారా విద్యుత్ వినియోగదారులకు అత్యుత్తమ సేవలు అందించడమే ఏపీసీపీడీసీఎల్ లక్ష్యమని, భవిష్యత్తులో కూడా మరిన్ని వినియోగదారుల అనుకూల సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు.

1912 ద్వారా నూతన సర్వీస్ కనెక్షన్ సేవ ముఖ్యాంశాలు

1912లికు కాల్ చేసి నూతన విద్యుత్ సర్వీస్ కనెక్షన్ కోసం దరఖాస్తు నమోదు చేసుకునే అవకాశం.

విద్యుత్ కార్యాలయాలకు వెళ్లకుండానే ఇంటి నుంచే దరఖాస్తు చేసుకునే సౌకర్యం.

ఐవిఆర్ఎస్ ద్వారా సులభమైన సూచనలతో వేగవంతమైన దరఖాస్తు నమోదు.

దరఖాస్తు నమోదు అనంతరం సంబంధిత అధికారుల ద్వారా త్వరితగతిన పరిశీలన.

అవసరమైన పత్రాల ధృవీకరణ అనంతరం నిబంధనల మేరకు కనెక్షన్ మంజూరు.

సేవలలో పారదర్శకత, సమర్థత, వినియోగదారుల సంతృప్తి పెంపు.

ఏపీసీపీడీసీఎల్ పరిధిలోని అన్ని అర్హులైన వినియోగదారులకు ఈ సేవ అందుబాటులో ఉంటుంది.

ఈ వినూత్న సేవను విజయవంతంగా అభివృద్ధి చేసి అమలు చేసిన ఐటీ విభాగం, కస్టమర్ సర్వీసెస్ విభాగం, 1912 కాల్ సెంటర్ సిబ్బందిని సీఎండీ అభినందించారు. ఈ సేవపై డిస్కమ్ వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రతి వినియోగదారునికి చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ టెక్నికల్ ఆవుల.మురళీకృష్ణయాదవ్, చీఫ్ జనరల్ మేనేజర్ ఆపరేషన్స్ సుబ్రహ్మణ్యం,హవీజ జీఎం శ్రీనివాసులరెడ్డి, ఐటీ విభాగం, కస్టమర్ సర్వీసెస్ విభాగం, 1912 కాల్ సెంటర్ అధికారులు మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రతీ నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఇ పార్క్

గుంటూరు, ఆగస్టు 1

ప్రతీ నియోజక వర్గంలో ఒక ఎం.ఎస్.ఎం.ఇ పార్క్ ఏర్పాటుకు చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ తెలిపారు. జిల్లా పారిశ్రామిక, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డి.ఐ.ఇ.పి.సి) సమావేశం కలెక్టర్ కార్యాలయంలో శనివారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎం.ఎస్.ఎం.ఇ పార్క్ ఏర్పాటుకు పొన్నూరు మినహా అన్ని నియోజక వర్గాలలో భూములను గుర్తించడం జరిగిందని చెప్పారు. ప్రతి నియోజక వర్గంలో ఒక్కో మోడల్ లో ఏర్పాటుకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని వివరించారు. జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ జయలక్ష్మి మాట్లాడుతూ జిల్లా ఎగుమతుల ప్రణాళిక ప్రతిపాదించడం జరిగిందన్నారు. దీనిపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉందన్నారు. డి.ఐ.ఇ.పి.సి సమావేశంలో 11 ఎం.ఎస్.ఎం.ఇ సంస్థలకు పెట్టుబడి, వడ్డీ, విద్యుత్, సాంకేతిక అప్ గ్రేడేషన్ కింద రూ.1.53 కోట్ల రాయితీకి ఆమోదం తెలియజేసింది. జూలై 4 నుండి 30వ తేదీ వరకు సింగిల్ డెస్క్ పోర్టల్ లో అందిన

55 దరఖాస్తులలో 24 దరఖాస్తులను నిర్దేశిత సమయంలో ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం ఉప సంచాలకులు ప్రదీప్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఎం.పద్మావతి, కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ ఎం.డి.నజీనా బేగం, భూగర్భ జలాల శాఖ ఉప సంచాలకులు వందనం, మెప్మా పి.ఓ సింహాచలం, పర్యాటక అధికారి రమ్య, ఎ.పి.ఐ.ఐ.సి జోనల్ మేనేజర్ నరసింహారావు, రవాణా శాఖ అధికారి పద్మావతి, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ లు సి.హెచ్.రమేష్ పాల్గొన్నారు.

భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి గేమ్‌ఛేంజర్

కేంద్ర భారీ పరిశ్రమలు,ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

విశాఖపట్నం, ఆగస్టు 1

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని కేంద్ర భారీ పరిశ్రమలు,ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తూ రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధికి అండగా నిలుస్తోందన్నారు. రాష్ట్ర అభివృద్ధిపై ప్రధాని నరేంద్ర మోదీకి ఉన్న ప్రత్యేక శ్రద్ధకు ఆయన ఆంధ్రప్రదేశ్‌లో పలుమార్లు పర్యటించడం నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. భోగాపురంలో నిర్మించిన అత్యాధునిక అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి గేమ్‌చేంజర్‌గా మారనుందని శ్రీనివాస వర్మ అన్నారు.సుమారు రూ.5,000 కోట్ల వ్యయంతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన ఈ విమానాశ్రయం రాబోయే రోజుల్లో లక్షలాది మంది ప్రయాణికులకు సేవలు అందించనుందని తెలిపారు. విమానాశ్రయం అందుబాటులోకి రావడంతో ఉత్తరాంధ్రలో పెట్టుబడులు, పరిశ్రమలు, పర్యాటకం, వాణిజ్యం, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని అన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో ఉత్పత్తి అయ్యే వ్యవసాయ, ఆక్వా, వాణిజ్య ఉత్పత్తులను దేశ, విదేశీ మార్కెట్లకు వేగంగా తరలించేందుకు విమానాశ్రయం కీలకమైన రవాణా కేంద్రంగా మారుతుందని తెలిపారు. ఏటా సుమారు 20 వేల మెట్రిక్ టన్నుల కార్గోను నిర్వహించే సామర్థ్యంతో ఈ ప్రాంతంలోని ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లను చేరుకునే అవకాశం మరింత పెరుగుతుందని చెప్పారు.

దేశంలో మౌలిక వసతులకు పెద్దపీట

2014 లో ప్రధాని నరేంద్ర మోదీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత దేశంలో మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేశారని శ్రీనివాస వర్మ అన్నారు. రహదారులు, రైల్వేలు, జలమార్గాలు, విమాన మార్గాల ద్వారా దేశవ్యాప్తంగా కనెక్టివిటీని బలోపేతం చేస్తున్నారని తెలిపారు. దేశ ఆర్థికాభివృద్ధికి మెరుగైన కనెక్టివిటీ అత్యంత కీలకమని, ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలు దేశ అభివృద్ధికి కొత్త ఊపునిస్తున్నాయని పేర్కొన్నారు.

ఉడాన్‌తో సామాన్యుడికి విమాన ప్రయాణం

విమానయాన రంగంలో విప్లవాత్మక మార్పులకు 2016లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన ఉడాన్ (ఖణూచీ) పథకం నాంది పలికిందని భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. విమాన ప్రయాణం కేవలం సంపన్నులకే పరిమితం కాకుండా సామాన్య ప్రజలకు కూడా అందుబాటులోకి తీసుకురావాలన్నదే ఉడాన్ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. "హవాయి చెప్పులు వేసుకునే సామాన్యుడు కూడా విమానంలో ప్రయాణించాలి" అన్న ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్షకు అనుగుణంగా దేశంలో విమానయాన రంగం వేగంగా విస్తరిస్తోందన్నారు. 2014 కు ముందు దేశంలో ఉన్న విమానాశ్రయాల సంఖ్యతో పోలిస్తే ప్రస్తుతం విమానాశ్రయాల సంఖ్య గణనీయంగా పెరిగిందని, దేశంలోని చిన్న నగరాలు, పట్టణాలకు కూడా విమాన కనెక్టివిటీ అందుబాటులోకి వస్తోందని చెప్పారు. దీంతో ప్రాంతీయ సమతుల్య అభివృద్ధికి మరింత ఊతం లభిస్తోందన్నారు.

భోగాపురం విమానాశ్రయం కొత్త అభివృద్ధి అధ్యాయానికి నాంది

భోగాపురం అంతర్జాతియ విమానాశ్రయం ప్రారంభం ఉత్తరాంధ్ర చరిత్రలో ఒక కీలక ఘట్టమని కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. ఈ విమానాశ్రయం ద్వారా ఉత్తరాంధ్ర ప్రజలకు మెరుగైన విమాన కనెక్టివిటీ అందడంతో పాటు పెట్టుబడులు, పరిశ్రమలు, పర్యాటకం, లాజిస్టిక్స్, హోటల్ రంగం, ఉపాధి అవకాశాలు విస్తరించనున్నాయని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సమన్వయంతో పనిచేస్తే ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అభివృద్ధికి ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దవచ్చని శ్రీనివాస్ వర్మ అన్నారు.

భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర భవిష్యత్తుకు గగనద్వారంగా నిలుస్తుందని, ఈ ప్రాంత అభివృద్ధికి కొత్త శకం ప్రారంభమైందని ఆయన పేర్కొన్నారు.

ఉత్తరాంధ్ర అభివృద్ధికి సింహద్వారం..భోగాపురం : కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

విశాఖపట్నం, ఆగస్టు 1

ఒకప్పుడు అవకాశాల కోసం ప్రపంచం వైపు ఉత్తరాంధ్ర చూసేదని.. ఇప్పుడు ప్రపంచం మనవైపు చూసేలా భోగాపురం విమానాశ్రయం చేసిందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం నాడు ప్రధాని మోదీ చేతుల మీదుగా జరిగిన భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లతో పాటుగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. తొలుత విమానాశ్రయానికి చేరుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి తో కలసి ప్రధాని మోదీకి స్వాగతం పలికారు. విమానాశ్రయం పరిసరాలను, టెర్మినల్ భవనాన్ని చూపించి.. అందులోని విశేషాలను వివరించారు. అతిథుల ప్రసంగాల అనంతరం వేదిక పై నుండే భోగాపురంతో పాటు 18వేల కోట్ల నిధులతో వివిధ ప్రాజెక్టుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన లను చేశారు. అనంతరం ప్రారంభోత్సవ వేదికపై అతిథులతో కలసి రామ్మోహన్ నాయుడు భాగస్వామ్యం అయ్యారు. ఈ సంధర్భంగా మాట్లాడిన రామ్మోహన్ నాయుడు.. ఏడాదికోమారు, పుష్కరానికి ఒకసారి జరిగే వేడుక కాదు ఇది అని.. యుగానికి ఒకసారి జరిగే పండగ అని రామ్మోహన్ నాయుడు అన్నారు. అవకాశాల నిధి.. భోగాపురం విమానాశ్రయం.. ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరగడం ఆనందంగా ఉందని అన్నారు. ఏవియేషన్ హబ్ గా ఉత్తరాంధ్ర మారిన నేపథ్యంలో మెంటినెన్స్ వ్యవస్థ తో సహా.. అన్ని ఇక్కడ అందుబాటులో ఉండటంతో ప్రపంచం నలుమూలల నుండి విమానాలు

ఇక్కడకు వచ్చి చేరుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి సింహద్వారం భోగాపురం అని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతాలలో కేంద్ర ప్రభుత్వ పరిధిలోని రైల్వే జోన్, విమానాశ్రయం, స్టీల్ ప్లాంట్ లను అభివృద్ధి చేసిన ఘనత ఎన్డీయే సర్కారుకు దక్కుతుందని స్పష్టం చేశారు. తాను కేంద్ర మంత్రి గా బాధ్యత తీసుకున్న తరువాత ప్రధాని నరేంద్ర మోదీ సారధ్యంలో 16కి పైగా విమానాశ్రయాలను ప్రారంభోత్సవం చేసుకున్నామని.. వాటికన్నా ఎక్కువ తృప్తి భోగాపురం విమానాశ్రయం ఇచ్చిందని, 2 లక్షలకు పైగా స్థానిక ప్రజానీకంతో ఘనంగా ఈ కార్యక్రమం జరగడం ఆనందంగా ఉందని అన్నారు. తన ప్రసంగం అనంతరం ప్రధాని ప్రసంగానికి సైతం తెలుగు అనువాదాన్ని రామ్మోహన్ నాయుడు ఇచ్చారు. కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర మంత్రులు, జిఎంఆర్ ప్రతినిధులు, అధికారులు, విశేషంగా ప్రజలు పాల్గొన్నారు.

గుడ్ జాబ్..ఎక్స్‌లెంట్ టీం వర్క్!

థింసాతో స్వాగతం నుంచి సభ వరకు అన్నీ గ్రాండ్ సక్సెస్

భోగాపురం విమానశ్రయం ప్రారంభం వైభోగంగా జరిగింది

సభ సక్సెస్ పై మంత్రులు, అధికారులకు సిఎం చంద్రబాబు అభినందనలు

అమరావతి, ఆగస్టు 1

అల్లూరి సీతారామరాజు ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ ప్రారంభోత్సవం గ్రాండ్ సక్సెస్ పై ముఖ్యమంత్రి చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ ప్రారంభం వైభోగంగా జరిగిందని సిఎం చంద్రబాబు అన్నారు. థింసాతో స్వాగతం నుంచి సభ వరకు అన్నీ అద్భుతంగా నిర్వహించారని సిఎం చెప్పారు. సభను విజయవంతం చేయడంలో మంత్రులు, అధికారులు ఎంతో సమన్వయంతో పని చేశారని సిఎం అభినందించారు. సభ అనంతరం విశాఖ నుంచి అమరావతి వచ్చిన ముఖ్యమంత్రి కార్యక్రమ నిర్వహణ బాధ్యతలు చేపట్టిన మంత్రులు, అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. సభకు ఉత్తరాంధ్ర సమాజం నుంచి ప్రజల నుంచి వచ్చిన స్పందన తాను ఎప్పటికీ మరిచిపోలేనని అన్నారు. ఒక మంచి పని చేస్తే ప్రజా స్పందన ఎలా ఉంటుంది అనేది మరో సారి నిరూపితం అయ్యిందని సిఎం అన్నారు. కార్యక్రమం ఆసాంతం ఎంతో ఉత్సాహంగా సాగిందని సిఎం చెప్పారు. బస్సుల ఏర్పాటు ద్వారా వివిధ ప్రాంతాల నుంచి ప్రజలను క్షేమంగా తీసుకువచ్చి.. ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సమన్వయంతో పని చేశారని సిఎం అధికారులను అభినందించారు. కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు అందిన భోజనం, రవాణా సౌకర్యంపై సంతృప్తి వ్యక్తం అవుతుందని మంత్రులు వివరించారు. ఏ పెద్ద కార్యక్రమం పెట్టుకున్నా... టీం వర్క్ లా మంత్రులు, ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు కలిసి పని చేయడం మంచి పరిణామం అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల్లో వచ్చిన స్పందన నిజంగా తనకు ఎప్పటికి గుర్తిండిపోతుందని సిఎం అన్నారు. ప్రధాని పర్యటన ఎంతో ఆహ్లాదంగా, ఎంతో ఉత్సాహంగా సాగడం, అన్ని వర్గాలు స్పందించి తమ ఇంట్లో పండుగగా భాగస్వాములు అవ్వడం గొప్పవిషయం అని సిఎం ప్రశంసించారు. సభ సక్సెస్ కావడానికి శ్రమించిన అధికారులను ప్రత్యేకంగా కలిసి అవార్డులు ఇచ్చి ప్రోత్సహిద్దామని సిఎం అన్నారు. టెలీకాన్ఫరెన్సులో మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, అనగాని సత్య ప్రసాద్, వంగలపూడి అనిత, కందుల దుర్గేష్, నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవి కుమార్, సీనియర్ అధికారులు, కృష్ణబాబు, వీరపాండ్యన్, ఐ అండ్ పిఆర్ డైరెక్టర్ విశ్వనాథ్ అధికారులు పాల్గొన్నారు.

ప్రాణం కోసం 5,839 మంది ఎదురుచూపు

బ్రెయిన్ డెడ్ దాతలే వేలాది మందికి ఆశాకిరణం

ఆగస్టు 3 అవయవదాన దినోత్సవం సందర్భంగా ప్రతి కుటుంబం చర్చించాలి

మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపు

రేపు జీవన్ ధాన్ ఆధ్వర్యంలో వైజాగ్ లో ప్రత్యేక కార్యక్రమం

అమరావతి, ఆగస్టు 1

రాష్ట్రంలో అవయవ మార్పిడి కోసం వేలాది మంది ప్రాణాలతో పోరాడుతున్నారు. జీవన్‌దాన్ తాజా గణాంకాల ప్రకారం 2026 జూలై 1 నాటికి మొత్తం లి5,839 మందిలి వివిధ అవయవాల కోసం వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్నారు. వీరిలో అత్యధికంగా మూత్రపిండాలు, కాలేయం కోసం ఎదురుచూస్తున్నారు. ఇలాంటి వారికి లిబ్రెయిన్ డెడ్ (మెదడు మరణం)లి చెందిన వ్యక్తుల కుటుంబాలు తీసుకునే అవయవదాన నిర్ణయమే కొత్త జీవితం ప్రసాదిస్తోంది. రాష్ట్రంలో బ్రెయిన్ డెడ్ దాతల సంఖ్య ఏడాదికేడాది పెరుగుతుండటంతో అవయవ మార్పిడి సేవలు కూడా విస్తరిస్తున్నాయి. గత ఏడాది 93 మంది బ్రెయిన్ డెడ్ దాతల ద్వారా ఏకంగా 301 అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు జరిగి జీవన్‌దాన్ చరిత్రలో కొత్త మైలురాయిగా నిలిచాయి. వైజాగ్ లో అవయవ దానంపై జీవన్ దా న్ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్ర స్థాయి కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమశీలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ పాల్గొనున్నారు

రికార్డు దిశగా అవయవదానం

రాష్ట్రంలో బ్రెయిన్ డెడ్ దాతల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. 2023లో 41 మంది దాతలు నమోదు కాగా, 2024లో 66 మందికి, 2025లో రికార్డు స్థాయిలో లి93 మందికిలిచేరింది. ఈ ఏడాది జూలై 24 నాటికే 56 మంది దాతలు నమోదయ్యారు. ఈ పురోగతితో బ్రెయిన్ డెడ్ అవయవదానంలో ఆంధ్రప్రదేశ్ దేశంలో ఆరో స్థానం సాధించింది. గతంలో కేవలం మూడు ఆసుపత్రుల్లో మాత్రమే అవయవ మార్పిడి సేవలు అందుబాటులో ఉండగా, ప్రస్తుతం వాటి సంఖ్య తొమ్మిదికి పెరిగింది. గతంలో విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకే ఎక్కువగా పరిమితమైన ఈ సేవలు ఇప్పుడు విజయవాడ, గుంటూరు, ప్రకాశం, తిరుపతి, నెల్లూరు, కర్నూలు, అనంతపురం జిల్లాలకు విస్తరించాయి. ముఖ్యంగా విజయవాడ పరిధిలో బ్రెయిన్ డెడ్ దాతల నుంచి జరిగిన మూత్రపిండ మార్పిడులు 2024లో ఎనిమిది మాత్రమే ఉండగా, 2025లో 42కు పెరిగాయి

మూత్రపిండాలకే అధిక డిమాండ్

జీవన్‌దాన్ వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్న వారిలో అత్యధికంగా మూత్రపిండాల కోసం ఎదురుచూస్తున్నవారే ఉన్నారు.

మూత్రపిండాలు- 3,715 మంది

కాలేయం- 2,009 మంది

గుండెలి- 96 మంది

ఊపిరితిత్తులు - 15 మంది

క్లోమగ్రంథిలి- 4 మంది

బ్లడ్ గ్రూపుల వారీగా చూస్తే లి'ఓ' గ్రూప్‌కు చెందిన 2,600 మంది, లి'బి' గ్రూప్ 1,721 మందిలి, లి'ఏ' గ్రూప్ 1,179 మందిలి, లి'ఏబి' గ్రూప్ 339 మందిలిలి అవయవాల కోసం ఎదురుచూస్తున్నారు.

ఒక్క నిర్ణయం..8 మందికి జీవితం

జాతీయ అవయవదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి కుటుంబం అవయవదానంపై చర్చించాలని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి లిశ్రీ సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. "బ్రెయిన్ డెడ్ అంటే మెదడు పూర్తిగా పనిచేయడం ఆగిపోయిన పరిస్థితి. ఇది కోమాతో పూర్తిగా భిన్నం. కోమా నుంచి కోలుకునే అవకాశం ఉంటుంది. కానీ బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి తిరిగి కోలుకునే అవకాశం ఉండదు.

అలాంటి పరిస్థితిలో కుటుంబం తీసుకునే అవయవదాన నిర్ణయం గరిష్ఠంగా ఎనిమిది మంది ప్రాణాలను కాపాడుతుంది. ప్రస్తుతం 5,839 మంది దాతల కోసం నిరీక్షిస్తున్నారు. అందుకే ప్రతి కుటుంబం ముందుగానే అవయవదానంపై అవగాహన పెంచుకుని నిర్ణయం తీసుకోవాలి. దాతల కుటుంబాలకు ప్రస్తుతం రూ.10 వేలను అంత్యక్రియల కింద ఆర్థిక సహాయాన్ని అంద చేస్తున్నాం అదనంగా సదరు కుటుంబాల త్యాగాన్ని ఎలా గుర్తించాలన్న దానిపై పరిశీల చేస్తున్నాం" అని మంత్రి చెప్పారు.

పూర్తిగా పారదర్శక విధానం

"అవయవాల కేటాయింపులో ఎలాంటి సిఫార్సులు, పలుకుబడి లేదా దళారీలకు అవకాశం లేకుండా జీవన్‌దాన్ కేంద్రీకృత డిజిటల్ విధానాన్ని అమలు చేస్తోంది. రోగి నమోదు చేసిన తేదీ, వ్యాధి తీవ్రత, కణజాల సరిపోలిక వంటి ప్రమాణాల ఆధారంగానే అవయవాలను కేటాయిస్తున్నాశీ" అని చీఫ్ ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆఫీసర్ డాక్టర్ మన్మథరావు చెప్పారు.

మంత్రులకు ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్

నిర్మల్, ఆగస్టు 01(ప్రజా కలం జిల్లా ప్రతినిధి): కడెం ప్రాజెక్టు సందర్శన కోసం జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామిలకు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా ఎస్పీ జానకి షర్మిల కలెక్టరేట్ హెలిప్యాడ్ వద్ద పూల మొక్కలు అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, అదనపు ఎస్పీ సాయి కిరణ్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గోదావరి వరదలతో చిక్కుకున్న ప్రయాణికులకు లయన్స్ క్లబ్ అండ

– శ్రీరామ లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో అన్నవితరణ

ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం, ఆగస్టు 1 :గోదావరి వరదల ప్రభావంతో భద్రాచలం–కునవరం ప్రధాన రహదారిపై రాకపోకలు నిలిచిపోవడంతో వివిధ రాష్ట్రాలకు చెందిన వందలాది లారీలు నిలిచిపోయాయి. దీంతో లారీ డ్రైవర్లు,

క్లీనర్లు, వలస కూలీలు ఆహారం అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వారి పరిస్థితిని గుర్తించిన శ్రీరామ లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం సభ్యులు మానవతా దృక్పథంతో ముందుకొచ్చి శని వారం అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రహదారిపై చిక్కుకుపోయిన వందలాది మంది ప్రయాణికులకు భోజనం పంపిణీ చేసి తమ సేవా స్ఫూర్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చల్లగుళ్ల నాగేశ్వరరావు, సిద్ధా రెడ్డి, ప్రధాన కార్యదర్శి భూక్య రంజిత్, భరత్ కుమార్, ఉప్పాడ రామ్‌ప్రసాద్ రెడ్డి, అబ్బినేని శ్రీనివాస్, జక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, శ్రీ గంగా ఫిల్లింగ్ స్టేషన్‌కు చెందిన రవి కుమార్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ, ప్రకృతి విపత్తుల సమయంలో బాధితులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. అవసరమైన వారికి ఎల్లప్పుడూ సేవలందించేందుకు తమ సంస్థ కట్టుబడి ఉంటుందని తెలిపారు. "మానవ సేవే మాధవ సేవ" అనే లక్ష్యంతో చేపట్టిన ఈ అన్నవితరణ కార్యక్రమాన్ని స్థానికులు, ప్రయాణికులు అభినందించారు.

మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలి: సర్పంచ్ సుగంధ పాటిల్

- తానూర్ మండల కేంద్రంలో ఘనంగా అన్నాభావూ సాఠే జయంతి వేడుకలు

తానూర్, ఆగస్టు 01(ప్రజా కలం): సమాజ శ్రేయస్సు, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని తానూర్ సర్పంచ్ జాదవ్ సుగంధ – మాధవరావు పటేల్ పిలుపునిచ్చారు, మండల కేంద్రంలో డాక్టర్ అన్నాభావు సాఠే జయంతి వేడుకలను శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా సర్పంచ్ ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నాభావు సాఠే జెండాను ఆవిష్కరించారు, అనంతరం గ్రామంలోని ఛత్రపతి శివాజీ మహారాజ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, గౌతమ బుద్ధుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హెచ్. పుండలీక్, బిజెపి నాయకులు శివాజీ పటేల్, మాజీ జడ్పీటీసీ ఉత్తం బాలేరావు, మాజీ సర్పంచులు తాడేవార్ విఠల్, రాములు, నాయకులు భీమ్ పవార్, బండారే సోమనాథ్, గోవింద్ పటేల్, పండరి, పంచాయతీ కార్యదర్శి షఫీ, అన్నాభావూ సాఠే కమిటీ అధ్యక్షుడు చందు వాగ్మారే, ఉపాధ్యక్షుడు సురేష్ బైల్కర్, కోశాధికారి శాయాజీ వాగ్మారే, కమిటీ సభ్యులు గ్రామస్తులు, పాల్గొన్నారు.

చదువే విద్యార్థులకు నిజమైన ఆస్తి

- విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 01:(ప్రజా కలం న్యూస్)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం రేపల్లెవాడ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ చంద్రుగొండ మండల అధ్యక్షులు పసుపులేటి వీరప్రసాద్ అధ్యక్షతన నోట్ బుక్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కట్టా సతీష్ హాజరై విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు.ఈ సందర్భంగా కట్టా సతీష్ మాట్లాడుతూ విద్యార్థులకు చదివే నిజమైన ఆస్తి అని ప్రతి విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు గుగులోత్ పృథ్వి నాయక్, భారతీయ గోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్ నాయక్, సంపత్,పాఠశాల ఉపాధ్యాయులు రామచంద్ర,బాలాజీ, సంధ్యారాణి,పాల్గొన్నారు.

కుబీర్ మండలంలో వీవో భవనాల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి:

– ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

నిర్మల్, ఆగస్టు 01(ప్రజా కలం జిల్లా ప్రతినిధి): కుబీర్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ..మండలంలోని అన్ని గ్రామాల్లో వీవో భవనాల నిర్మాణాలు తప్పనిసరిగా పూర్తి చేయాలని అధికారులను, ప్రజాప్రతినిధులను ఆదేశించారు. పనులు పూర్తి చేసిన వారికి 9 నెలల్లోపు బిల్లులు మంజూరవుతాయని, నిధుల విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. నిధుల కొరత ఉందని సర్పంచులు అభ్యంతరం వ్యక్తం చేయగా, మహిళా సంఘాల పేరుతో రుణాలు తీసుకుని అయినా భవనాల నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు.

మండలంలో నెలకొన్న ఇతర సమస్యలపై కూడా సమావేశంలో తీవ్ర చర్చ జరిగింది. ఫర్టిలైజర్ దుకాణాల్లో యూరియా, డీఏపీ బస్తాలను రూ.150 నుంచి రూ.200 వరకు అదనంగా విక్రయిస్తూ కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని సర్పంచులు మండిపడగా, అధిక ధరలకు అమ్మే దుకాణాల లైసెన్సులు రద్దు చేయాలని ఎమ్మెల్యే వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే గ్రామాల్లో ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ వైర్లు, ఐరన్ పోల్స్ సమస్యలను పట్టించుకోవడం లేదని, నిగ్వాలో రైతు పంట కాలిపోయినా చర్యలు లేవని, విద్యుత్ అధికారులకు ఫోన్ చేసినా ఎత్తడం లేదని, మాలేగాం సబ్‌స్టేషన్ వచ్చాక కోతలు పెరిగాయని సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేయగా, 45 రోజుల్లోగా విద్యుత్ సమస్యలన్నీ పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. సర్పంచులు రాజకీయాలకు అతీతంగా ఏ అవసరమున్నా తెలియజేయాలని, సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో మంచి పేరు సంపాదించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, తహశీల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈఓ విజయ్ కుమార్, ఆత్మ చైర్మన్ వివేకానంద, పీఏసీఎస్ చైర్మన్ గంగా చరణ్, ఏఎంసీ చైర్మన్ కళ్యాణ్, ఆయా శాఖల అధికారులు, మండలంలోని సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ అమలుపై ప్రభుత్వ సలహాదారు

షబ్బీర్ అలీకి పాత్రికేయుల ఘన సన్మానం

ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియలో ప్రజలకు ఊరట కల్పించిన నిర్ణయాన్ని స్వాగతిస్తూ కృతజ్ఞతలు తెలిపిన నిజామాబాద్-భైంసా జర్నలిస్టులు

నిర్మల్ , ఆగస్టు 1(ప్రజా కలం జిల్లా ప్రతినిధి): కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) నమోదు ప్రక్రియలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం ఫ్యామిలీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ జారీకి నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తూ నిజామాబాద్, భైంసా ప్రాంతాలకు చెందిన పాత్రికేయులు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబీర్ నీ హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా పాత్రికేయులు షబ్బీర్ అలీకి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ప్రజలకు ఉపయోగపడే నిర్ణయం తీసుకునేలా ప్రభుత్వం స్పందించడంలో ఆయన చేసిన కృషికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ముస్లిం విద్యార్థులకు విద్యాసంస్థలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో 4 శాతం రిజర్వేషన్ అమలుకు షబ్బీర్ అలీ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు సయ్యద్ జావేద్ సాహిల్ (రాష్ట్రీయ సహారా, భైంసా), షకీల్ అహ్మద్ (అక్షిత తెలుగు న్యూస్, చీఫ్ బ్యూరో–నిర్మల్), మాజిద్ హుస్సేన్ (రాష్ట్రీయ సహారా, నిజామాబాద్), బాబా ఖాన్ (చీఫ్ ఎడిటర్, నిజామాబాద్ మార్నింగ్ టైమ్స్)తో పాటు పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

సదరం-యూడీఐడీ కార్డుల జారీని వేగవంతం చేయాలి.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సదరం–యూడీఐడీ కార్డులు అందేలా చర్యలు

సదరం–యూడీఐడీ కార్డుల జారీపై సెర్ప్ సీఈఓ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం, ఆగస్టు 01(ప్రజా కలం న్యూస్)అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సదరం– యూడీఐడీ కార్డులు సకాలంలో అందేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టి, సర్టిఫికెట్ల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సెర్ప్ సీఈఓ దివ్య సదరం– యూడీఐడీ కార్డుల జారీ పురోగతిపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా గ్రామీణాభి వృద్ధి అధికారులు, ముఖ్య వైద్యాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఖమ్మం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. సదరం–యూడీఐడీ కార్డుల జారీ పురోగతి, జిల్లాల వారీగా నమోదవుతున్న దరఖాస్తులు, పెండింగ్ కేసులు, కేంద్రాల పనితీరు, మౌళిక వసతులపై సెర్ప్ సీఈఓ వీసీ ద్వారా సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు.వీసీ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లాకలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ ప్రభుత్వం సదరం–యూడీఐడీ కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులలో అర్హులైన వారందరికీ సదరం ధృవపత్రాల జారీని వేగవంతం చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సదరం–యూడీఐడీ కార్డులు అందేలా క్షేత్రస్థాయిలో చురుకుగా పని చేయాలని సూచించారు. జిల్లాలో యూడీఐడీ మూల్యాంకన కేంద్రంలో అవసరమైన పరికరాలు, స్పెషలిస్ట్ వైద్యులు, డేటా ఎంట్రీ ఆపరేటర్ల సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకుని దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన సదరం కేంద్రం వల్ల ప్రక్రియ మరింత క్రమబద్ధీకరించ బడిందని కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సకాలంలో సదరం– యూడీఐడీ ధృవ పత్రాలు జారీకి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్, డిఆర్డిఓ శ్రీరామ్, సిపిఓ శ్రీనివాస్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా జైలు సూపరింటెండెంట్‌గా దార్ల కాళిదాస్ బాధ్యతలు

- జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా ను మర్యాద ప్రకృతిని కలిసిన దార్ల కాళిదాస్

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి ఆగష్టు 01:

మహబూబ్‌నగర్ జిల్లా జైలు సూపరింటెండెంట్‌గా, జిల్లా సబ్ జైళ్ల అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన దార్ల కాళిదాస్ శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ను మర్యాద పూర్వకంగా కలిశారు 1999 బ్యాచ్‌కు చెందిన జైళ్ల శాఖ అధికారి అయిన ఆయన బదిలీపై మహబూబ్‌నగర్ జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జైళ్ల శాఖలో రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా క్రమశిక్షణ, భద్రత, పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తూ ఖైదీల సంక్షేమం, పునరావాస కార్యక్రమాల సమర్థ అమలుకు కృషి చేస్తామని తెలిపారు. జైళ్లలో సానుకూల వాతావరణం నెలకొల్పడంతో పాటు ఖైదీలలో నైపుణ్యాభివృద్ధి, సామాజిక పునరావాసానికి అవసరమైన కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. దార్ల కాళిదాస్ గతంలో చంచల్‌గూడ కేంద్ర కారాగారంలో విధులు నిర్వహించారు. అలాగే చర్లపల్లి కేంద్ర కారాగారం, ఓపెన్ జైలు తదితర జైళ్లలో వివిధ హోదాల్లో పనిచేసి విశేష పరిపాలనా అనుభవాన్ని సంపాదించారు. మహబూబ్‌నగర్ జిల్లా జైలు సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించిన శ్రీ శశికాంత్ చంచల్‌గూడ కేంద్ర కారాగారానికి బదిలీ కావడంతో, ఆయన స్థానంలో దార్ల కాళిదాస్ నియమితులై బాధ్యతలు స్వీకరించారు.

జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా నర్సింహులు బాధ్యతలు

- జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తాను మర్యాదపూర్వకంగా కలిసిన నర్సింహులు

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి ఆగష్టు 01:

మహబూబ్‌నగర్ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి (సి.పి.ఓ)గా బి. నర్సింహులు శనివారం బాధ్యతలు స్వీకరించారు. గణాంక శాఖ డైరెక్టర్, హైదరాబాద్ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఆయనకు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇటీవల జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి కె. రవీందర్ జూలై 31న పదవీ విరమణ చేయడంతో ఏర్పడిన ఖాళీని భర్తీ చేస్తూ, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయంలో గణాంక అధికారిగా విధులు నిర్వహిస్తున్న బి. నర్సింహులను సి.పి.ఓగా నియమించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం నూతన జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి నర్సింహులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రణాళిక, గణాంక విభాగాల పనితీరు మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. నూతన సి.పి.ఓగా బాధ్యతలు చేపట్టిన నర్సింహులకు జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, గణాంక శాఖ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది అభినందనలు తెలియజేసి, వారి పదవీకాలం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

గ్రామీణ రహదారుల నిర్మాణం పై ప్రత్యేక దృష్టి

- 98 లక్షల నిధులతో పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

- కుబీర్ లో 62 కోట్లతో రెండు ప్రధాన రహదారుల నిర్మాణం

- ఎమ్మెల్యే పవార్ రామరావు పటేల్

నిర్మల్ ఆగస్టు 01 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) మారుమూల మండలమైన కుభీర్ మండలంలో ప్రధాన రహదారుల నిర్మాణం పై దృష్టి సారించనున్నట్లు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు. శనివారం కుభీర్ నుండి దోడర్న తండా 2 పనులకు 98 లక్షల నాన్ గ్రాంట్ ప్లాన్ నిధులతో పనులను ప్రారంభించిన సందర్భంగా అయన మాట్లాడారు. రహదారి నిర్మాణానికి నిధులు సరిపోవని గ్రామస్తులు తెలియజేయడం తో కోటీ రూపాయల నిధులు మాంజురు చేయనున్నట్లు చెప్పారు... అదే విధంగా భైంసా నుండి నిఘ్వ మహారాష్ట్ర బోర్డర్ వరకు 22 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. 42 కోట్ల హామ్ నిధులతో సిరిపెల్లి నుండి పల్సి పార్థి కె మీదుగా కుభీర్ వరకు డబుల్ లైన్ రోడ్ వేస్తున్నామన్నారు... టెండర్ ప్రక్రియ సైతం పూర్తి కావడం జరిగిందన్నారు...కార్యక్రమం లో ఆర్ అండ్ బి అధికారులు,సీనియర్ నాయకులు బోయిడి విఠల్, వద్నం నాగేష్,రాథోడ్ శంకర్ బిజెపి మండల అధ్యక్షులు యేశాల దత్తాత్రి,సర్పంచ్ లు బిజెపి నాయకులు పాల్గొన్నారు

భవిష్యత్ అవసరాలకు నీటిని నిల్వ చేయాలి

కడెం ప్రాజెక్టును పరిశీలించిన రాష్ట్ర మంత్రుల బృందం

నిర్మల్,ఆగస్టు 01(ప్రజా కలం జిల్లా ప్రతినిధి):

భవిష్యత్తు తాగునీరు, సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రాజెక్టుల్లో నీటిని ప్రణాళికాబద్ధంగా నిల్వ చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో ప్రాజెక్టుల పరిస్థితిని సమీక్షించేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిలతో కూడిన మంత్రుల బృందం శనివారం కడెం ప్రాజెక్టును సందర్శించింది.ప్రాజెక్టు వద్ద ఏర్పాటు చేసిన ఎల్ఈడీ తెరపై అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పూర్తి స్థాయి నీటిమట్టం (ఎఫ్ఆర్ఎల్), ప్రస్తుత ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో, గేట్ల ద్వారా దిగువకు విడుదల చేస్తున్న నీటి పరిమాణం, ప్రస్తుత పరిస్థితులను మంత్రులకు వివరించారు. భవిష్యత్తులో తాగునీరు, సాగునీటి అవసరాలపై కూడా సమగ్ర సమాచారం అందించారు.

ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావం, భవిష్యత్తు నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని నీటి నిర్వహణకు శాస్త్రీయ విధానాన్ని అనుసరించాలని సూచించారు. ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రాజెక్టుల నీటిమట్టాలు, పరిస్థితులను ప్రభుత్వం నిరంతరం సమీక్షిస్తుందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా కడెం ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి, నీటిమట్టం, నీటి నిల్వ సామర్థ్యం, సిల్టేషన్ సమస్యలు, నీటి పారుదల నిర్వహణపై మంత్రులకు వివరించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని నీటి వినియోగాన్ని శాస్త్రీయంగా నిర్వహిస్తూ సాగునీటి అవసరాలను తీర్చేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ప్రాజెక్టులో సిల్టేషన్ ప్రధాన సమస్యగా మారిందని, సుమారు 7.5 టీఎంసీల సామర్థ్యం కలిగిన ప్రాజెక్టులో దాదాపు 50 శాతం వరకు పూడిక పేరుకుపోయినట్లు వివరించారు. దీనివల్ల నిల్వ సామర్థ్యం తగ్గుతున్న నేపథ్యంలో సమస్య పరిష్కారానికి దీర్ఘకాలిక కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. నీటిమట్టం 674–675 మీటర్లకు చేరినప్పుడు పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ రోజుల్లో నీటి విడుదల చేపట్టే విధంగా ప్రణాళిక సిద్ధం చేసినట్లు చెప్పారు. పూడిక సమస్యను దశలవారీగా తగ్గించి ప్రాజెక్టు నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు అవసరమైన సాంకేతిక చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ పర్యటనలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఏఎస్పీ సాయి కిరణ్, ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్షతగాత్రులకు సత్వర సేవలు అందించాలి

-108 అంబులెన్స్ ను ఆకస్మిక తనిఖీ చేసిన మేనేజర్ కుమార స్వామి



ధర్మారం, ఆగస్టు 01 : (ప్రజా కలం ప్రతినిధి) ఆపదలో ఉన్న క్షత గాత్రులకు సత్వర సేవలు అందించాలని పెద్దపల్లి 108 జిల్లా మేనేజర్ జంపాల కుమారస్వామి పేర్కొన్నారు. శనివారం రోజున ధర్మారం మండల కేంద్రం లోని 108 అంబులెన్స్ ను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబులెన్స్ లోని ఔషధాలను, వైద్య పరికరాలను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. మండలంలో అందుతున్న 108 సేవలు, సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపర సంజీవిని 108 అంబులెన్స్ సేవలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్య క్రమం లో అంబులెన్స్ ఈఎంటి ఆరె సతీష్, పైలట్ మారం రమేష్ లు పాల్గొన్నారు.

వెలుగుమట్ల ఇల్లు కూల్చివేత రాజ్యాంగ విరుద్ధం

సంపూర్ణ న్యాయం చేయకపోతే రాహుల్ గాంధీ ఇల్లు ముట్టడి చేస్తాం - డా.భీమ్రావు యశ్వంత్ అంబేద్కర్

ఖమ్మం ఆగష్టు 01
(ప్రజా కలం న్యూస్)

ఖమ్మం నగరంలోని శనివారం కేతవరపు కృష్ణారావు అధ్యక్షతన వెలుగుమట్ల మిగిలిన భూదాన బాధితులందరికీ వెలుగుమట్లలోనే ఇల్లు నిర్మించి ఇవ్వాలని వేలాది మందితో జేఏసీ జండాలతో నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగినది . అనంతరం జరిగిన సభలో ముఖ్యఅతిథిగా హాజరైన అంబేద్కర్ మనవడు డాక్టర్ భీమ్రావు యశ్వంత్ అంబేద్కర్ మాట్లాడుతూ 15 సంవత్సరాలుగా బుధాన భూమిలో నివాసముంటున్న ప్రజల ఇల్లు కూల్చడం అత్యంత అమానుషం ఇది రాజ్యాంగ విరుద్ధం అని అన్నారు . కూల్చినవాడి కులం కూల్చి వేయబడ్డవాడి కులం వేరు కనుకనే ఈ దుర్మార్గం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే దీనికి బాధ్యత వహించి రాజీనామా చేయాలి. ప్రభుత్వం తక్షణమే మేల్కొని మిగతా బాధితులందరికీ కూడా వెలుగుమట్లలోనే ఇల్లు నిర్మించి ఇవ్వాలి . లేనియెడల రాహుల్ గాంధీ ఇల్లు ముట్టడి చేస్తామని పేర్కొన్నారు. మా ఎంపీలతో పార్లమెంట్లో వెలుగుమట్ల అంశాన్ని లేవనెత్తి ఖమ్మం ఎంపీ రెడ్డి ని నిలదీస్తాము అన్నారు . రాష్ట్రపతిని స్వయంగా కలిసి ఏలాంటి పర్మిషన్ లేకుండా ఇల్లు కూల్చిన అధికారులను, ప్రజా ప్రతినిధులను తక్షణమే సస్పెండ్ చేసి కూల్చిన వారి ఇల్లు ఖరీదులను వీరి వద్దనే రికవరీ చేసేదాకా వెలుగుమట్ల బాధితులకు అండగా ఉంటానని అన్నారు. మరో గౌరవ అతిథి జస్టిస్ చంద్ర కుమార్ మాట్లాడుతూ వెలుగుమట్ల భూదాన విషయంలో నిజనిర్ధారణ కమిటీ వేసి మేము పరిశీలించగా ఇది కొందరు భూ బకాసురులు స్వాధీనం చేసుకునేందుకే అధికారులను బ్లాక్ మెయిల్ చేసి ఈ కుట్రకు పూనుకున్నారు. ఇప్పటికే బాధితులకు మద్దతుగా లీగల్ గా నేను మద్దతు ఇస్తూ వస్తున్నాను కానీ మిగతా బాధితులకు ఆ వెలుగుమట్లలోనే ఇల్లు నుంచి ఇవ్వకపోతే అందరిపై హైకోర్టులో కేసులు వేస్తాము అని అన్నారు. సుప్రీంకోర్టు దాకా ఈ విషయాన్ని తీసుకువెళతాము ప్రత్యక్షంగా నేనే అమర నిరాహార దీక్షకు పూనుకుంటాను అని తెలిపారు. పేద ప్రజల ఇల్లు కూల్చివేతకు ఆవేదన చెంది భారీ మహాధర్నాను కొనసాగించి వెలుగుమట్లలోనే వారికి ఇల్లు వచ్చేదాకా అమర నిరాహార దీక్ష చేసిన డా, విశారదన్ మహరాజ్ మాట్లాడుతూ బాధితులు జేఏసీ ఆధ్వర్యంలో చేసిన మహాధర్నా ఫలితంగానే ప్రభుత్వం దిగివచ్చి 311 ఇల్లు ఇచ్చిందని మిగిలిన వారికి తక్షణమే అదే వెలుగుమట్లలో నిర్మించి ఇవ్వాలని లేనియెడల బాధితులతో రేవంత్ రెడ్డి ఇంటిదాకా పాదయాత్ర కొనసాగిస్తామని అన్నారు . ఖమ్మంలో కొనసాగుతుంది కమ్మ కుల రాజకీయ ఆధిపత్యం అని దానికి ఆజ్ఞ పోస్తుంది తుమ్మల నాగేశ్వరావు అని తన కులాన్ని ప్రేమగా చూడటం వారికి సౌకర్యాలు కల్పించడం రాజ్యాంగ స్ఫూర్తిగా విరుద్ధమన్నారు. ఈ వెలుగుమట్ల ఘటన వారి కురత్వా న్ని వెలుగు చాటింది. ఇక వారి రాజకీయ సమాధికి పునాదులు పడ్డాయని అన్నారు . బీసీ ఎస్సీ ఎస్టీ రాష్ట్ర కార్యదర్శి పొడకంటి రాంబాబు మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలో నాయకత్వం వహిస్తున్న వారి సామాజిక వర్గాన్ని కలుపుకొని తుమ్మల నాగేశ్వరరావు ఈ పేద ప్రజల ఇల్లు కూల్చివేతకు సిద్ధపడ్డాడు . ఇది జిల్లా కాదు అని ఇది ఒక కమ్మ దేశమని . ఇక్కడ 90% గా ఉన్న దళిత బహుజనులు ఆత్మగౌరవం లేకుండా బ్రతుకుతున్నారని వెలుగుమట్ల ఘటన చెప్పకనే చెబుతుందని అన్నారు . 729 ఇల్లు కూర్చోమని ప్రభుత్వమే స్వయంగా ఒప్పుకొని 311మందికి వెలుగుమట్లలో మిగతా వారిని పక్కకు పెట్టగా ఆరు నెలల సుదీర్ఘ మా జేసి పోరాటం ద్వారా మిగతా వారి గోడ ఇల్లు ఇస్తామని కానీ వేరే ప్రాంతంలో ఇస్తామని చెప్పటం మరో కుట్రకు పూనుకున్నారని అర్థమవుతుంది కనుక తక్షణమే వెలుగుమట్లలోనే మిగతా వారికి ఇల్లు ఇవ్వని ఎడల ఖమ్మంలో మరో భూకంపాన్ని చూస్తామని అన్నారు . ఈ కార్యక్రమంలో ఆర్పిఐ పార్టీ తెలంగాణ ఇన్చార్జ్ మేజర్ చంద్రకాంత్ , జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు తోట్ల ముదిరాజ్ రాఘవేంద్ర , తెలంగాణ విఠల్ , ప్రముఖ న్యాయవాది పంజాకుల లక్ష్మీనారాయణ , జేఏసీ ఖమ్మం జిల్లా నాయకత్వం , భూదాన బాధితులు , ఆయా ప్రజా సంఘాల నాయకత్వం హాజరైంది .

వెలుగుల దిశగా దశాబ్దాల చీకటి ప్రయాణం

-: గంగిరెద్దుల, రాజాల కుటుంబాల జీవితాల్లో కొత్త అధ్యాయం!

– మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చొరవతో తీరిన దశాబ్దాల నిరీక్షణ.. నేడు విద్యుత్ సరఫరాను ప్రారంభించనున్న తుంబూరు దయాకర్ రెడ్డి

పాలేరు ఆగష్టు 01 (ప్రజా కలం న్యూస్) తరతరాలుగా ఆ ఇళ్లలో రాత్రులంటే చీకట్లతో సావాసమే.. ఎన్నో ప్రభుత్వాలు మారినా, ఎందరో పాలకులు వచ్చినా ఆ నిరుపేదల జీవితాల్లో పొద్దు పొడవలేదు! కానీ, వారి దశాబ్దాల చీకటి కష్టాలకు ఎట్టకేలకు తెరపడింది. నేలకొండపల్లి రెండో వార్డు బౌద్ధ స్తూపం సమీపంలో నివసించే సుమారు 30 గంగిరెద్దుల, రాజాల కుటుంబాల ఆవేదనను పాలేరు ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి (శీనన్న) వినడమే కాకుండా, పట్టుబట్టి పరిష్కరించారు.

మూడు నెలల క్రితం బాధితులు ఇచ్చిన వినతికి తక్షణమే స్పందించిన మంత్రి పొంగులేటి విద్యుత్ అధికారులను ఆదేశించి ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు ప్రతి ఇంటికీ కరెంట్ సౌకర్యాన్ని సమకూర్చారు.

– నేడు విద్యుత్ సరఫరా ప్రారంభం

ఈ రోజు సాయంత్రం (శనివారం) 6:30 గంటలకు మంత్రి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి స్విచ్ ఆన్ చేసి విద్యుత్ సరఫరాను అధికారికంగా ప్రారంభించనున్నారు.

దశాబ్దాల నాటి తమ చీకటి జీవితాల్లో వెలుగులు నింపి, మానవత్వం చాటుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ఆ కుటుంబాల ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

తల్లిపాలే శిశువుకు సంపూర్ణ పోషకాహారం

- ఆరోగ్యవంతమైన జీవితానికి తొలి పునాది: జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి ఆగష్టు 01: ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు–2026 సందర్భంగా ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు నిర్వహించనున్న కార్యక్రమాల్లో భాగంగా శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నవజాత శిశువు ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు తల్లిపాలే సంపూర్ణ పోషకాహారమని అన్నారు. శిశువు జన్మించిన తొలి గంటలోనే తల్లిపాలను ప్రారంభించడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెంపొందడంతో పాటు అనేక అంటువ్యాధుల నుంచి రక్షణ లభిస్తుందని తెలిపారు. పుట్టిన తొలి ఆరు నెలల వరకు శిశువుకు కేవలం తల్లిపాలు మాత్రమే అందించాలని, అనంతరం వయస్సుకు తగిన పౌష్టికాహారంతో పాటు రెండేళ్ల వరకు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలను కొనసాగించాలని సూచించారు. తల్లిపాల ప్రాముఖ్యతపై సమాజంలోని ప్రతి కుటుంబానికి విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. గర్భిణులు, బాలింతలకు శాస్త్రీయ అవగాహన కల్పిస్తూ తల్లిపాలను ప్రోత్సహించేందుకు వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. తల్లి, శిశు ఆరోగ్య సంరక్షణలో తల్లిపాలు అత్యంత కీలకమైనవని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తల్లిపాల ప్రోత్సాహం ఎంతో అవసరమని అన్నారు. తల్లి పాలు శిశువుకు సరిపోను పట్టిన తర్వాత ఎక్కువగా ఉంటే వృథా చేయకుండా "సుషేనా ఫౌండేషన్, దాత్రి మిల్క్ బ్యాంకు కు డొనేట్ చెయ్యాలని, ఇట్టి తల్లి పాలు తాగించే అవకాశము లేని శిశువులకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని తెలిపారు. అంతకుముందు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆవరణలో నిర్వహించిన అవగాహన ర్యాలీలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేసే ప్లకార్డులు, నినాదాలతో సాగిన ర్యాలీలో తల్లులు, వైద్యులు, వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థినులు, ఆరోగ్య సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రంగా అజ్మీరా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఏ. శ్రీనివాసులు, జిల్లా సంక్షేమ అధికారి జరీనా, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, వైద్య విద్యార్థులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మలబార్ గోల్డ్ & డైమండ్స్ బ్రాండ్ అంబాసిడర్ గా ఎం.ఎస్ ధోనీ

ఖమ్మం ఆగష్టు 01(ప్రజా కలం న్యూస్)

ఖమ్మం ప్రపంచంలో నాలుగో అతి పెద్ద ఆభరణాల రిటైలర్, బాధ్యతాయుతమైన జ్యువలర్ అయిన మలబార్ గోల్డ్ & డైమండ్స్ భారత క్రికెట్ దిగ్గజం ఎం ఎస్ ధోనీ ని తన బ్రాండ్ అంబాసిడర్ గా నియమించినట్లు ప్రకటించింది. ఈ దీర్ఘకాలిక భాగస్వామ్యం . ఆభరణాలు విక్రయాన్ని మించి బాధ్యతను ప్రతిబింబించే బ్రాండ్ ది రెస్పాన్సిబుల్ జువెలర్ మలబార్ గోల్డ్ ఉ డైమండ్స్ . తన వ్యాపార వ్యవస్థలోని ప్రతి దశలో బాధ్యతాయుత మైన విధానాలను తన కట్టుబాటును మరింత బలోపేతం చేస్తుందన్నారు . ది రెస్పాన్సిబుల్ జ్యువెలర్ అనేది ఆభరణాల విలువ శ్రేణి అంతట బాధ్యతయుత వ్యాపార పద్ధతుల పట్ల మలబార్ గోల్డ్ ఉ డైమండ్స్ యొక్క దీర్ఘకాలిక నిబద్ధత . ఇది నైతికంగా సేకరించిన ముడిసరుకు . విశ్వాసనీయ నాణ్యత , పారదర్శక ధరలు బాధ్యతయుత తయారీ, కస్టమర్ ఫస్ట్ విధానాల పట్ల బ్రాండ్ దృకదాన్ని ప్రతిబింబిస్తుందన్నారు . భారతదేశంలో అత్యంత క్రీడా ప్రముఖుల్లో ఒకరైనా ఎంఎస్ ధోనీ అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలో భారత జట్టును ఐసిసి నిర్వహించే 3 వైట్ బాల్ టోర్నమెంట్ లోను విజేతగా నిలిపిన ఏకైక కెప్టెన్ అన్నారు . ఆయన 1993లో స్థాపించబడినప్పటి నుంచి గత 33 సంవత్సరాలుగా మలబార్ గోల్డ్ ఉ డైమండ్ నిర్వహిస్తున్న విలువలకు ప్రతిరూపంగా నిలుస్తున్నారన్నారు . మలబార్ గ్రూప్ చైర్మన్ ఎంపీ అహ్మద్ మాట్లాడుతూ... వినియోగదారులు తాము ఎంచుకునే బ్రాండ్ నుంచి కేవలం అత్యుత్తమ ఉత్పత్తులను మాత్రమే కాదు ప్రతి కోనుగోలులోను పారదర్శకత . ప్రమాణికత మరియు విశ్వాసాన్ని కూడా ఆశిస్తున్నారన్నారు . నైతిక వ్యాపార విధానాలు , నాణ్యత విషయంలో రాజీలేని ప్రమాణాలు వినియోదారులకు ప్రాధాన్యతనిచ్చేది అన్నారు . ఎంఎస్ ధోనీ తన నిజాయితీ క్రమశిక్షణ స్థిరమైన ప్రదర్శన ద్వారా కోట్లాది మంది గౌరవం . విశ్వాసాన్ని సంపాదించారన్నారు . ఆ విలువలు తమ సంస్థ విలువలతో గాఢంగా అనుసంధానమై ఉన్నాయన్నారు . ఆయనను మలబార్ కుటుంబంలోకి ఆహ్వానించడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు . ఎంఎస్ ధోనీ మాట్లాడుతూ.... నా కెరీర్ మొత్తం మీద నేను ఎప్పుడూ విషయాన్ని నమ్మను విశ్వాసం అనేది మాటలతో కాదు కార్యచరణతో స్థిరమైన కట్టుబాటుతో సంప్రదించాల్సిందే . ఈ బ్రాండ్లో తనను అత్యుత్త ఆకట్టుకున్న అంశం పారదర్శకత , బాధ్యత వినియోదారుల విశ్వాసం పట్ల వారి అంచల నిబద్ధత . పూర్తి విశ్వాసంతో తమ ఎంపిక చేసుకునేలా ప్రోత్సహించే ఈ ప్రయాణంలో మలబార్ గోల్డ్ ఉ డైమండ్స్ కలిసి పని చేయడానికి నేను ఆసక్తిగా ఎదురు చూస్తున్నానన్నారు.

ఖమ్మం జిల్లాను అత్యుత్తమ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దాలి

ప్రతిపాదనలను త్వరితగతిన ఖరారు చేసి అమలు దశకు తీసుకురావాలి

పర్యాటక అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఖమ్మం, ఆగస్టు 01(ప్రజాకలం న్యూస్) ఖమ్మం జిల్లాలోని చెరువులు, సరస్సులు, నదీ తీర ప్రాంతాలు సహా ప్రకృతి సిద్ధమైన నీటి వనరులను ప్రజలను ఆకర్షించే పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసి, జిల్లాను రాష్ట్రంలోనే అత్యుత్తమ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లాలో చేపడుతున్న పర్యాటక అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలోని చెరువులు, నీటి వనరుల వద్ద ప్రతిపాదించిన పర్యాటక అభివృద్ధి పనులు, మౌళిక సదుపాయాల కల్పన, అందుబాటు లో ఉన్న భూమి, వివిధ ప్రాజెక్టుల పురోగతిని కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలకోట, చింతకాని, ముత్తారం, చిరుమర్రి, బయ్యారం, మాటూరు లేక్, వైరా, పాలేరు రిజర్వాయర్, మధిర రివర్ ఫ్రంట్, ఇనియాద్రమ్మ, జమలాపురం, మామనురు లేక్, నేలకొండపల్లి బౌద్ధ స్థూపం పర్యాటక అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టే ప్రతి పర్యాటక అభివృద్ధి కార్యక్రమం నీటి వనరుల పరిరక్షణకు అనుగుణంగా ఉండాలని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులకు అవసరమైన భూమి అందుబాటులో లేకపోతే ప్రత్యామ్నాయ ఇంజినీరింగ్ పరిష్కారాలను అన్వేషించాలని సూచించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి పర్యాటక అభివృద్ధి ప్రతిపాదనలను త్వరితగతిన ఖరారు చేసి అమలు దశకు తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే అభివృద్ధి కార్యక్రమాల కోసం భూసేకరణ చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు మెరుగైన పర్యాటక సదుపాయాలు కల్పించడంలో రాజీ పడబోమని పేర్కొన్నారు. మధిర రివర్‌ఫ్రంట్ అభివృద్ధి పనులు ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా, నాణ్యతతో చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని సహజసిద్ధమైన నీటి వనరులను పర్యావరణ పరిరక్షణతో పాటు పర్యాటక అభివృద్ధికి అనుసంధానం చేస్తూ ఉపాధి అవకాశాలు, స్థానిక ఆర్థికాభివృద్ధికి దోహదపడేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశంచేశారు. ఈ సమావేశంలో డీఎఫ్‌వో అనూజ్ అగర్వాల్, టూరిజం ఎస్ఈ సరిత, జిల్లా టూరిజం అధికారి బి. సుమన్ చక్రవర్తి, టీజీటిడీసీ, సీపీఎస్ఏ ప్రతినిధులు ఎన్. రామకృష్ణ, ప్రవీణ్ కుమార్,స్మిత, హరికృష్ణ,ఎన్ఎస్ఎస్ సలావుద్దీన్, ఐ–క్యాడ్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఇరిగేషన్ శాఖల అధికారులు, అధికారులు పాల్గొన్నారు.

భద్రాచలం వద్ద ఉధృతమైన గోదావరి నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

ఉదయం 11 మధ్యాహ్నం 1 గంటల మధ్య 56.10 అడుగులకు నీటిమట్టం చేరి..మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతుండడంతో.. ఉన్నతాధికారులకు పలు సూచనలు

ఖమ్మం ఆగష్టు 01(ప్రజా కలం న్యూస్)

ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న భారీ వరద ప్రవాహంతో భద్రాచలం వద్ద గోదావరి నది మరింత ఉగ్రరూపం దాల్చిన నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సూచించారు. శనివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట సమయం దాకా గోదావరి వరద ఉధృతి 56.10 అడుగులుగా, 15,96,899 క్యూసెక్కులుగా, మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతున్న విషయం తెలుసుకుని.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్లో మాట్లాడి సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ప్రాణనష్టం జరగకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని అధికార యంత్రాంగాన్ని కోరారు.

జిల్లా ఉన్నతాధికారులతో ఫోన్ ద్వారా అత్యవసర సమీక్ష

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజ్ లతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి తాజా పరిస్థితులపై ఎంపీ రఘురాం రెడ్డి ఆరా తీశారు. గోదావరి వరద ఉధృతి, సహాయక చర్యల తీరుపై చర్చించి సూచనలు చేశారు. నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉన్నందున కరకట్టల వెంబడి, లీకేజీలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో సంబంధిత సిబ్బంది ద్వారా నిరంతరం గస్తీ నిర్వహించాలని ఆదేశించారు. ఏజెన్సీలో రాకపోకలు నిలిచిపోయిన ప్రాంతాల్లో.. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ రవాణా మరియు అత్యవసర సేవలు అందేలా చూడాలని స్పష్టం చేశారు. నిర్వాసితులకు తాగునీరు,వైద్యం, భోజన వసతి సక్రమంగా అందేలా చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు.

వర్మ, వంగా.. ఇప్పుడు అజయ్ భూపతి!

టాలీవుడ్ ఇండస్ట్రీలో ఒక్కొక్క దర్శకుడికి ఒక్కో రకమైన బ్రాండ్ ఉంటుంది. కొందరు చాలా సాఫ్ట్ గా, పద్ధతిగా మాట్లాడితే.. మరికొందరు మాత్రం ఎలాంటి ఫిల్టర్లు లేకుండా మనసులో ఉన్నది ఉన్నట్లు మాట్లాడేస్తుంటారు. రామ్ గోపాల్ వర్మ, సందీప్ రెడ్డి వంగా లాంటి దర్శకులు ఇంటర్వ్యూలలో ఇచ్చే సూటి సమాధానాలు తరచుగా సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుంటాయి. ఇప్పుడు అదే వైబ్ లో దర్శకుడు అజయ్ భూపతి కూడా తనదైన బోల్డ్ ఆటిట్యూడ్ తో వార్తల్లో నిలుస్తున్నారు. ఇటీవల పాల్గొన్న ఇంటర్వ్యూలు, పాడ్‌కాస్ట్‌లలో ఆయన మాట్లాడిన తీరు హాట్ టాపిక్ గా మారింది. 'కల్ట్ సినిమా' అనే పదాన్ని ప్రమోషన్ల కోసం మేకర్స్ వాడుకోవడంపై స్పందిస్తూ, ఆ బిరుదు ఆడియన్సే ఇవ్వాలి తప్ప మనకు మనమే ఇచ్చుకోకూడదంటూ సూటిగా చెప్పేశారు. అలాగే తనకు అనిపించిన విషయాన్ని దాచుకోకుండా ఓపెన్ గా మాట్లాడటం అజయ్ భూపతి నైజం. ఈ ఆటిట్యూడే ఆయన సినిమాల్లోనూ, ఇంటర్వ్యూలలోనూ కనిపిస్తుంది. 'ఆర్ఎక్స్ 100' చిత్రంతోనే టాలీవుడ్ లో ఒక కొత్త తరహా రా అండ్ రస్టిక్ ట్రెండ్ సెట్ చేశారు. అజయ్. ఆ తర్వాత వచ్చిన 'మంగళవారం' సినిమాలోనూ థ్రిల్లర్ ఎలిమెంట్స్ ని చాలా బోల్డ్ గా, రాగా హ్యాండిల్ చేసి తనదైన మార్క్ ప్రూవ్ చేసుకున్నారు. కమర్షియల్ మూస ధోరణికి భిన్నంగా, సొసైటీలో ఉన్న కొన్ని పాయింట్స్ ని తెరపైకి తీసుకురావడంలో తన స్టైల్ ఎంతో నిరూపించుకున్నాడు కెమెరా ముందు మాత్రమే కాకుండా కెమెరా వెనుక కూడా అదే బోల్డ్ తరహా భావాన్ని మేంటైన్ చేయడం వల్ల ఆయన క్యారెక్టర్ ని కొందరు వర్మ, వంగా బాటలోని ఆటిట్యూడ్ తో పోలుస్తుంటారు. పైగా ఇతను వర్మ శిష్యుడే. వంగవీటి లాంటి సినిమాలకు సహాయక దర్శకుడిగా వర్క్ చేశాడు. ఇక డిప్లొమాటిక్ గా ఆన్సర్స్ ఇవ్వడం కంటే, ఉన్నది ఉన్నట్లు మొహం మీదే చెప్పే నైజం నేటి తరం సోషల్ మీడియా ఆడియన్స్ కి బాగా కనెక్ట్ అవుతోంది. లేటెస్ట్ గా వచ్చిన 'శ్రీనివాస మంగాపురం' సినిమా విషయంలోనూ ఆయన అదే నమ్మకంతో ఉన్నారు. తిరుపతి బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఒక ఇంటెన్స్ లవ్ స్టోరీగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. తాను నమ్మిన రా కంటెంట్, ఇంటెన్స్ ఎమోషన్స్ ఈ సినిమాలోనూ సరికొత్తగా ఆకట్టుకుంటాయనే భావనలో మేకర్స్ ఉన్నారు. ఇక టాలీవుడ్ లో తనదైన బోల్డ్ స్టేట్‌మెంట్స్, బోల్డ్ సినిమాలతో సపరేట్ ఇమేజ్ ని క్రియేట్ చేసుకున్న అజయ్ భూపతి అప్రోచ్ డిఫరెంట్ గా ఉందనడంలో సందేహం లేదు. ఎలాంటి హంగులు లేకుండా స్ట్రెయిట్ గా మాట్లాడే ఈ ఆటిట్యూడ్ ఆయన అప్ కమింగ్ ప్రాజెక్టులకు ఎంతవరకు ప్లస్ అవుతుందో చూడాలి.

కల్ట్ మూవీకి సీక్వెల్ కన్ఫమ్

ఒక సినిమా రిలీజవుతున్నపుడు మేకర్స్ దాని గురించి చాలా గొప్పలు పోతుంటారు. ఛాలెంజులు కూడా విసురుతుంటారు. కానీ ఈ మాటల్లో ఉన్న గొప్పదనం సినిమాల ఉండదు. ఛాలెంజులు ట్రోల్ మెటీరియల్స్ లాగా మారిపోతుంటాయి. టాలీవుడ్ స్టార్ ప్రొడ్యూసర్ నాగవంశీ తన ప్రొడక్షన్లో వచ్చిన కొన్ని సినిమాల విషయంలో చెప్పిన మాటలు తేడా కొట్టాయి. కానీ 'లక్కీ భాస్కర్'కు ఆయన ఇచ్చిన ఎలివేషన్ మాత్రం నూటికి నూరుపాళ్ళు నిజమనిపించింది. తన బేనర్లో వచ్చిన బెస్ట్ మూవీ ఇదని... ఈ సినిమాలో ఒక్క లోపం కూడా చూపించలేరని ఆయన ఛాలెంజ్ చేయగా, సినిమా చూసిన వాళ్లకు నిజంగానే ఇందులో ఏ లోపం కనిపించలేదు. బాక్సాఫీస్ దగ్గర విపరీతమైన పోటీ ఉండడం వల్ల కమర్షియల్‌గా మరీ పెద్ద విజయం సాధించలేదు కానీ.. ప్రేక్షకులు, విమర్శకుల నుంచి గొప్ప ప్రశంసలు దక్కించుకుని కల్ట్ స్టేటస్ తెచ్చుకుంది 'లక్కీ భాస్కర్'. ఇప్పుడీ చిత్రానికి సీక్వెల్ కన్ఫమ్ చేశాడు దర్శకుడు వెంకీ అట్లూరి. 'లక్కీ భాస్కర్' సినిమా చూస్తే.. దానికి సీక్వెల్ చేసే స్కోప్ ఉందని అర్థమవుతుంది. ఇండియాలో పెద్ద స్కామ్ చేశాక, చివర్లో జ్ఞానోదయం అయి.. మొత్తం అంతా సెటిల్ చేసేసి అమెరికాకు వెళ్లిపోతాడు భాస్కర్. మరి అమెరికాకు వెళ్లాక భాస్కర్ ఏం చేశాడు.. తిరిగి ఇండియాకు వచ్చాడా? ఇంకేదైనా కొత్త స్కామ్ మొదలుపెట్టాడా అనే నేపథ్యంలో ఈ కథను విస్తరించడానికి అవకాశముంది. వెంకీ కూడా ఇదే ఆలోచనతో ఉన్నట్లున్నాడు. 'లక్కీ

భాస్కర్'కు కచ్చితంగా సీక్వెల్ ఉంటుందని, రెండేళ్ల తర్వాత ఆ సినిమాను మొదలుపెడతానని అతను చెప్పాడు. ఈలోపు రెండు సినిమాలు చేయబోతున్నట్లు తెలిపాడు. అందులో ధనుష్ హీరోగా చేసే పోలీస్ మూవీ ఒకటి కాగా.. ఇంకోటి పిల్లల సినిమా అట. కాబట్టి వెంకీ చెబుతున్న దాన్ని బట్టి చూస్తే 2030లో 'లక్కీ భాస్కర్' సీక్వెల్ వచ్చే అవకాశముంది. సూర్య హీరోగా వెంకీ రూపొందించిన కొత్త చిత్రం 'విశ్వనాథ్ అండ్ సన్స్' ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే.

'స్పిరిట్' బ్యూటీ చిల్లింగ్ మూమెంట్స్

ఇండస్ట్రీలో అడుగు పెట్టి ఏళ్లు గడుస్తున్నా ఒక్క బిగ్ హిట్ లేకపోవడంతో ఇక ఇంతే అనుకుంటున్న సమయంలో ముద్దుగుమ్మ త్రిప్తి డిమ్రికి 'యానిమల్' సినిమాలో వచ్చిన అవకాశం మొత్తం కెరీర్‌ను మార్చేసింది. ఆ సినిమాలో మెయిన్ హీరోయిన్ కాకున్నా కూడా ఒక్కసారిగా త్రిప్తి బాలీవుడ్‌లోనే కాకుండా పాన్ ఇండియా రేంజ్‌లో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. ఆకట్టుకునే అందంతో పాటు నటనలో మంచి పట్టు ఉన్న కారణంగా త్రిప్తిని బాలీవుడ్ ఫిల్మ్ మేకర్స్ నెత్తిన పెట్టుకున్నారు. యానిమల్ సినిమా తర్వాత వరుసగా సినిమాలు చేయడం ద్వారా ఒక్కసారిగా త్రిప్తి బిజీ అయింది. వరుసగా రెండు మూడు సినిమాలు నిరాశ పరచినా కూడా ఏమాత్రం త్రిప్తి క్రేజ్ తగ్గలేదు అనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రస్తుతం త్రిప్తి ఏకంగా ప్రభాస్, సందీప్ రెడ్డి వంగ కాంబోలో రూపొందుతున్న 'స్పిరిట్' సినిమాలో మెయిన్ లీడ్ గా నటిస్తున్న విషయం తెల్సిందే. గత ఏడాది రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన త్రిప్తి ప్రస్తుతం దృష్టి మొత్తం స్పిరిట్‌పై పెట్టినట్లుగా ఆమె సన్నిహితులు చెబుతున్నారు. ఖాళీ ఉంటే ట్రిప్స్ కి వెళ్తుందే తప్ప ఏదో ఒక సినిమా చేద్దాం అన్నట్లుగా త్రిప్తి చిన్న చిన్న సినిమాలను కమిట్ కావడం లేదని ఆమె సన్నిహితులు, బాలీవుడ్ వర్గాల వారు మాట్లాడుకుంటున్నారు. స్పిరిట్ సినిమా తర్వాత కచ్చితంగా బాలీవుడ్‌తో పాటు అన్ని భాషల ఇండస్ట్రీల నుంచి తప్పకుండా పెద్ద హీరోలకు జోడీగా నటించే అవకాశాలను దక్కించుకునే అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఒకవైపు స్పిరిట్ సినిమా షూటింగ్‌తో బిజీ బిజీగా గడుపుతూ ఉండే ఈ అమ్మడు మరో వైపు సమయం దొరికితే చాలు చిల్ అయ్యేందుకు ట్రిప్స్ ప్లాన్ చేస్తూ ఉంటుందట. తాజాగా మరోసారి ఈమె తన ఇన్‌స్టాగ్రామ్‌లో చిల్లింగ్ మూమెంట్స్ ను పోస్ట్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ఐస్ ల్యాండ్ మ్యాజిక్ అంటూ ఈ ఫోటోలను త్రిప్తి షేర్ చేసింది. సింపుల్ అండ్ స్వీట్ లుక్‌లో త్రిప్తి చూడ చక్కగా ఉందంటూ నెటిజన్స్ తెగ కామెంట్స్ చేస్తున్నారు. ప్రకృతిని ఎంజాయ్ చేస్తూ త్రిప్తి తీసుకున్న ఈ ఫోటోలు ఆహ్లాదకరంగా ఉన్నాయనే కామెంట్స్ ను చాలా మంది చేస్తున్నారు. ఆకట్టుకునే రూపంతో త్రిప్తి మరోసారి అందరి దృష్టిని ఈ ఫోటో షూట్‌తో ఆకర్షించింది అనడంలో సందేహం లేదు. త్రిప్తి నేచురల్ బ్యూటీ, ఫైర్ బ్రాండ్ అంటూ చాలా మంది ఈమోజీలు షేర్ చేస్తూ తమ అభిప్రాయంను షేర్ చేస్తున్నారు. సాధారణంగా హీరోయిన్స్ మేకప్ లేకుండా ఎక్కువ బయట కనిపించేందుకు ఆసక్తి చూపించరు. కానీ త్రిప్తి రెగ్యులర్‌గా మేకప్ లేకుండా కూడా ఫోటో షూట్స్ ను షేర్ చేయడం మనం చూస్తూ ఉంటాం. అందుకే ఆమెను ఫ్యాన్స్ చాలా మంది నేచురల్ బ్యూటీ అంటూ పిలుస్తూ తమ అభిమానం ను కనబర్చుతూ ఉంటారు.

వైద్య పరిభాషలో... రష్మికకి ఏమైంది?



స్టార్ హీరోయిన్ రష్మిక మందన్నకు గాయం అయిందనే విషయం తెల్సిందే. షూటింగ్ సమయంలో రష్మికకి గాయం అయిందనే వార్తలు వస్తున్నాయి. అయితే ఇప్పటి వరకు అధికారికంగా ఎలాంటి హెల్త్ అప్‌డేట్‌ను ఇవ్వలేదు. ప్రస్తుతం రష్మిక గాయం నుంచి కోలుకుంటుందనే వార్తలు వినిపిస్తున్నాయి. వైద్యుల పర్యవేక్షణలో, ఫ్యామిలీ మెంబర్స్ ఆధ్వర్యంలో రష్మికకి చికిత్స జరుగుతుంది. ఇంతకు రష్మికకు ఏం జరిగింది, అసలు ఆమె ఆసుపత్రిలో పడటానికి కారణం ఏంటని సోషల్ మీడియాలో ఆమె అభిమానులు తెగ వెతికేస్తున్నారు. ఇండస్ట్రీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం రష్మిక హిప్ ఏరియాలోని టెండన్ డిటాచ్‌మెంట్ వల్ల తీవ్రమైన నొప్పిని అనుభవిస్తుందని, అంతే కాకుండా ఆమె తన కాలును కదపలేక పోతుందనే వార్తలు ప్రముఖంగా వస్తున్నాయి. దాంతో టెండన్ డిటాచ్‌మెంట్ అంటే ఏంటా అని అంతా ఇంటర్నెట్‌లో సెర్చ్ చేస్తున్నారు. మన శరీరంలో ఎముక తో కండరాన్ని గట్టిగా పట్టి ఉంచే పీచు వంటి ఒక పదార్థంను టెండన్ అంటారు. ఆ టెండన్ ద్వారా ఎముకలు, కండరాల మధ్య కమ్యూనికేషన్ ఉంటుంది. బరువు ఎత్తాలన్నా, కండరాలు కదలాలి అన్నా, అడుగు తీసి అడుగు పెట్టాలన్నా కచ్చితంగా టెండన్ హెల్ప్ అవసరం అవుతుంది. అలాంటి టెండన్ రష్మిక షూటింగ్‌లో పాల్గొన్న సమయంలో అధిక ఒత్తిడి కారణంగా డిటాచ్‌మెంట్ అయిందని వైద్యులు చెబుతున్నారు. టెండన్ డిటాచ్‌మెంట్ అంటే.. టెండాన్లు చాలా బలంగా కండరాలు, ఎముకలు పట్టి ఉంటాయి. కానీ అధిక ఒత్తిడి లేదా మరేదైన కారణం వల్ల ఎముక నుంచి టెండన్ పూర్తిగా ఉడి పోవడంను వైద్య పరిభాషలో టెండన్ డిటాచ్‌మెంట్ అంటారు. ఎముక నుంచి టెండన్ విడిపోయిన సమయంలో ఎముకకి సంబంధించిన చిన్న ముక్క సైతం విరగడంను అవల్షన్ టియర్ అంటారు. టెండన్‌తో పాటు ఎముక సైతం చిన్న ఫ్రాక్చర్ కావడం వల్ల ఊడి పోయిందని వైద్యులు చెబుతున్నారు. రష్మిక మందన్న టెండన్ డిటాచ్‌మెంట్... టెండన్ డిటాచ్‌మెంట్ వల్ల కండరానికి, ఎముకకి మధ్య ఉండే కనెక్షన్ కట్ అవుతుంది. దాంతో మెదడు కండరాన్ని కదిలించమని సిగ్నల్ ఇచ్చినా అది ఎముకతో కనెక్ట్ లేకపోవడం వల్ల కాలు కదపలేని పరిస్థితి ఉంటుంది. అంతే కాకుండా భరించలేనంత నొప్పి కూడా ఉంటుందని ఇంటర్నెట్‌లో చూపిస్తుంది. తీవ్రమైన నొప్పి, వాపుతో పాటు, కాళ్లు కదపలేని పరిస్థితిలో రష్మిక ఉండి ఉంటుందని అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే టెండన్ డిటాచ్‌మెంట్ అనేది పెద్ద సమస్య కాదు అనేది కొందరు అంటున్నారు. దానికి వైద్యం ఉన్న కారణంగా ఆందోళన అక్కర్లేదని, సరిగ్గా ఆరు వారాల బెడ్ రెస్ట్‌తో టెండన్ పూర్తిగా సెట్ అవుతుందని, ఇంతకు ముందు మాదిరిగా అన్ని పనులు చేసుకునే అవకాశం ఉంటుందని కొందరు రష్మిక అభిమానులకు సోషల్ మీడియా ద్వారా ధైర్యం చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. విజయ్ దేవరకొండ రణబాలి సినిమా... మొత్తానికి రష్మిక మందన్న టెండన్ డిటాచ్‌మెంట్ వల్ల కనీసం రెండు నుంచి మూడు నెలల పాటు షూటింగ్స్‌కు దూరంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. దాంతో ఆమె ఈ లోపు పూర్తి చేయాల్సిన సినిమాల పరిస్థితి ఏంటనే ప్రశ్న వినిపిస్తుంది. విజయ్ దేవరకొండతో కలిసి ఆమె రణబాలి సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. ఆ సినిమా విడుదలకు రెడీ అవుతోంది. ఈ సమయంలో రష్మిక ప్రమాదం కారణంగా ఆ సినిమా వాయిదా పడే అవకాశాలు ఉన్నాయి. ఇక మైస సినిమా విషయంలోనూ అదే జరగడం ఖాయం అని ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు. రష్మిక మందన్న ప్రమాదం, గాయం విషయం తెలిసిన వెంటనే విజయ్ దేవరకొండ హుటా హుటిన హైదరాబాద్ చేరుకున్నాడు.

ది ప్యారడైజ్.. అసలైన ఛాలెంజ్ ఇదే

నేచురల్ స్టార్ నాని, డైరెక్టర్ శ్రీకాంత్ ఒదెలా కాంబినేషన్ అనగానే జనాల్లో ఒక రేంజ్ అంచనాలు ఉంటాయి. దసరా సినిమాతో ఈ కాంబో క్రియేట్ చేసిన మ్యాజిక్ అలాంటిది. ఇప్పుడు వీరి కలయికలో రాబోతున్న 'ది ప్యారడైజ్' సినిమా టీజర్ ఆగస్టు 6న రిలీజ్ కాబోతోంది. అయితే ఈ ప్రమోషనల్ కట్ కి ఒక పెద్ద ఛాలెంజ్ ఎదురుకాబోతోంది. కేవలం మన తెలుగు ఆడియన్స్ ని మాత్రమే కాకుండా, గ్లోబల్ రేంజ్ లో ప్రేక్షకులను మెప్పించాల్సిన సవాల్ మేకర్స్ ముందు ఉంది. అయితే ఏ సినిమాకైనా ప్రమోషన్స్ స్టార్ట్ చేసినప్పుడు ఏదో ఒక చిన్న నెగిటివ్ కామెంట్ రావడం కామన్. కానీ ది ప్యారడైజ్ విషయంలో అలా జరగలేదు. ఇప్పటివరకు రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ అయినా, ఆ తర్వాత వచ్చిన ఆయా షేర్ సాంగ్ అప్డేట్ అయినా జనాల్లోకి చాలా పాజిటివ్ గా వెళ్లాయి. ఎక్కడా చిన్న నెగిటివ్ ఫీడ్ బ్యాక్ అనేది రాలేదు. దీనివల్ల కంటెంట్ పై ఫ్యాన్స్ లో అంచనాలు చాలా గట్టిగా పెరిగిపోయాయి. ఇక మేకర్స్ ముందు ఉన్న ఛాలెంజ్ ఏంటంటే, ఈ పాజిటివ్ వైబ్ ని ఇదే స్థాయిలో కంటిన్యూ చేయడం. ఆగస్టు 6న రాబోయే టీజర్ తో జనాల్లో ఉన్న నమ్మకాన్ని ఇంకాస్త పెంచితే చాలు, ఈ సినిమా పాన్ ఇండియా మార్కెట్ లో గట్టిగా నిలబడటం ఖాయం అని ట్రేడ్ వర్గాలు అనుకుంటున్నాయి. నాని నార్మల్ గా చేసే క్లాస్ సినిమాలకు వేరే లెవెల్ మార్కెట్ ఉంటుంది. కానీ ఇలాంటి యాక్షన్ సినిమాతో నార్త్ ఆడియన్స్ ని కూడా కనెక్ట్ చేయడం అనేది శ్రీకాంత్ ఒదెలా ముందున్న బిగ్ టాస్క్. నాని ఈ సినిమాలో జాడల్ అనే ఒక పక్కా రా అండ్ రస్టిక్ పాత్రలో కనిపించబోతున్నారు. ఆయన షర్ట్ లెస్ గా చేసిన యాక్షన్ సీన్స్ ఈ టీజర్ లో హైలైట్ కాబోతున్నాయని టాక్. దీనికి తోడు బాలీవుడ్ యాక్టర్ రాఘవ్ జుయల్, సీనియర్ నటుడు మోహన్ బాబు లాంటి వాళ్లు ఉండటం సినిమాకు బాగా కలిసొచ్చే అంశం. వీళ్లందరినీ టీజర్ లో ఎలా చూపిస్తారు, ఆ విజువల్స్ కి ఎలాంటి

బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఇస్తారు అనే దానిపైనే సినిమా బిజినెస్ రేంజ్ డిసైడ్ అయ్యే అవకాశం ఉంది. నాని సినిమాలకు ఓవర్సీస్ లో ఉండే మార్కెట్ వేరు. అక్కడి క్లాస్ ఆడియన్స్ ని ఏమాత్రం డిస్టర్బ్ చేయకుండా, అదే టైమ్ లో లోకల్ మాస్ ఆడియన్స్ కి కావాల్సిన రస్టిక్ ఎలిమెంట్స్ ని బ్యాలెన్స్ చేయడమే ఇక్కడ ఉన్న అసలు ఛాలెంజ్. ఈ రెండు విభిన్నమైన టేస్ట్ లను ఒకే వీడియోలో పర్ఫెక్ట్ గా కుదిరిస్తే, పాన్ ఇండియా లెవెల్ లో సినిమాకు తిరుగుండదు. ఇప్పటికైతే ప్రమోషన్స్ పరంగా టీమ్ చాలా సేఫ్ జోన్ లో ఉంది. టీజర్ కట్ తో గ్లోబల్ ఆడియన్స్ కి కూడా రీచ్ అయ్యేలా ఆ క్వాలిటీ, కంటెంట్ ఉంటే సినిమాకు సూపర్ ఓపెనింగ్స్ రావడం గ్యారెంటీ. మరి శ్రీకాంత్ ఒదెలా ఈ ఛాలెంజ్ ని ఎలా ఫేస్ చేస్తారు అనేది తెలియాలంటే ఆగస్టు 6 వరకు వెయిట్ చేయాల్సిందే.

వారణాసి లీక్స్.. ఓటీటీ ప్లాన్స్ మ్యాటరేంటి?

దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి, మహేష్ బాబు కాంబినేషన్ లో వస్తున్న వారణాసి సినిమా రిలీజ్ డేట్ పై ఈమధ్య రకరాలుగా వార్తలు వైరల్ అయ్యాయి. సినిమా ఆలస్యం అవుతుందేమో అనే డౌట్స్ చాలామందిలో ఉండేవి. కానీ అవన్నీ నిజం కాదని, అనుకున్నట్లే 2027 ఏప్రిల్ 7న ఉగాది పండుగ రోజే థియేటర్లలోకి తెస్తున్నట్లు తెలుస్తోంది. ఈ డేట్ పై ఒక క్లారిటీ రావడం వల్ల ఇప్పుడు ఓటీటీ స్ట్రీమింగ్ హక్కుల చుట్టూ కొత్త చర్చలు షురూ అయ్యాయి. ఏ పెద్ద సినిమాకైనా థియేటర్లలో రిలీజ్ అయ్యే టైమ్ ఫిక్స్ అయితేనే ఓటీటీ వాళ్ళు తమ స్ట్రీమింగ్ డేట్స్ ని ప్లాన్ చేసుకుంటారు. సినిమా రావడానికి ఇంకా ఎనిమిది నెలలకు పైగానే సమయం ఉంది. కాబట్టి ఓటీటీలో ఎప్పుడు స్ట్రీమ్ చేయాలనే ప్లాన్స్ ని మేకర్స్ ఎలా సెట్ చేస్తారనేదే అసలు పాయింట్. హాలీవుడ్ రేంజ్ లో తెరకెక్కుతున్న సినిమా కాబట్టి ఈ డిజిటల్ డీల్స్ ఏ రేంజ్ లో ఉంటాయో అని ఇండస్ట్రీలో రకరకాల అంచనాలు ఉన్నాయి ఇప్పటి సినిమాల ట్రెండ్ చూస్తే థియేటర్లలోకి వచ్చిన నెల రోజుల్లోనే ఓటీటీలోకి వస్తున్నాయి. కానీ రాజమౌళి సినిమాలకు థియేటర్లలోనే చాలా కాలం జనాలు వస్తుంటారు. అందువల్ల ఈ సినిమాను థియేటర్లలో రిలీజ్ చేసిన చాలా రోజుల తర్వాతే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో విడుదల చేసేలా అగ్రిమెంట్స్ ఉండే ఛాన్స్ ఉంది. ఆ టైమ్ లోనే కలెక్షన్లు ఎక్కువగా వస్తాయి కాబట్టి మేకర్స్ తొందరపడి ఓటీటీకి ఇచ్చేలా కనిపిచడం లేదు. పెద్ద బడ్జెట్ తో వస్తున్న ఇలాంటి భారీ సినిమాలకు డిజిటల్ హక్కుల ద్వారా వచ్చే మనీ చాలా హెల్ప్ అవుతుంది. ఏప్రిల్ లో థియేటర్లలోకి వస్తే, మే నెల మొత్తం సమ్మర్ హాలిడేస్ ఉంటాయి కాబట్టి ఆ టైమ్ లో డిజిటల్ లో రాకుండా ఉండేలా ప్లాన్ చేసే అవకాశం ఉంది. థియేటర్ రన్ పూర్తయ్యే వరకు డిజిటల్ స్ట్రీమింగ్ ఆపి ఉంచడమే ప్రొడ్యూసర్లకు మంచిది. అందుకే ఆ గ్యాప్ ఎక్కువగా ఉండేలాగే ప్లాన్ చేస్తున్నారు. ఇండస్ట్రీ టాప్-5 బెస్ట్ ఫ్రెండ్స్ వీళ్లే! ఇక్కడ మరో హైలెట్ ఏంటంటే, ఈ సినిమాను వేర్వేరు దేశాల్లో, వేర్వేరు భాషల్లో విడుదల చేస్తున్నారు. అన్ని భాషల ఓటీటీ హక్కులు ఒకే కంపెనీకి ఇస్తారా లేక వేర్వేరు లాంగ్వేజెస్ కి వేర్వేరుగా అమ్ముతారా అనే ప్రచారం కూడా నడుస్తోంది. ఒక్కో భాషకు ఒకలా డీల్ సెట్ చేస్తే ప్రొడ్యూసర్లకు ఇన్ కమ్ ఇంకా పెరిగే ఛాన్స్ ఉందని ట్రేడ్ వర్గాలు అనుకుంటున్నాయి.

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from 6-5-41/A, Arundelpet 5/1, Pasumalai Complex, 1st Floor, Guntur, Andhra Pradesh -522002 Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI. No. APTEL/26/A6182,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com